6-10Pg1exHMNWJQE.qxd:6-10Pg1exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
6-10-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 249 పేజీలు: 14 వెల: 8.00

అయ్యప్ప దర్శనాలకు ఇక ఆన్‌లైన్ బుకింగ్ 5లో

ఆయుధాలు వదిలేశా: వేర్పాటువాది యాసిన్ మాలిక్

## ఎంఎస్‌ఎంఇ ఉత్పత్తులకు భారీ పెట్టుబడులు



- మేడిన్ ఆంధ్ర పేరిట బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తాం
- వచ్చే ఐదేళ్లలో రూ. 50 వేల కోట్ల పెట్టుబడులు
- ఐదు లక్షలు పైగా ఉపాధి అవకాశాలు
- నిర్వాహకులకు అంతర్జాతీయ శిక్షణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** మేడిన్ ఆంధ్రా పేరిట ఎంఎస్‌ఎంఇల ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలని ప్రభుత్వం భావిస్తోందని సిఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన తనవ్యక్తిగత ఖాతాలో ఈ సమాచారం అందుబాటులో ఉంచారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం ద్వారా ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులను రాబట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. వాటి ఆధారంగా 2029 నాటికి ఐదు లక్షలకు పైగా ఉపాధి అవకాశాలను కల్పించాలని భావిస్తోంది. ఐదేళ్లలో తయారీ రంగంలో 22 లక్షల కొత్త యూనిట్లను తీసుకురావాలని భావిస్తోంది.

దీనికి అనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కొత్తగా వంద ఎంఎస్‌ఎంఇ పార్కులను అభివృద్ధి చేయడంతోపాటు 500లకు పైగా ఎంఎస్‌ఎంఇలను అంతర్జాతీయ మార్కెట్‌తో పోటీ పడేలా తీర్చిదిద్దాలను భావిస్తోంది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదించిన ముసాయిదా పాలసీ విధివిధానాలపై అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మేడిన్ ఆంధ్రా పేరిట ఎంఎస్‌ఎంఇల ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్రంలో వివిధ రంగాలకు సంబంధించిన కనీసం 500 ఎంఎస్‌ఎంఇలను గుర్తించి నిర్వాహకులకు అవసరమైన శిక్షణ, మౌలిక సదుపాయాలను కల్పించాలని భావిస్తోంది. దేశం నుంచి భారీ మొత్తంలో ఎగుమతులకు అవకాశాలున్న పది రంగాలకు గుర్తించి వాటికి సంబంధించి ఎంఎస్‌ఎంఇల కోసం మార్గదర్శకాలను రూపొందించాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఉత్పత్తుల విక్రయాల ప్రదర్శనలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఈ కామర్స్ ఎక్స్‌పోర్టుకు అనుసంధానం బిజినెస్ డెవలప్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్ వంటి అంశాల్లో సహకరించాలని భావిస్తోంది. గ్లోబల్‌ట్రేడ్ ఫెసిలిటేషన్ కల్పించేందుకువీలుగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలలో మూడు కేంద్రాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎంఎస్‌ఎంఇలు కల్పించిన ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలనివ్వాలయని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న పరిశ్రమల సిబ్బందికి నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సహించి వారికి పదోన్నతి కల్పించిన సంస్థలకూ ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. ఈ తరహా విధానాన్ని మొదటిసారి ప్రభుత్వ తీసుకురానుంది. కొత్తగా ఏర్పాటుచేసే ఎంఎస్‌ఎంఇలతోపాటు ఇప్పటికే ఉత్పత్తి చేస్తూ సాంకేతికతను మెరుగుపర్చుకుంటున్న ప్రోత్సాహకాలను ఇవ్వా >>2



శనివారం ముంబయిలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ డ్రమ్స్ మోగిస్తున్న దృశ్యం

## డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

మహారాష్ట్రలో ధ్వజమెత్తిన ప్రధాని మోడీ 5లో

## లడ్డూ వివాదంపై సుప్రీం తీర్పు సబబే

### స్వతంత్ర సిట్ మంచిదే..

### కల్తీ బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు: డి.సిఎం పవన్

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పందించిన జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మహాప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సిబిఐ నుంచి ఇద్దరు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండే ఆ స్వతంత్ర సిట్ విచారణ ద్వారా సత్యం వెలుగు చూస్తుందన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం విషయం వెల్లడైనప్పటి నుంచి సనాతన ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. ఇక గత పాలకులు నియమించిన టిటిడి బోర్డుల హయాంలో లడ్డూ ప్రసాదం కావచ్చు, >>2

# కొండపై విఐపి హడావుడి చేయొద్దు

### దేవుని దర్శనానికి అంతా సమానమే

### తిరుమలలో విఐపి సంస్కృతి తగ్గాలి

### పవిత్రత, నమ్మకం పెరిగేలా సేవలందించాలి

### టిటిడి అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



శనివారం తిరుమలలో టిటిడి అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విఐపిలు వస్తే తిరుమలలో టిటిడి అధికారుల హడావుడి కనిపించకూడదని, విఐపిల సంస్కృతి తగ్గాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇదే విషయంగా టిటిడి అధికారులకు స్పష్టమైన నిర్దేశం చేశారు. తిరుమలలో ప్రశాంతతకు భంగం కలగకూడదని, కొండపై గోవిందనామస్మరణ తప్ప మరేదీ వినిపించకూడదని ఉద్ఘాటించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండాలి.ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని, భక్తుల పట్ల టిటిడి సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. దేశవిదేశాల నుండి వచ్చిన భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని సంతృప్తిగా తిరిగి వెళ్లాలని, ఆ విధానం అమలు కావాలని అన్నారు. ఏడుకొండలవెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం ఉదయం పద్మావతివిశ్రాంతి భవనంలో తిరుమల ఆలయ పవిత్రత, తిరుమలలో భక్తుల సౌకర్యాలు, అన్నప్రసాదాలు, లడ్డూనాణ్యత, భక్తుల అభిప్రాయాల మేరకు టిటిడి అధికారుల పనితీరు, విఐపిల హడావుడి తదితర అంశాలపై గంటసమయం సమీక్షచేశారు.

రాష్ట్రదేవాదాయ శాఖామంత్రి ఆనంరామనారాయణ రెడ్డి, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితర అధికారులతో సిఎం చంద్రబాబునాయుడు సమావేశం నిర్వహించారు. టిటిడి అధికారులు ఎంతో పవిత్రమైన తిరుమల ఆలయ పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కొండపై నిత్యం గోవిందనామస్మరణ తప్ప మరోమాట వినిపించకూడదని మరోసారి స్పష్టంచేశారు. ఏ విషయంలోనూ టిటిడి అధికారులు రాజీపడొద్దని తెలిపారు. తిరుమలలో భవిష్యత్ నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళికలు చాలా అవసరమన్నారు.

నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలని హెచ్చరించారు. అటవీప్రాంతాన్ని 72శాతంనుండి 80 శాతానికి పైగా పెంచాలని, అటవీసంరక్షణ, అడవుల విస్తరణకు ఐదేళ్ల కార్యాచరణ రూపొందించి పనిచేయాలన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలుపై కూడా మరింతగా అధ్యయనం చేయాలన్నారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలని సిఎం సూచించారు. భక్తుల సూచనలు సలహాలు ఆధారంగా టిటిడి పనిచేయాలన్నారు. ముఖ్యంగా లడ్డూప్రసాదం, అన్నప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని, ఇది ఎల్లప్పుడూ కొనసాగాలన్నారు. మరింత మెరుగుపడాలని సూచించారు. ప్రసాదాల తయారీలో >>2

## 41 మంది ఐఎఫ్‌ఎస్ అధికారులు బదలీ

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో 41 మంది ఐఎఫ్‌ఎస్ అధికారులను రాష్ట్రప్రభుత్వం శుక్రవారం బదిలీచేసింది. పిసిసిఎఫ్ స్థాయి అధికారుల నుంచి డిఎఫ్ఒల వరకూ ఒకేసారి పెద్ద ఎత్తున స్థానచలనం కలిగించింది. రాష్ట్ర అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పిసిసిఎఫ్ క్యాడర్ అధికారులను ఇతర విభాగాలను ఇతర విభాగాలకు మార్చింది. పలు జిల్లాల డిఎఫ్ఒలను మార్చి వారి స్థానంలో ఇతర అధికారులను నియమించింది. గత ప్రభుత్వ హయాంలో ఆయిల్ ఫెడ్, గిడ్డంగుల సంస్థల్లో పనిచేసి వైకాపాతో అంటకాగిన శ్రీకంఠనాథరెడ్డిని విశాఖపట్నం చీఫ్ కన్జర్వేటర్ పోస్టు నుంచి బదిలీ చేసింది. ఆయనకు ఎక్కడా పోస్టింగు ఇవ్వలేదు. సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

గత ప్రభుత్వ హయాంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచారని వైకాపా నాయకుల అటవీభూముల ఆక్రమణలకు సహకరించారనే ఫిర్యాదులు ఎదుర్కొంటున్న చిత్తూరు జిల్లా డిఎఫ్ఒ చింతా చైతన్యకుమార్ రెడ్డిని సాధా >>2

## 203 సంస్థలకు భూకేటాయింపులు శుభపరిణామం

### -హోం మంత్రి అనిత



**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ జిల్లాల పారిశ్రామిక పార్కుల్లో 203 సంస్థలకు ఎపిఐఐసి భూములను కేటాయించడం శుభపరిణామమని హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. భూముల కేటాయింపులు జరిగిన పరిశ్రమల ద్వారా రూ.2349.86 కోట్ల పెట్టుబడులు 4300 మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మంతెన రామరాజును హోంమంత్రి అనిత అభినందించారు. మార్గెటైం బోర్డు కార్యాలయ సమీపంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఎపిఎంబి ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సైతం ఆమె హాజరయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రమాణ స్వీకారం సందర్భంగా హోంమంత్రి వారిని సత్కరించి అభినందనలు తెలియ జేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిశ్రమల ఏర్పాటు పోర్టుల అభివృద్ధితో రాష్ట్ర యువతకుపెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు అందించాలని హోంమంత్రి అనిత ఆకాంక్షించారు.

పోర్టు అభివృద్ధి పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు విరివిగా ఉద్యోగాలివ్వాలని హోంమంత్రి అనిత కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులు ఉండకూడదనే లక్ష్యంతో ఉద్యోగ ,ఉపాధి అవకాశాల కల్పన దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు.

## నమ్మిన వారికే శఠగోపం!

- రూ.కోట్లాది రుపాయలు అప్పులు చేసి అండర్ గ్రౌండ్‌లోకి
- అప్పులు ఎగ్గొట్టేందుకు ఐపి పెట్టిన వైనం
- ఇది ఆ నలుగురు అయ్యవార్ల బాగోతం
- అందులో ఇద్దరు సస్పెన్షన్, ఒకరు రిటైర్డ్
- మరొకరు చర్యల నుంచి తప్పించుకోవడానికి వీఆర్‌కు దరఖాస్తు
- దానిని తిప్పి పంపించిన జిల్లా విద్యాశాఖ

**అనంతపురం న్యూటౌన్, అక్టోంబర్ 5 ప్రభాతవార్త :** సమాజంలో ఏ వృత్తికి లేని గౌరవం కేవలం ఒక్క ఉపాధ్యాయ వృత్తికి మాత్రమే వుంది. అలాంటి గౌరమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులను నమ్మి అప్పులు ఇచ్చిన వారికే శఠగోపం పెట్టడం గమనార్హం. అందులో ఒకరు రిటైర్డ్ టీచర్ కాగా, మరొ ఇద్దరు సస్పెండ్ అయ్యారు. మరొకరిపై పోలీసు కేసు నమోదు చేశారని బాధితులు వాపోతున్నారు. జిల్లాలోని రాప్తాడు జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న టీచర్ రమేష్ అనధికారికంగా, అక్రమంగా చిటీలు నడుపుతూ...దాదాపు రూ.3 కోట్లతో పరార్ అయ్యారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు. దీంతో ఆయన్ను దాదాపు 11 నెలల క్రితమే సస్పెండ్ చేశారు. ప్రస్తుతం బెయిల్‌పై వచ్చి హైదరాబాద్‌లోని తన నివాసం ఉంటున్నట్లు సమాచారం. అలాగే విడపనకల్లు మండలం హావళిగి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న గణితం టీచర్ కె.బద్రీనాథ్ దాదాపు రూ.5 కోట్లు అప్పులు చేసి ఆ అప్పులు తీర్చలేక దాదాపు మూడు నెలల నుండి అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లారు.

దీంతో నమ్మి అప్పులు ఇచ్చిన బాధితులు సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం పోలీసులు కేసు నమోదు చేశారని తెలిసింది. ఈ విషయంపై ఆ పాఠశాల హెచ్ఎం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి రిపోర్టుపంపకపోవడంతో ఆయనపై ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు ఉపాధ్యాయులు చర్చించు >>2

జానీమాస్టర్ నేషనల్ అవార్డు రద్దు 2లో



## హెజ్‌బొల్లా కొత్తచీఫ్‌నూ మట్టుబెట్టిన ఇజ్రాయెల్

### వైమానిక దాడుల్లో హాషీమ్ సైఫిద్దీన్ హతం

**బీరూట్, అక్టోబరు 5:** హెజ్‌బొల్లా చీఫ్ దివంగత హసన్ నస్రల్లా స్థానంలో కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తారని చెపుతున్న హాషీమ్ సైఫిద్దీన్‌కూడా దక్షిణ బీరూట్‌లోని వైమానిక దాడుల్లో హతమైనట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. గతంలో నస్రల్లాను లెబనాన్ రాజధాని బీరూట్‌లోనే ఇజ్రాయెల్ దళాలు హతమార్చిన సంగతి తెలిసిందే. ఇపుడు కొత్తగా ఐడిఎఫ్ నిర్వహించిన ఆపరేషన్‌లో హైర్యాంకింగ్ సభ్యులందరినీ మట్టుపెడుతోంది. తాజాగా హెజ్‌బొల్లా కాబోయే చీఫ్ సైఫిద్దీన్ కూడా ఐడిఎఫ్ దాడుల్లో హతమైనట్లు తెలుస్తోంది. బీరూట్ సబర్బన్‌లోని దాహే ప్రాంతంలో ఈ దాడులు జరిగినట్లుతెలుస్తోంది.

ఐఆర్‌జిసి ఖుద్స్‌ఫోర్స్ కమాండర్ ఇస్మాయిల్ ఘాని కూడా ఈ దాడుల్లో తీవ్ర గాయాలపాలయినట్లు తెలుస్తోంది. ఆతనితోపాటే భూగర్భంలో సమావేశం అయిన ఇతర మిలిటెంట్ కమాండర్లను కూడా మొస్సాద్ ఐడిఎఫ్‌లు టార్గెట్‌చేసాయి. ముందురోజు రాత్రిపూట జరిపిన దాడుల్లోనే కొత్త చీఫ్ హతమైనట్లు ఐడిఎఫ్ ప్రకటించింది. కొత్తచీఫ్ హెజ్‌బొల్లా మిలిటరీ కార్యకలాపాలను పర్యవేక్షించేవాడని తేలింది. ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు చీఫ్‌గా వ్యవహరించేవాడు. ఇపుడు నస్రల్లా మరణంతో ఆతడి వారసుడిగా పగ్గాలు చేపట్టనున్న తరుణంలో సైఫిద్దీన్‌ను సులువుగానే మట్టుబెట్టామని ఇజ్రాయెల్ ప్రకటించింది. 2017 లోనే సైఫిద్దీన్‌ను >>2

# హర్యానాలో కాంగ్రెస్ హవా!

## జమ్ము-కాశ్మీర్‌లో హంగ్?

### హర్యానా పోలింగ్ ముగియగానే వెలువడిన ఎగ్జిట్ పోల్స్

### అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కడుతున్న మెజారిటీ సర్వేలు

### దశాబ్దం తర్వాత ఎన్నిక జరిగినా, కాశ్మీర్‌లో ఏ పార్టీకి కనిపించని స్పష్టమైన మెజారిటీ!



హర్యానాలోని రోహ్‌తక్‌లో ఓ పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే రెండురాష్ట్రాలకు సంబంధించి ఎన్నికల ఫలితాల విశ్లేషణలు జోరందుకున్నాయి. ఎగ్జిట్‌పోల్స్ నివేదికలను చూస్తే జమ్ముకాశ్మీర్‌లో హంగ్ వచ్చేటట్లు కనిపిస్తుంటే హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి సానుకూల అవకాశాలున్నాయని సర్వేలు తేటతెల్లంచేసాయి. హర్యానాలో బిజెపి మూడోసారి పగ్గాలుచేపట్టేందుకు సిద్ధం అవుతూ అందుకుతగిన కార్యాచరణను అమలుచేసింది. అయినా కూడా ప్రభుత్వ వ్యతిరేకత సిఎం మార్పు వంటివి కొంతమేర ఆ పార్టీకి సమస్యలు తెచ్చిపెట్టాయి. అలాగే రెజ్లర్ల ఆందోళన, రైతుల >>2

# బాధ్యతలు స్వీకరించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు



## మారిటైమ్ బోర్డుకు దామచర్ల

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి మారిటైం బోర్డ్ చైర్మన్‌గా దామచర్ల సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని మారిటైం బోర్డ్ కార్యాలయంలో దామచర్ల సత్యనారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి బిసి జనార్దన్ రెడ్డి పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



## ఎపిఐఐసి చైర్మన్‌గా మంతెన

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిఐఐసి చైర్మన్‌గా మంతెన రామరాజు బాధ్యతలు స్వీకరించారు.మంత్రి కొల్లురవీంద్ర ఎపిఐఐసి కార్యాలయానికి వెళ్లి సత్కరించారు. ఉన్నతవిలువలతో రాజకీయం చేసే రామరాజు నాయకత్వంలో పెట్టుబడులకు గమ్యస్థానంలా ఎపి మారుబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎపి సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా మన్నే సుబ్బారెడ్డి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా మన్నే సుబ్బారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు శుభాకాంక్షలురాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. తెలిపారు. విజయవాడలోని ఎపి సీడ్ కార్పొరేషన్ కార్యాలయంలో మన్నే సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందించి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో హైడ్రాకు చట్టబద్ధత

## జిహెచ్‌ఎంసి చట్టంలో సవరణలకు గవర్నర్ ఆమోదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు5:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ సంచలనంగా మారిన హైడ్రాకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా చట్టబద్ధత కల్పించింది. జిహెచ్‌ఎంసి చట్టం 1955ను సవరిస్తూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేయడంతో ప్రభుత్వం తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు,చెరువులు,కుంటలు,నాళాల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చింది. తాజాగా హైడ్రా ఆర్డినెన్స్‌కు రాజ్‌భవన్ నుంచి ఆమోదం లభించడంతో ఇకపై హైడ్రా మరింత పవర్ ఫుల్‌గా మారనుంది. ఆర్డినెన్స్‌కు గ్రీన్ సిగ్నల్ రావడంతో హైడ్రాకు ప్రత్యేక అధికారాలు సంక్రమించాయి. జిహెచ్‌ఎంసి చట్టంలో కొత్తగా 374(బి) సెక్షన్‌ను చేర్చినట్లు గెజిట్‌లో పేర్కొంది. ఈ సెక్షన్ ద్వారా హైదరాబాద్ మహా నగరంలో ప్రభుత్వ ఆస్తులు,నీటి వనరులు,రహదారుల పరిరక్షణ కోసం అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెట్టింది. హైదరాబాద్ మహానగర భౌగోళికంగా 650 చదరపు కిలోమీటర్ల విస్తరించి ఉండటం, జీవనోపాధి, ఆర్థిక, పారిశ్రామిక కార్యకలాపాలు,ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఉత్తమ నివాసయోగ్యమైన నగరాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్నట్లు గెజిట్‌లో వెల్లడించింది. ఫార్మా,బయోటెక్నాలజీ,ఐటి,ఐటిఇఎస్ మొదలైన రంగాలలో హైదరాబాద్ నగరం ప్రాధాన్యత నిస్తూ పెట్టుబడుల గమ్యస్థానంగా మారిందని, ప్రగతి శీల విధానాల ద్వారా రాబోయే కాలంలో మరిన్ని సంస్థలు ముందుకు వస్తున్నట్లు తెలిపింది.

ఈ పరిస్థితుల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు నగరాన్ని అలతాకుతలం చేస్తుండటంతో వాటి నిర్వహణ కోసం ప్రత్యేక వ్యవస్థ అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ప్రకృతి వైపరీత్యాలను,విపత్తులను ఆ వ్యవస్థ ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చని,నీటి వనరులు, పార్కులు,ప్రభుత్వ స్థలాలు,విలువైన ఆస్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసే ఏజెన్సీ ద్వారా అక్రమణలకు గురికాకుండా అడ్డుకోవచ్చని గెజిట్‌లో పేర్కొంది. విపత్తులు,ఆస్తుల రక్షణ కోసం ప్రత్యేక ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలంటే జిహెచ్‌ఎంసీ చట్టం 1955కు అవసరమైన సవరణలు చేయడం తప్పనిసరిగా పరిగణించాలని భావించింది. అసెంబ్లీసమావేశాలు లేనందున గవర్నర్ తక్షణ ఆమోదం కోసం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 213 క్లాజ్ 1 ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్డినెన్స్-2024ను పంపింది,ప్రధాన చట్టంలోని సెక్షన్ 374 ఏ తర్వాత కొత్త సెక్షన్‌గా ప్రభుత్వ ఆస్తులను రక్షించే అధికారం కల్పిస్తూ '374-బి'ని చేరార్చారు. ఆ సెక్షన్ కింద ఏజెన్సీకి అధికారం ఇవ్వడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. కార్పొరేషన్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రహదారులను,నీటి వనరులు, ప్రభుత్వ స్థలాలు,పార్కుల రక్షణ ఆ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. జూలై 19న హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 99ను విడుదల చేసింది. హైదరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలోని ఓఆర్‌ఆర్ వరకు హైడ్రా పరిధిలోకి తీసుకొస్తూ రెండు నెలలుగా చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

ఈ క్రమంలో హైడ్రా చట్టబద్ధతపై అనేక ప్రశ్నలు లేవనెత్తడం, న్యాయస్థానాలు కూడా ప్రశ్నించడంతో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ఆర్డినెన్స్‌కు అనుగుణంగా జీవో 99లోనూ మార్పులు జరగనున్నాయి. దీంతో హైడ్రాకు మరిన్ని అధికారాలు సమకూరనున్నాయి. కాగా,హైడ్రాకు చట్టబద్ధత లేదంటూ విపక్షాల నేతలు విమర్శలు చేస్తుండటం,హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేస్తున్న సమయంలోనే ప్రభుత్వ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలపడం విశేషం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 102503
2nd Prize Rs.7000/- 70410
3rd Prize Rs.3500/-
04124 14383 27925 37397 66255
67700 78025 80983 87650 98385
4th Prize Rs.200/-
1437 2696 3079 4505 5881
6001 7356 8200 8288 9110
5th Prize Rs.100/-
0244 1459 2303 2695 4227
4981 6090 7687 8057 8311
6th Prize Rs.50/-
0017 1577 3284 5427 7586 8591
0051 1656 3412 5462 7710 8941
0072 1958 3436 5477 7720 9041
0123 2153 3645 5764 7845 9125
0169 2245 4006 5967 7901 9160
0298 2330 4033 5978 7929 9174
0375 2431 4097 6062 7964 9274
0388 2433 4141 6124 8001 9395
0411 2639 4346 6130 8149 9450
0430 2692 4499 6139 8167 9635
0507 2714 4514 6294 8225 9884
0520 2790 4584 6405 8287 9943
0802 2860 4643 6754 8304 9948
0897 2866 4670 6779 8391 9953
1220 3084 4868 6848 8425 9977
1345 3171 5121 7222 8518
1370 3224 5342 7503 8572

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 244454
2nd Prize Rs.7000/- 31463
3rd Prize Rs.3500/-
01366 17633 25253 37930 55154
61627 62302 70864 79064 96905
4th Prize Rs.200/-
0473 1820 4043 4342 5569
6699 7650 9199 9200 9203
5th Prize Rs.100/-
1385 1458 3215 3757 3959
4026 4755 5542 6757 9733
6th Prize Rs.50/-
0102 1763 4062 5335 6504 8196
0198 1840 4078 5354 6542 8211
0275 2160 4195 5380 6578 8483
0313 2161 4226 5475 6582 8666
0347 2230 4345 5502 6588 8700
0354 2370 4519 5522 6612 8805
0492 2380 4731 5556 6811 8885
0562 2523 4783 5572 7056 8897
0738 2771 4790 5611 7579 8913
0792 2799 4792 5725 7621 9198
1219 2883 5012 5787 7624 9236
1333 3487 5056 6192 7698 9286
1373 3542 5067 6206 7706 9297
1418 3624 5113 6249 7718 9417
1476 3662 5266 6283 7847 9848
1519 3674 5267 6362 7950
1678 3727 5285 6414 8111

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 607738
2nd Prize Rs.7000/- 15390
3rd Prize Rs.3500/-
00004 03663 34141 50979 61209
71476 73202 77242 81236 85525
4th Prize Rs.200/-
0791 2551 3049 3330 3752
4095 4231 6127 8059 8263
5th Prize Rs.100/-
1814 2395 2887 4405 4999
5211 5383 6956 8337 8725
6th Prize Rs.50/-
0281 1332 4129 5524 6984 8459
0336 1405 4216 5611 7045 8523
0354 1482 4382 5694 7301 8545
0471 1585 4542 5780 7351 8718
0484 1733 4658 5846 7438 8842
0566 1807 4861 5989 7476 8843
0593 1909 4922 6005 7627 8983
0771 2050 4943 6036 7634 9158
0774 2165 4990 6065 7677 9375
0784 2375 5150 6276 7811 9406
0975 2431 5175 6350 7873 9494
1169 3039 5193 6433 8119 9501
1194 3212 5259 6435 8168 9593
1238 3522 5285 6552 8224 9794
1263 3846 5337 6653 8330 9913
1274 3847 5340 6699 8332

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 719810
2nd Prize Rs.7000/- 25232
3rd Prize Rs.3500/-
04905 33698 36149 39222 40951
52892 54446 65412 67012 74759
4th Prize Rs.200/-
1287 2173 2856 4191 4487
7230 7268 8557 9089 9915
5th Prize Rs.100/-
0735 1210 1630 1721 2740
2831 6474 6723 6881 8484
6th Prize Rs.50/-
0081 1647 3265 5173 6402 8842
0106 1779 3414 5197 6491 8924
0187 1812 3540 5214 6684 8975
0341 1880 3548 5229 6769 9055
0472 2011 3555 5360 7118 9078
0526 2092 3654 5486 7501 9180
0701 2133 3680 5490 7571 9318
0738 2155 3718 5565 7673 9551
0830 2192 3877 5706 7706 9582
0891 2410 3909 5822 7806 9603
0905 2429 4158 5827 8078 9674
0934 2486 4281 5876 8178 9677
1219 2601 4562 6010 8185 9682
1245 2658 4657 6020 8241 9753
1474 2712 4677 6089 8630 9902
1487 2753 4694 6134 8715

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 579959
2nd Prize Rs.7000/- 54382
3rd Prize Rs.3500/-
01042 01486 20289 32437 37695
55845 82222 83861 92098 96814
4th Prize Rs.200/-
0497 2580 4929 5344 7920
8521 8837 8999 9370 9416
5th Prize Rs.100/-
2052 2881 2936 5211 5606
6070 6852 8402 9800 9936
6th Prize Rs.50/-
0009 1706 3330 4613 6481 8910
0099 1749 3405 4860 6636 9034
0206 1754 3409 5137 6732 9063
0229 1802 3427 5196 7226 9076
0234 1925 3629 5199 7227 9141
0278 2039 3696 5234 7232 9250
0336 2043 3752 5291 7310 9331
0532 2119 3795 5383 7361 9482
0568 2165 3908 5618 7416 9561
0744 2482 3956 5770 7815 9592
0746 2618 4076 5876 7916 9668
0883 2620 4103 6005 8454 9796
0928 2986 4238 6057 8502 9941
1209 2995 4374 6143 8690 9979
1334 3059 4439 6324 8710 9991
1522 3062 4500 6459 8726
1525 3066 4523 6472 8862

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 283999
2nd Prize Rs.7000/- 16359
3rd Prize Rs.3500/-
07836 46984 50268 55657 69568
77786 88441 89239 96163 98510
4th Prize Rs.200/-
1357 1572 1946 2154 4356
5630 6744 7712 8194 9754
5th Prize Rs.100/-
1304 2365 3479 3972 4599
4720 4895 5647 6203 8652
6th Prize Rs.50/-
0069 1351 3364 5206 7067 8617
0076 1392 3676 5218 7105 8647
0152 1450 3685 5287 7117 8839
0187 1621 3693 5350 7168 8857
0251 1815 3883 5429 7169 8886
0352 1948 4044 5645 7546 8905
0450 2065 4114 5774 7593 9092
0706 2260 4246 5815 7923 9189
0710 2314 4296 5829 7976 9199
0836 2696 4297 6042 8004 9228
0933 2821 4313 6175 8122 9240
0940 2867 4453 6403 8241 9439
0944 2964 4587 6417 8253 9451
1150 2999 4758 6703 8274 9655
1206 3086 4840 6766 8300 9990
1230 3193 4937 6807 8335
1274 3319 4954 6980 8612

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 529185
2nd Prize Rs.7000/- 89589
3rd Prize Rs.3500/-
14042 23855 36444 49368 54621
78891 80488 91550 93292 97107
4th Prize Rs.200/-
0424 3547 4475 5316 5825
7495 8180 8726 8757 9519
5th Prize Rs.100/-
0325 1239 1927 2314 4780
4808 4991 5243 6413 8240
6th Prize Rs.50/-
0064 1788 3555 5020 6534 8004
0207 1835 3558 5134 6605 8064
0226 2082 3730 5141 6612 8082
0395 2247 3766 5156 6702 8124
0498 2283 3829 5522 6746 8134
0638 2556 3856 5561 6794 8230
0807 2573 3947 5647 6878 8491
0853 2575 3979 5702 6918 8736
0860 2704 4022 5805 6960 9175
1082 2714 4206 5828 7155 9229
1146 2791 4219 5937 7207 9491
1192 2852 4476 5989 7436 9669
1241 3044 4708 6007 7689 9717
1340 3061 4768 6046 7733 9771
1493 3232 4850 6066 7868 9938
1544 3285 4854 6085 7896
1561 3515 4931 6268 7943

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 333774
2nd Prize Rs.7000/- 00395
3rd Prize Rs.3500/-
02075 03630 08929 33928 49320
53130 66634 72998 89945 96912
4th Prize Rs.200/-
3160 3267 3847 4733 5538
6252 6959 9091 9340 9958
5th Prize Rs.100/-
0746 2912 3290 4312 4977
6331 6755 7322 8492 8879
6th Prize Rs.50/-
0091 1658 3864 5434 6969 8835
0143 1825 3916 5492 7013 8861
0262 1868 3944 5557 7371 8894
0575 2014 4033 5579 7513 8934
0798 2246 4036 5715 7519 8947
0878 2451 4047 5817 7593 9055
1011 2633 4113 5989 7654 9082
1019 2812 4143 6157 7772 9177
1120 3127 4163 6171 7850 9178
1153 3155 4235 6319 7976 9359
1183 3266 4303 6487 7989 9368
1288 3317 4536 6524 7994 9660
1361 3402 4541 6612 8193 9748
1494 3545 4809 6617 8602 9801
1567 3691 5095 6650 8607 9802
1576 3738 5395 6834 8691
1603 3808 5424 6930 8695

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 459700
2nd Prize Rs.7000/- 52415
3rd Prize Rs.3500/-
01073 01659 09171 45124 45130
46388 52239 77692 79879 93215
4th Prize Rs.200/-
0874 1396 1923 4126 4525
5076 5990 6239 7045 9011
5th Prize Rs.100/-
1385 1889 2542 2561 3019
4041 4127 6714 9495 9546
6th Prize Rs.50/-
0068 1960 4097 5422 6506 8411
0139 2128 4184 5481 6636 8469
0396 2140 4241 5564 6700 8706
0511 2263 4403 5788 7115 8841
0585 2343 4564 5818 7318 8873
0587 2541 4868 5824 7382 8909
0614 2650 4884 5949 7418 8932
0983 2706 4909 5997 7427 8960
1072 2803 4917 6046 7568 9009
1075 3079 4928 6098 7590 9040
1360 3122 4959 6248 7740 9160
1416 3638 5030 6257 8103 9435
1494 3682 5069 6304 8114 9559
1506 3762 5089 6311 8255 9746
1691 3785 5143 6373 8305 9855
1713 3820 5145 6398 8392
1870 4081 5279 6450 8397

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 937178
2nd Prize Rs.7000/- 15060
3rd Prize Rs.3500/-
07152 14210 15962 33015 33676
39294 41809 73463 76932 87093
4th Prize Rs.200/-
0478 0502 0782 1455 1973
3706 4647 6674 6849 8751
5th Prize Rs.100/-
2196 3546 4426 4797 4850
5831 6500 7430 7544 9153
6th Prize Rs.50/-
0164 2133 3984 6030 7739 9036
0173 2143 4083 6109 7747 9091
0597 2203 4112 6565 7810 9126
0680 2205 4332 6630 8093 9252
0721 2277 4786 6701 8135 9346
0742 2440 4806 6806 8191 9349
0822 2482 4835 6877 8261 9393
0959 2590 4927 6926 8462 9430
1018 3000 5164 7033 8481 9434
1076 3131 5435 7176 8497 9554
1228 3306 5567 7186 8501 9623
1266 3327 5608 7329 8587 9628
1381 3384 5752 7341 8657 9634
1641 3482 5753 7367 8705 9899
1758 3506 5781 7394 8739 9972
1982 3688 5858 7407 8816
2123 3730 5861 7690 8943

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 436434
2nd Prize Rs.7000/- 58532
3rd Prize Rs.3500/-
14354 25281 25903 36882 47436
47744 69379 71352 82224 93746
4th Prize Rs.200/-
1901 1936 5440 5757 6224
7102 7278 9101 9310 9393
5th Prize Rs.100/-
4221 4460 5172 6991 7161
7502 7686 8168 8611 8872
6th Prize Rs.50/-
0022 2114 4226 5615 7371 8955
0055 2213 4332 5643 7610 9003
0089 2338 4389 5714 7703 9176
0152 2451 4498 5843 7754 9243
0294 2485 4522 5937 7833 9244
0387 2594 4559 6039 7888 9252
0461 2661 4603 6112 8141 9286
1161 2803 4651 6163 8151 9309
1288 3027 4966 6252 8153 9346
1574 3120 5003 6308 8184 9690
1607 3238 5065 6382 8332 9801
1673 3366 5098 6482 8334 9847
1791 3459 5277 6510 8538 9852
1867 3821 5318 6693 8688 9932
2007 3860 5322 6821 8782 9958
2021 3896 5355 6897 8857
2105 4169 5369 7096 8921

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 768238
2nd Prize Rs.7000/- 92874
3rd Prize Rs.3500/-
13462 24325 24932 35743 46744
57313 57773 68711 79958 92221
4th Prize Rs.200/-
0187 0301 2585 3253 3734
4323 5560 6508 6588 7417
5th Prize Rs.100/-
0525 0804 2779 3694 3855
4158 6042 6836 8962 9279
6th Prize Rs.50/-
0000 1292 3478 4978 6559 8920
0016 1553 3490 5028 6867 8972
0191 1555 3610 5047 6872 9083
0257 1699 3687 5204 7113 9133
0374 1715 3750 5542 7346 9175
0430 1971 3793 5571 7464 9185
0746 2260 4270 5643 7529 9203
0805 2505 4303 5651 7589 9347
0820 2526 4375 5716 7690 9613
0939 2724 4581 5725 7785 9655
0951 2879 4613 5729 7856 9753
0989 2907 4619 5851 7871 9813
1010 2956 4634 6073 7953 9889
1036 3079 4670 6089 8733 9970
1100 3142 4763 6310 8735 9978
1114 3177 4863 6446 8765
1227 3406 4970 6528 8797

## సుప్రీం తీర్పు సబబే

>> స్వామివారికి చేసే కైంకర్యాలు కావచ్చు అన్న ప్రసాదం కావచ్చు అన్నింటిలోనూ నాణ్యత ప్రమాణాలు లోపించాయనే భక్తుల ఆవేదనను పరిగణనలోకి తీసుకోవాలన్నారు పవన్ కల్యాణ్ పవిత్ర క్షేత్రం తిరుమలలో గత పాలక మండళ్ల చేసిన నిర్ణయాలు వారి పాలన తీరును సమగ్రంగా సమీక్షించి సంస్కరించే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయాలకు అపవిత్ర చర్యలకు కారకులైన వారిని నిబంధనల ప్రకారం బాధ్యులను చేస్తామంటూ ఓ ప్రకటనలో హెచ్చరించారు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్.

## జానీమాస్టర్ నేషనల్ అవార్డు రద్దు



**హైదరాబాద్, అక్టోబరు 5:** మహిళా కొరియోగ్రాఫర్‌పై అత్యాచారంకేసులో జైలుకువెళ్లిన జానీ మాస్టర్‌కు బెయిల్ లభించినప్పటికీ ఆయనకు అవార్డు దక్కలేదు. జాతీయ స్థాయిలో ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా వచ్చిన అవార్డును రద్దుచేయాలని పలువురు కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసారు. ఆతనిపై పోక్సో కేసు నమోదుచేయడంతో అవార్డు కమిటీ గౌరవాన్ని రద్దుచేస్తూ నిర్ణయం ప్రకటించింది.

బెస్ట్ కొరియోగ్రఫీకిగాను 2022 జాతీయ చలనచిత్ర అవార్డుకు ఎంపికైన జానీ బాషా న్యూఢిల్లీలోజరిగిన అవార్డు వేడుకకు హాజరు కావడానికి మధ్యంతర బెయిల్ పొందారు. ఆతడు ఈనెల 8వతేదీన అవార్డును అందుకోవాల్సి ఉంది. కానీ రద్దుతో ఇపుడు ఆతని బెయిల్‌కూడా రద్దయే పరిస్థితులు ఉత్పన్నంఅయ్యాయి. తమిళ చిత్రం తిరుచిత్రాం బళంలో నిర్వహించిన కొరియోగ్రఫీకిగాను జానీమాస్టర్‌కు అవార్డు నిచ్చింది. అయితే ఈ అవార్డు స్వీకారం కోసమే తనకు బెయిల్ ఇవ్వాలని జానీ మాస్టర్ అభ్యర్థించారు. అయితే రంగారెడ్డి కోర్టులో న్యాయమూర్తి తిరిగి 11వ తేదీ లొంగిపోవాలన్న షరతుపై బెయిల్ ఇచ్చారు. ఇపుడు ఏకంగా నేషనల్ అవార్డునే రద్దుచేయడంతో జానీ మాస్టర్ విధిగాకోర్టులో లొంగిపోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.



శనివారం మహారాష్ట్ర వాసింలోని జగదాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రధాని మోడీ

# భారీ పెట్టుబడులు

>> లని ప్రభుత్వం నిర్ణయించింది. పెట్టుబడి, టర్నోవర్ ఆధారంగా ఈ పరిశ్రమలను గుర్తించనుంది. ఫిక్స్‌డ్ కాస్ట్ సబ్సిడీ కింద వాటికి స్టాంపుడ్యూటీ, క్యాపిటల్ సబ్సిడీ ఇవ్వనుంది. ఆపరేటింగ్ కాస్ట్ కింద ఎస్‌జీఎస్టీ రియంబర్స్‌మెంట్, స్కిల్ అప్‌గ్రేడేషన్‌ఖర్చు, లోకల్ ప్రొక్యూర్‌మెంట్ సబ్సిడీ కింద ప్రభుత్వం భరించనుంది. విద్యుత్ ఛార్జీల రాయితీ యూనిట్‌కు రూపాయి ఇవ్వనుంది. ఎనిమిది కీలకాంశాల ఆధారంగా రాష్ట్రంలోని ఎంఎస్‌ఎంఇ రంగానికి ఊపిరి పోయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎంఎస్‌ఎంఈల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాలను కల్పించడం. కొత్తగా ఏర్పాటుచేసే వారికి మార్గదర్శకత్వం చేయడం. యూనిట్ స్థాయిలో పోటీతత్వాన్ని పెంచడం. వాటి ఆర్థిక అవసరాల తీర్చే తగిన మార్గాలను సూచించడం. స్థిరత్వం కల్పించడంతోపాటు ఉత్పత్తుల విక్రయాలకు అవకాశాలను కల్పించడం. ఎగుమతులను ప్రోత్సహించడం. క్లస్టర్ల ఆధారంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం. వాటి అభివృద్ధి సంబంధించిన కీలకాంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం. కొత్తగా ఏర్పాటుచేసే పరిశ్రమలతోపాటుఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న ఎంఎస్‌ఎంఇలను వ్యవస్థీకృతం చేయడం. ఉత్పత్తుల న్యాణ్యత పెంచడంతోపాటు కాలుష్యాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించడం. రాష్ట్రంలో తయారైన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలను కల్పించేలా సహకారం. రాష్ట్రంలో 100 ఎంఎస్‌ఎంఇ పార్కులను అభివృద్ధి చేయడం. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు పిపిపి విధానంతో ప్రైవేటువ్యక్తులనూ భాగస్వాములను చేయడం. పోటీ ధరలకు అనుగుణంగా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే అంశాలకు ప్రాధాన్యమివ్వడం. ఎంఎస్‌ఎంఇలకు మేలు కలిగించే పథకాలపై అవగాహన ఉత్పత్తి రంగంలో వస్తున్న అధునాతన సాంకేతికత వినియోగం. రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహించడం, దీనివల్ల ఉత్పత్తివ్యయం తగ్గించే ప్రయత్నం. అన్ని ఎంఎస్‌ఎంఇలకు టెక్నాలజీ అప్‌గ్రేడ్ కాస్ట్ 20 శాతం చొప్పున, 100 శాతం ఎస్‌జీఎస్టీ రియంబర్స్‌మెంట్ ఇవ్వనున్నారు.

# మట్టుబెట్టిన ఇజ్రాయెల్

>> అమెరికా విదేశాంగశాఖ అంతర్జాతీయ ఉగ్రవాదిగా నిషేధిత జాబితాలోప్రకటించింది. నస్రల్లాకు వరుసకు సోదరుడు అయ్యే సైఫిద్దీకి వస్తే హెజ్‌బొల్లా లక్ష్యాలు మారిపోతాయని ముందే ఊహించిన ఇజ్రాయెల్ టాప్ కమాండర్లందరినీ హతమార్చే టార్గెట్‌తో ఉంది. అందులోభాగంగానే ఇపుడు కాబోయే కొత్తచీఫ్‌ను కూడా హతమార్చిందని తెలుస్తోంది. ఇజ్రాయెల్ దళాలు లెబనాన్‌లో క్షేత్రస్థాయి దాడులు ప్రారంభించాయి. దక్షిణ లెబనాన్ హెజ్‌బొల్లాకు అత్యంత పట్టున్న ప్రాంతం. దేశవ్యాప్తంగా బాంబులు కురిపిస్తున్న ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్‌పై దృష్టిసారించింది. ప్రత్యేకకమాండో దళాలు భూగర్భ సొరంగాల్లో సమావేశాలునిర్వహిస్తున్న కమాండర్లపై ఫోకస్ పెంచారు.

ఐడిఎఫ్ ఇపుడు తాజాగా హెజ్‌బొల్లా మౌలిక వనరులు, సిబ్బంది, స్థావరాలపైనే దృష్టిపెట్టి అనేక మందిని హతమార్చింది. కాగా శుక్రవారం రాత్రి ఇరాన్ కమాండర్లతోపాటు హెజ్‌బొల్లా టాప్ మిలిటెంట్లందరూ సమావేశం అవు తున్నారన్న సమాచారం సేకరించిన ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక దాడుల్లో కాబోయే కొత్తచీఫ్ చనిపోయినట్లు ఇజ్రాయిల్ టెలివిజన్లప్రకటించాయి.

# నమ్మిన వారికే శఠగోపం!

>> కుంటున్నారు. అయితే ఆ టీచర్ మాత్రం శాఖపరమైన చర్యలు నుంచి తప్పించుకోవడానికి వాలంటీర్ రిటైర్డ్ మెంట్ (వీఆర్ఎస్) కోసం దరఖాస్తును డిఇఒకు పోస్టు ద్వారా గత వారంలో పంపించినట్లు తెలిసింది. అయితే ఆ లెటర్‌కు సంబంధిత పత్రాలు జత చేయకపోవడంతో దానిని వెనక్కి పంపించారు. అంతే కాకుండా అనంతపురంలోని ఆర్‌ఎంహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న బయాలజీ టీచర్ కాక్ల దివాకర్ నాయుడు అనధికారికంగా గత కొంత కాలంగా చిటీలు, వడ్డీ వ్యాపారం చేస్తూ దాదాపు రూ.12 కోట్లు అప్పులు చేసి గత కొన్ని నెలలుగా ఎవరికి కనిపించకుండా అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. దీంతో బాధితులు అనంతపురం వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లోఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. దీంతో ఆయన్ను జిల్లా విద్యాశాఖ సస్పెండ్ చేసింది. అంతే కాకుండా తాడిమర్రి జెడ్పీహెచ్‌ఎస్‌లో తెలుగు టీచర్‌గా పనిచేసి మూడేళ్ల క్రితం పదవీ విరమణ పొందిన కృష్ణమూర్తి దాదాపు రూ.3 కోట్లు అప్పులు చేసి వాటిని తీర్చకుండా ఐపీ పెట్టడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. అంతే కాకుండా చిటీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, ఇలా ఆ నలుగురు టీచర్లు అక్రమ సంపాదన కోసం అనధికారింగా, అక్రమంగా చిటీలు, రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారం చేస్తూ తన వృత్తికే చెడ్డపేరు తీసుకువచ్చారు. వీరికే క్రమ శిక్షణ లేదు...ఇక విద్యార్థులకు ఏమి క్రమశిక్షణ నేర్పిస్తారని బాధితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలా నమ్మిన వారికే ఆ నలుగురు టీచర్లు శఠగోపం పెట్టడం విద్యాశాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తమకు రావాల్సిన అప్పు డబ్బులను వెనక్కి ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.

# కొండపై విఐపి హడావిడి చేయొద్దు

>> వాడే పదార్థాల నాణ్యత బాగుండాలని, అత్యుత్తమ నాణ్యత పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులకు సూచించారు.

టిటిడి సిబ్బంది దేశవిదేశాల నుండి వచ్చే భక్తులను గౌరవించుకో వాలని, దురుసుప్రవర్తన అనేకది ఎక్కడా ఉండ కూడదన్నారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుండి తిరిగి వెళ్లాలన్నారు. తిరుమల పేరు చెబితే ఏడుకొండలస్వామి వైభవం, ఆధ్యాత్మికత మాత్రమే చర్చకురావాలని అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో శ్రీవారిసేవ స్వచ్ఛందసేవ మరింత బలోపేతం చేయాలని, తద్వారా భక్తులకు సేవకులద్వారా చక్కటి సేవలం దించే అవకాశం కలుగుతుందని ప్రత్యేకంగా చంద్రబాబు టిటిడి అధికారులకు సూచించడం గమనార్హం.

తిరుపతిలో సూపర్ స్పెషాలిటీ సేవలందిస్తున్న స్విమ్స్ ఆస్పత్రి పనితీరు, వైద్యసేవలు మెరుగుపరచాలన్నారు.

# హర్యానాలో కాంగ్రెస్ హవా!

>> ఆందోళనలు కూడా అధికార బిజెపికి చేటు తెచ్చినట్లే తెలుస్తోంది. ఈప్రకారం చూస్తే హర్యానాలో కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇక జమ్ముకాశ్మీర్‌పరంగా అయితే దాదాపు దశాబ్దకాలం తర్వాత హిమాలయ రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. 370వ అధికరణం రద్దు తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికలు కావడంతో అందరిదృష్టి ఈ రాష్ట్రంపైనే పడింది. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇస్తామని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని, కాశ్మీరీ పండిట్‌లకు ప్రాధాన్యత కల్పించి వారికి పూర్తి భద్రత కల్పిస్తామన్న హామీలతో బిజెపి జమ్ముప్రాంతంలో కొంతమేర బాహాటంగానే పట్టుసాధించింది. అయితే కాశ్మీర్ సమస్యకురాగానే అక్కడప్రాంతీయ పార్టీల హవా కనిపించింది. కాంగ్రెస్, ఎన్సీపీ కలయిక కొంత బిజెపికి చేటుతెచ్చింది. అలాగే మరోవైపునుంచి మెహబూబా ముఫ్తీ పిడిపి కూడా గట్టిపోటీని ఇచ్చింది. ఈపరిస్థితుల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అక్కడ హంగ్ అసెంబ్లీ తప్పదని ఎగ్జిట్‌పోల్స్ స్పష్టంచేస్తున్నాయి. ఇక హర్యానాలో అయితే మొత్తం 90స్థానాల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్‌కే దక్కుతాయని తేలింది. 46 మ్యాజిక్ ఫిగర్‌ను ఏపార్టీ అయినా చేరుకోవాలి. ఫలితాలు ఈనెల 8వ తేదీ వెలువడనున్నాయి.

| రాష్ట్రం | సర్వే సంస్థపేరు కాంగ్రెస్ | | బిజెపి | జెజెపి | ఆప్ |
|---|---|---|---|---|---|
| హర్యానా | | | | | |
| మ్యాట్రిక్స్ | 56-62 | 18-24 | 0-03 | -- | -- |
| పోల్ ఆఫ్ పోల్స్ | 59 | 22 | 02 | -- | -- |
| దైనిక్ భాస్కర్ | 44-54 | 15-29 | 0-01 | 0-1 | 4-9 |
| **రాష్ట్రం** | **సర్వేసంస్థ** | **కాంగ్రెస్** | **బిజెపి** | **పిడిపి** | **ఇతరులు** |
| జమ్ముకాశ్మీర్ | | | | | |
| దైనిక్‌భాస్కర్ | 35-40 | 20-25 | 4-7 | 12-16 | -- |
| ఇండియా టుడే | 40-48 | 27-32 | 6-12 | 6-11 | -- |
| సీ ఓటర్ | | | | | |

# బదలీ

>> రణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని నిర్దేశించింది. మరికొందరు అధికారులకు అటవీ శాఖలో కాకుండా ఇతర ప్రభుత్వ విభాగాల్లో పోస్టింగులిచ్చింది. ఈ మేరకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు.

## వారం - వర్జ్యం

తేది : 06-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ ఉ.7.50,
విశాఖ, రా.12.10
వర్జ్యం ఉ.4.33-6.18,
దు.సా.4.22-5.10
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.15-6.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి సంతోష కరమైన వార్తలు అందుకొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** సంగీత సాహిత్యా విషయాలలో ఆసక్తి చూపుతారు. రుణవత్తిడుల నుండి బయటపడతారు.

**సింహం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. బాంధవ్యాల యత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** పోటీపరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. రాజకీయ, కళారంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. వృత్తివ్యాపారాలు విస్తరిస్తారు.

**వృశ్చికం:** స్థలాలు క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం:** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మీనం :** ఉద్యోగయత్నాలు కలిసి వస్తాయి. రాజకీయ, పారిశ్రామిక, వైద్య రంగాల వారికి యోగదాయకంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

06-10Pg3exHMNWJQE.qxd:06-10Pg3exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1





## అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గామాత

**తిరుపతి,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో జరుగుతున్న దేవీనవరాత్రి ఉత్సవాల్లో శనివారం అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా ఆలయ అర్చకులు అలంకరింపజేశారు. ఉదయం అమ్మవారిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు ,నివేదనలు సమర్పించారు. అనంతరం మందిరంలో అమ్మవారి అన్నపూర్ణాదేవిగా కొలువుదీర్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ దంపతులు ప్రత్యేకంగా భక్తులకు సౌకర్యాలు కల్పించారు. అన్నప్రసాద వితరణ జరిగింది.

## స్కేట్‌గేమ్స్ కాంస్య విజేత ఆర్యాణికి మంత్రి అభినందనలు

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల ఇటలీ లో జరిగిన వరల్డ్ స్కేట్ గేమ్స్ ఇటీ 2024 రోలర్ డెర్బీ విభాగంలో ఇండియా తరుపున ఆడి కాంస్య పతకం సాధించిన బోయిన ఆర్యాణి ను విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఆర్యాణి అభిరుచి తెలుసుకుని ఆ రంగంలో ప్రోత్సహించటమే కాకుండా స్వయంగా కోచింగ్ ఇచ్చిన తండ్రి శివపరమేశ్వరరావు తల్లి నాగస్వర్ణను ప్రత్యేకంగా అభినందించారు. విజయవాడ మధురానగర్ కి చెందిన ఆర్యాణి వరల్డ్‌స్కేట్ గేమ్స్ ఇటలీ 2024 లో కాంస్య పతకం గెలుపొందిన విషయం తెలుసుకుని ఆహ్వానించారు. ఈ చాంపియన్షిప్ లో ఆస్ట్రేలియా ఆమెరికా తో జరిగిన మ్యాచ్‌లో ఉత్తమ ప్లేయర్ గా ఆర్యాణిఅవార్డ్ పొందింది. అలాగే 2019 స్పెయిన్ లో జరిగిన వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన తో సెమీస్ వరకు వెళ్లగలిగింది. తనని అభినందించిన క్రీడ శాఖ మంత్రికి చెబోయిన ఆర్యాణి కృతజ్ఞతలు తెలిపారు.



వరల్డ్ స్కేట్ గేమ్స్ లో కాంస్యం సాధించిన ఆర్యాణి ను అభినందిస్తున్న యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## మురళీకృష్ణుడి అలంకారంలో మలయప్ప

**తిరుమల,అక్టోబర్5 ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలలో కన్నుల పండువగా మొదలైన వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు శనివారం ఉదయం చేతిలో పిల్లనగ్రోవి తలపై నెమలి ఫించంతో మురళీకృష్ణుడిగా మల యప్పస్వామి భక్తులకు అభయమిచ్చాడు. ఉదయం ఐదుతలల బంగారు చిన్నశేషవాహనంపై శ్రీ మలయప్పకనువిందుచేశాడు. చిన్నశేషవాహనం "వాసుకి"గా భావిస్తారు. ఎల్లప్పుడూ శేషునిమీద శయనించే స్వామి మళ్లీ ప్రీతితో రెండవరోజు శేషవాహనంపై దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలందుకుని వాహనమండపం నుండి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు, మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రమణ్యం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



## దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి టి.జి భరత్

### భక్తుల కోసం ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు:మంత్రి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** దుర్గమ్మ ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని మొక్కుకున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కనకదుర్గమ్మను మంత్రి టిజి భరత్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజల కష్టాలు తొలగిపోయి సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన అన్నారు.



దుర్గమ్మ ఆలయం వద్ద మంత్రి టీజీ భరత్

## విజయవాడ విమానాశ్రయంలో శరవేగంగా ఇంటిగ్రేడ్ పనులు:ఎంపి బాలశౌరి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి సంబంధించి నూతనంగా చేపట్టిన ఇంటిగ్రేడ్ పనులు శరవేగంగా సాగుతున్నాయని ఎంపీ బాలశౌరి తెలిపారు. వచ్చే జూన్‌నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శనివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కమిటీ చైర్మన్ హోదాలో ఎంపీ బాలశౌరి వైస్ చైర్మన్ హోదాలో ఎంపీ కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ అంతర్జాతీయ విమాన సర్వీసుల పెంపునకు సంప్రదింపులు జరిపామన్నారు. ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌ను జూన్ నాటికి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు కేశినేని శివనాథ్ తెలిపారు. పనుల్లో మరింత పురోగతి సాధించేలా వారాంతపు రివ్యూలు నిర్వహిస్తామన్నారు.

## రూ.13.45కోట్ల వ్యయంతో ఆధునీకరించిన వకుళమాత వంటశాల

### - భక్తులకు మరింత సౌకర్యంగా అన్నప్రసాదం





**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య లక్షమందికి చేరుకోగా ప్రతిరోజూ అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు 1.20లక్షలమంది వరకు ఉంటున్నారు. భక్తుల అవసరాలను గుర్తించిన టిటిడి అధికారులు తిరుమలలో పాంచజన్యం,వకుళమాత విశ్రాంతి భవనాల్లోని వంటశాలలను 13.45కోట్లరూపాయలు వ్యయంతో ఆధునీకరించారు. ఈ వంట శాలలను శనివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలసి ప్రారంభించారు. ఇక్కడ తయారుచేసే అన్నప్రసాదాలను తిరుమలలో సిఆర్ఒ ,పిఏసి 1,2 రాంభగీచా విశ్రాంతి భవనం వద్దవున్న బస్‌స్టాండ్, ఔటర్‌క్యూలైన్లలో అన్నప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఆధునిక సౌకర్యాలతో ఆహారధాన్యాలు, కూరగాయలు, పాలు, గ్రౌండ్‌ఫ్లోర్‌లో, మొదటి అంతస్థులో ఆహారతయారీ,ఆవిరి ఆధారిత వంట ఎల్‌పిజి ద్వారా నడిచే బాయిలర్లు ,ఒక ఎగ్జాస్ట్ సిస్టమ్ ఏర్పాటుచేశారు. యాత్రికులకు ఆకలి తెలియకుండా అన్నప్రసాదాలు పంపిణీ చేయడానికి వీలవుతుందని సిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఈఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ప్రత్యేక క్యాటరింగ్ అధికారి శాస్త్రి ,తిరుపతి టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ తయారుచేసిన అన్నప్రసాదాల నాణ్యతను సిఎం చంద్రబాబు స్వయంగా రుచిచూశారు.

## అసైన్డ్ భూముల తవ్వకాల జీఓ వెనక్కు తీసుకోండి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎసైన్డ భూముల్లో ఇసుక తవ్వకోవడానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓను వెనక్కి తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదలకిచ్చిన ఎసైన్డ్ భూముల్లో మైనింగ్ తవ్వరాదని, ఆక్వా సాగు చేయకూడదని పేదలు,వారి కుటుంబాల తరతరాలుగా ఆ భూమిని అనుభవించాలని చట్టం చెబుతోందని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిరాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం దళితులు ,పేదలకు వ్యతిరేకమైందని ఇప్పటికే లక్షల ఎకరాల పేదల భూములను పెత్తందార్లు దౌర్జన్యంగా అక్రమంగా అనుభవిస్తున్నారని ఆరోపించారు.

## బిగ్ భారత్ క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరణ

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ రోజు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ చేతుల మీదుగా బిగ్ భారగ్ క్రికెట్ లీగ్‌లోగో పోస్టర్ ను క్రీడా శాఖ మంత్రి ఆవిష్కరించారు. ఈ లీగ్ ద్వారా ప్రభుత్వా కార్పొరేషన్ పరిధికి సంబంధించి మొత్తం 100 జట్టులు పాల్గొంటున్నాయని ఫౌండర్ చారుణ్యక సాయి తెలిపారు. ఈ టోర్నమెంట్ పూర్తిగా ఐపిఎస్ తరహాలో జరుగుతాయని మ్యాచ్ లనుడిసెంబర్ నెలలో విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని సెక్టార్‌వాళ్లు ఈ లీగ్ లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చరుణ్య సాయి భరణి, జశ్వంత్ చైతన్య మనీష్, సూరజ్ రోహిత్ ఉన్నారు.




భారత్ క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## ఎఆర్ డెయిరీ ఎండి ముందస్తు బెయిలు పిటిషన్ 17కు వాయిదా

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏఆర్ డెయిరీ ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఎండీ ఆర్ . రాజశేఖరన్ హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్‌పై విచారణ ఈ నెల 17 కు వాయిదా పడింది. శ్రీవారి లడ్డూ తయారీకి జంతువుల కొవ్వుతో కల్తీ చేసిన నెయ్యి సరఫరా చేశారన్న ఆరోపణలతో తనపై తిరుపతి తూర్పు ఠాణాలో సెప్టెంబరు 25న నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరుచేయాలని రాజశేఖరన్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఈ కేసువిచారణలో పిటిషనర్ తరపు న్యాయవాది స్పందిస్తూ లడ్డూ విషయమై సుప్రీంకోర్టులో చోటుచేసుకున్న పరిణామం నేపథ్యంలో తమ పిటిషన్‌ను ఈ నెల 17కువాయిదా వేయాలని కోరారు. అం దుకు అంగీకరించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్ విచారణ వాయిదా వేశారు.

## ఆస్పత్రుల్లో సహాయకులకు నైపుణ్య శిక్షణ

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్పత్రుల్లో రోగుల పడకల వద్ద సహాయకులుగా పని చేసేవారికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ శ్రీసత్యసాయి సేవా ట్రస్టుతో ఒప్పందం కుదుర్చుకుంది. తాడేపల్లిలోని నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఈ ఒప్పందం జరిగింది. దీనిప్రకారం పదో తరగతి ఉత్తీర్ణులు, ఇంటర్మీడియట్ అండర్ గ్రాడ్యుయేట్ చదువు మధ్యలో నిలిపివేసిన వారు నిరుద్యోగ యువతకు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. ఆన్ జాబ్ శిక్షణతో కలిపి మొత్తం ఐదు నెలలు ఈ కోర్సు ఉంటుంది. శిక్షణ పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా ట్రస్ట్ ట్రస్టీ జి. సాయి విశ్వనాథం, ఏపీఎస్ఎస్‌డీసీ ఈడీ దినేష్‌కుమార్ నర్సింగ్ నైపుణ్యాభివృద్ధి అధికారి రేహానాఖాన్ పాల్గొన్నారు.

## దశాబ్దం తరువాత తిరుమలలో అన్నమయ్య పదకోకిల కుహూరావం

**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి** "అదివో అల్లదివో" అంటూ తిరుమలకొండపై నాలుగు దశాబ్దాలకుపైగా మారుమోగిన శోభారాజు అద్భుతగాత్రంలో భాగంగా తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అన్నమయ్య పదకోకిల కుహూరావం నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం 5.30గంటల నుండి 7.30గంటల వరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని శోభారాజు బృందం సమర్పిస్తున్నారు. నవతరం కూడా ఈ సంకీర్తనలు పాడాలన్న సంకల్పంతో తమ శిష్యులైన యువగాయనీగాయకులతో తమ వారసత్వ కైంకర్యాన్ని స్వామివారికి సమర్పించనున్నారు. తిరుమలలో ప్రతినెలా రెండవశనివారం కూడా ఆమె నాదనీరాజనం వేదికపై స్వామివారిని తలుస్తూ భక్తలోకాన్ని భక్తితో మమేకం చేస్తూ "కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు వాడు,చాలదా హరినామ సౌఖ్యామృతం.. గోవిందాశ్రిత తదితర అన్నమయ్య సంకీర్తనలను తన పదకవితతో ఆలపిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ప్రేమికులు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** గొల్లప్రోలు పట్టణ శివారు 216 జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రేమికులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు పరిశీలిస్తే.. తొండంగి మండలం పెరుమాళ్ళపురం గ్రామానికి చెందిన కుక్కా శివ శ్రీను (20) మన్యం జిల్లా పాలకొండకు చెందిన జి.పద్మావతి(18) గడిచిన కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. పద్మావతి తాళ్ళరేవు మండలం కోరంగిలో ఒక కళాశాలలో బీ ఫార్మసీ చదువుతుంది. దసరా సెలవులు కావడంతో తన స్నేహితురాలను కలుసుకునేందుకు శివ శ్రీను పయనమయ్యాడు. మోటార్ సైకిల్ కొనేందుకు రాజమండ్రి వెళుతున్నానని ఇంటి వద్ద తల్లి దండ్రులకు చెప్పిన శ్రీను కోరంగి వెళ్లి ప్రియురాలుతో మాట్లాడిన అనంతరం ఆమెను స్వగ్రామానికి స్కూటీపై తీసుకుని వెళుతూ గొల్ల ప్రోలులో ప్రమాద బారిన పడి ఇద్ద రూ మృతి చెందారు. స్థానిక చందుర్తి జంక్షన్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న ఐచర్ వ్యాన్‌ను శివ శ్రీను స్కూటీతో అతివేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. స్కూటీ వేగంగా వ్యాన్‌ను ఢీకొట్టి వ్యాన్ క్రిందకి దూసుకుపోయింది. ఈ ప్రమాద ఘటనలో యువతి, యువకులు ఇరువురికి తలపై తీవ్ర గాయాలయ్యాయి. కాగా ప్రమాదంలో పద్మావతి అక్కడికక్కడే మృతి చెందగా, కొన ఊపిరితో ఉన్న శివ శ్రీనును 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. ఘటనా స్థలాన్ని పిఠాపురం సిఐ శ్రీనివాస్ పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెల్సుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## పత్తికి రికార్డు స్థాయిలో రేటు

### క్వింటాల్ రూ.7,600 పైనే పలుకుతున్న ధర

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తికి రికార్డు స్థాయిలో రేటు పలుకుతోంది. ఇప్పుడిప్పుడే మార్కెట్లకు పత్తి రావడంతో వాటికి మంచి ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. వివిధ మార్కెట్లలో పత్తి అమ్ముకునేందుకు రైతులు తరలి వస్తుండటంతో వీటి కొనుగోళ్లు కూడా ఊపందుకుంటున్నాయి.

## తిరుమలలో మాధవనిలయం అన్నప్రసాదంపై దుష్ప్రచారం

### - భక్తునికి వడ్డించిన పెరుగన్నంలో జెర్రి అవాస్తవం

**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రుచిగా,శుచిగా భక్తులకు అన్నప్రసాదం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించిన కొన్నిగంటల్లోనే మాధవనిలయంలోని మినీఅన్నప్రసాదం కేంద్రంలో భక్తుడికి వడ్డించిన భోజనంలోని పెరుగున్నంలో చనిపోయిన జెర్రీ కనిపించడం దుష్ప్రచారమని టిటిడి తెలిపింది. పెరుగన్నంలో కలిపినా జెర్రి అలాగే చెక్కుచెదరకుండా ఉండటం నమ్మశక్యం లేదని వివరణ ఇచ్చింది. అయితే ఆ భక్తుడు పెరుగున్నంలో విషపురుగు జెర్రి ఉందని చెప్పడం వెనుక కుట్ర దాగి ఉందని తెలిపింది.



# తెలంగాణ రైతులను మోసం చేసిన కాంగ్రెస్

## ప్రధాని నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5:** తెలంగాణ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శలు గుప్పించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, తీరా అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని పూర్తి చేయలేదని ఆరోపించారు. రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ఇప్పటికీ తెలంగాణలో రైతులు అక్కడి సర్కార్‌ను నిలదీస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని అబద్ధపు హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అని కామెంట్ చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గుర్తుపెట్టకోవాలని,రైతుల పక్షపాతి ఎన్డీయే ప్రభుత్వమేనని చెప్పారు. మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ అధికారంలో ఉన్నప్పుడు రైతు ప్రయోజనాలకు సంబంధించిన ఎన్నో పనులను నిలిపివేసిందని,కేంద్రం నుంచి రైతుల కోసం ఎన్నో నిధులు విడుదల చేస్తే వాటిని దారి మళ్లించి జేబులో వేసుకున్నారని ఆరోపణలు గుప్పించారు. ఆ తర్వాత షిండే సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక అన్నదాతలకు ప్రయోజనాలు చేకూర్చే పనులు పరుగులు పెట్టాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు డెడ్‌లైన్ లోపే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీని ప్రకటించింది. మూడు విడతలుగా రుణమాఫీ చేసింది. ఇందుకోసం సుమారు రూ.18వేల కోట్లను విడుదల చేసింది. ప్రభుత్వం చెబుతున్నట్లుగా రైతులందరికీ రుణమాఫీ కాలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలుచోట్ల రైతులు కూడా రోడెక్కి తమకు రుణమాఫీ కాలేదని ఆవేదన చెందారు. రాష్ట్రంలోని అర్హులైన రైతుందరికీ రుణమాఫీ జరిగిందని సిఎం రేవంత్‌రెడ్డి చెబుతుండగా... కొందరికి జరగలేదని వాదనను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంగీకరించారు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e"-Procurement Tender Notice

VMRDA, Visakhapatnam invites the following tenders on "e" Procurement Platform for 3 No of works with a total ECV of **Rs.58.41 Lakhs** with last dates varies from **08.10.2024 & 19.10.2024.** For further details login to **www.apeprocurement.gov.in**

Sd/- METROPOLITAN COMMISSIONER, VMRDA

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
Tele No.0891-2957045, E mail : ro2.drtvpatnam@gmail.com

ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన
(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 52(2) చూడుము)
ఓ.ఎ.నెం.65/2013 లోని ఆర్.పి.నెం.162/2014

1. **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, సిరిపురం, విశాఖపట్నం మరియు మెస్సర్స్ ధనుంజయ టగ్ & బోట్స్ మరియు ఇతరులు** మధ్యనున్న ఓ.ఎ.నెం.**65/2013**నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క 19(22) విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ వారిచే రికవరీ సర్టిఫికేట్ **తేది.28.10.2014** జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం పంపటమైనది.
2. రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన **రూ.2,72,79,530.21** పై (అక్షరాల రెండు కోట్ల డెబ్బై రెండు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరాలు ఈ క్రింది సర్టిఫికెట్ డెబ్‌టార్స్ (ఋణగ్రహీతలు) నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.162/2014** నందలి తీర్మాణములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

**సిడి -1 : మెస్సర్స్ ధనుంజయ టగ్ & బోట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : పొన్నాడ సత్యనారాయణ,** నివాసం : డి.నెం.47-3-140/ఎ, పినపాతువారి వీధి, ఏటిమోగ, కాకినాడ - 533002.
**సిడి -2 : పొన్నాడ సత్యనారాయణ,** తండ్రి : శ్రీ ఖండేశ్వర స్వామి, నివాసం : డి.నెం.47-3-140/ఎ, పినపాతువారి వీధి, ఏటిమోగ, కాకినాడ - 533002.
**సిడి -3: శ్రీ మల్లాడి ఏడుకొండలు,** తండ్రి : శ్రీ జగన్నాథం, నివాసం : డి.నెం.47-2-79, రామాలయం వీధి, ఏటిమోగ, కాకినాడ.
**సిడి -4: శ్రీమతి పొన్నాడ వినయ కుమారి,** భర్త : శ్రీ సత్యనారాయణ, నివాసం : డి.నెం.47-3-140/ఎ, పినపాతువారి వీధి, ఏటిమోగ, కాకినాడ - 533002.
**సిడి -5: శ్రీమతి మల్లాడి వీర వేణి,** భర్త : శ్రీ ఏడు కొండలు, నివాసం : డి.నెం.47-2-79, రామాలయం వీధి, ఏటిమోగ, కాకినాడ. వేరొక చిరునామా: TAPP చర్చ్ ఎదురు వీధి, సాంబమూర్తి నగర్, డైరీ ఫార్మ్, కాకినాడ.
**సిడి -6: శ్రీమతి బోరా అప్పాయమ్మ,** భర్త : లేటు సూరి, నివాసం : డి.నెం.52-13-12, పాత రేసువానిపాలెం, ఇండోర్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం. (మరణించినారు).
**సిడి -7: శ్రీమతి బోరా ఆదిలక్ష్మి,** తల్లి : లేటు శ్రీమతి బోరా అప్పాయమ్మ, నివాసం : డి.నెం.52-13-12, పాత రేసువానిపాలెం, ఇండోర్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం.
**సిడి -8: శ్రీమతి చల్లా బంగారమ్మ,** తల్లి : లేటు శ్రీమతి బోరా అప్పాయమ్మ, భర్త : చల్లా రాంబాబు, నివాసం : ఇ.నెం.10-162, మెహర్‌నగర్, పాత గాజువాక, విశాఖపట్నం (వేరొక నివాస చిరునామా) డి.నెం.52-13-12, పాత రేసువానిపాలెం, ఇండోర్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం.

3. **తేది.31-08-2024 (తేది.31-08-2024 వరకు వడ్డీ లెక్కించబడినది) నాటికి రూ.9,66,68,357.34 పై.** + తదుపరి వడ్డీ కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు నుండి రికవరీ ప్రొసీడింగ్స్ కొరకు మినహాయించి సంతృప్తి భాగంలో ప్రకారం చెల్లించవలసియున్నది.
4. సర్టిఫికెట్ డెటార్స్ యొక్క షెడ్యూల్డ్ ఆస్తులు క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్: **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించటమైనది. **ఇ-వేలం తేదీ, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరు తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించటమైనది.**

**బిడ్లు దాఖలుకు ఆఖరు తేది : 11.11.2024 (సా॥4.00 గం॥ల వరకు) ఇ-వేలం తేది : 13.11.2024**

| షెడ్యూలు & ఐటమ్ నెం. | ఆస్తి విస్తీర్ణం | రిజర్వు ధర (రూ.) | బయానా (రూ.) | బిడ్డుపెంచవలసిన మొత్తం రూ. | వేలం సమయం |
|---|---|---|---|---|---|
| డి-షెడ్యూలు లోని ఐటమ్ నెం.1 | 162 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాస ఖాళీ స్థలం Location Co-Ordinates: 16.972067, 82.194335 | 14,58,000/- | 1,45,800/- | 10,000/- | ఉ॥11.00 గం॥ల నుండి మ॥12.00 గం॥ల వరకు |
| డి-షెడ్యూలు లోని ఐటమ్ నెం.2 | 208 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాస ఖాళీ స్థలం Location Co-Ordinates: 16.971994, 82.194450 | 18,72,000/- | 1,87,200/- | 10,000/- | |

**వేలం యొక్క సమయం:** వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్‌వేసినట్లయితే ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును.
5. సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ **https://www.bankeauctions,com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీసు ప్రొవైడర్ వివరములు: **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వారు: శ్రీ ధరణి కృష్ణ, సంప్రదించవలసిన నెం. 9948182222, E-Mail id: andhra@c1india.com.**
6. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగా తెలియజేయడమైనది మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ మొదలగు వాటి కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించవలసిందిగా సలహానీయడమైనది.
7. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ.ఎమ్.డి సొమ్మును **ఆర్.టి.జి.యస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అకౌంట్ నెం.31313605026, అకౌంట్ పేరు: SARB కలెక్షన్ అకౌంట్, బ్యాంక్ & బ్రాంచ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB విశాఖపట్నం, IFSC Code: SBIN0006846**నకు జమ చేయవలెను మరియు బిడ్ ఫారంలను పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరుతేదీ లోపల ఆన్‌లైన్‌లో సమర్పించవలెను మరియు పూర్తిచేసిన స్వీయ ధృవీకరించబడిన కాపీలు, బిడ్ ఫారమ్లను పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్ మరియు ఇ.ఎమ్.డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకం దారునకు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా **తేది.12.11.2024 సా॥4.00 గం॥లలోపు** అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు వేలం పూర్తి నియమ నిబంధనలు, విచారణలు, మార్గదర్శకత్వం, షెడ్యూలు ఆస్తి తనిఖీ, దస్తావేజులు మరియు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్స్ పరిశీలించుటకు, షెడ్యూల్ ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ వై. శ్రీకాంత్, చీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8099444378, ల్యాండ్ లైన్ నెం.0891-2739126) & శ్రీ బందారు సూర్యారావు (మొబైల్ నెం. 9666909050)**, బ్రాంచి ఈ-మెయిల్ ఐడి: **sbi.10077@sbi.co.in** వారిని సంప్రదించవలెను. **దిగువ సంతకందారు సఫలీకృత బిడ్డరు పేరున అమ్మకం నిర్ధారణ చేసిన తరువాత సదరు విజేత అయిన బిడ్డరుకు బ్యాంకు యొక్క బ్రాంచ్ హెడ్ ఆస్తిని మరియు దానికి సంబంధించిన టైటిల్ డీడ్ డాక్యుమెంట్స్‌ను అందజేస్తారు.**

**ఆస్తి యొక్క వివరములు: షెడ్యూలు- డి**

**(4వ ప్రతివాదికి చెందిన ఆస్తులు): ఐటమ్ నెం.1 : డాక్యుమెంట్ నెం.5415/2007 ప్రకారం 4వ ప్రతివాది శ్రీమతి పి. వినయకుమారి గారి పేరున గల ఆస్తి :** ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రార్, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామ పంచాయితీ వద్ద పంచాయితీ ఎల్‌పి నెం.11/1985, పట్టా నెం.758, సర్వే నెం.58 లోని ప్లాట్ నెం.1తో 162 చ॥గ॥లు లేదా 136.08 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం.2 (52 అ॥లు), **పడమర** : పుంత దారి (52 అ॥లు), **ఉత్తరం** : 20 అ॥ల వెడల్పు రోడ్డు (29 అ॥లు), **దక్షిణం** : ఇతరులకు చెందిన ఖాళీ స్థలం (27 అ॥లు).
**ఐటమ్ నెం.2: డాక్యుమెంట్ నెం.5414/2007 ప్రకారం 4వ ప్రతివాది శ్రీమతి పి. వినయకుమారి గారి పేరున గల ఆస్తి :** ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రార్, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామ పంచాయితీ వద్ద పంచాయితీ ఎల్‌పి నెం.11/1985, పట్టా నెం.758, సర్వే నెం.58 లోని ప్లాట్ నెం.3తో 208 చ॥గ॥లు లేదా 174.72 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.4 (52 అ॥లు), **పడమర** : ప్లాట్ నెం.2 (52 అ॥లు), **ఉత్తరం** : 20 అ॥ల వెడల్పు రోడ్డు (36 అ॥లు), **దక్షిణం:** ఇతరులకు చెందిన ఖాళీ స్థలం (36 అ॥లు).

**(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 30వ రోజు సెప్టెంబరు, 2024న జారీచేయబడినది)**

సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్-II, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

6-10pg4:6-10pg4.qxd 10/5/2024 4:42 PM Page 1



మూసీనది కృష్ణానది ఉప నది. హైదరాబాద్ నగరం మధ్య నుంచి ప్రవహిస్తూ పాత, కొత్త నగరాలను వేరుచేస్తూ ప్రవాహం సాగిస్తుంది. మూసీని ముచుకుండా అని పిలేచేవారు. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలకు ఎంతగానో ఉపయోగపడింది. మూసీ వికారాబాద్ జిల్లా అనంత గిరికొండల్లో పుట్టి నుంచి ప్రారంభమైనల్గొండ జిల్లా వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఇది రెండు ఉపనదులుగా విడిపోయి మూసీ, ఈసాలుగా నగరంవైపు వరద ఉధృతి పయనిస్తుంది. మూసీపై ఏడు వంతెనలను గతంలో నిర్మించారు. వాటిలో పురానాపూల్, హైకోర్టు సమీపంలో నయాపూల్, డబీల్‌పురా, చాదర్ ఘాట్, అంబర్‌పేట, నాగోల్, ఉప్పల్ కలాన్ వద్ద ఉన్నాయి. 1908 సంవత్సరం సెప్టెంబరు 28మంగళవారం రోజున నగరం మునిగిపోయింది. అఫ్జల్‌గంజ్ వద్ద నీటి మట్టం 11 అడుగులకు చేరింది. మరికొన్ని ప్రాంతాలలో అంతకంటే ఎక్కువ చేరాయి. జనజీవనం స్తంభించింది. అప్పుడు వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకుని అప్పటి నిజాం నవాబు నగరాభివృద్ధి ప్రణాళికలు తయారు చేసేందుకు సాంకేతిక నిపుణడు మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు బాధ్యతలు అప్పగించారు. అప్పుడు ఆయన మూసీ, ఈసిల వరద ఉధృతి ఆపడానికి గండిపేట వద్ద మూసీనదిపై (ఉస్మాన్ సాగర్), ఈసా నదిపై(హిమాయత్‌సాగర్)వద్ద రిజర్వాయర్లను నిర్మించాలనిప్రతిపాదించారు. ఆ ప్రకారమే రిజర్వాయర్లను నిర్మించారు. దీని కారణంగానే నగరానికి వరదలు రాకుండా ఈ రెండురిజర్వాయర్లు ఆపగలిగాయి. అప్పట్లో నిర్మించిన నాలాలు ఇప్పుడు ఆక్రమణలుగురయ్యాయి. వర్షాలు వచ్చినప్పుడు వరదనీరుతో మూసీ ముందుకు వెళ్ల లేక బస్తీలను ముంచెత్తుతుంది. ఒకప్పుడు తాగునీరు, సాగునీరు అందించిన మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారింది. మూసీనది కారణంగా కృష్ణనది సైతం కలుషితం అవుతుందని గత కొంత కాలం ఫిర్యాదులతో పాటు పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

# మూసీపై మురికి రాజకీయాలు

**తిరుమలరావు**

ప్రకృతిసిద్ధమైన నదులు, చెరువులను భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మానవ మనుగడకు ముప్పు తప్పదు. హైదరాబాద్ నగరానికి లేక్ సిటీ అనే పేరుంది. కానీ ఈ లేక్‌సిటీలో చెరువులు కనుమరుగు అయ్యాయి. వేలాది చెరువులు కబ్జాల పాలయ్యాయి. ఒకప్పుడు నగరానికి మంచినీటిని అందించిన మూసీనది ఇప్పుడు మురికికూపంగా మారింది. చెరువులను, మూసీనదిని కాపాడుకుంటేనే రానున్న రోజుల్లో హైదరాబాద్ నగరంతో పాటు చుట్టూ జిల్లాలకు మంచినీటి సమస్య, సాగుకు నీటి సమస్యలు ఉండవు. మూసీ ప్రక్షాళన అంశం తెరపైకి రాగానే అధికార వర్సెస్ ప్రతిపక్షం అన్న విధంగా రాజకీయాలకు అవకాశంగా మారుతుంది. ప్రతిసారి మూసీ ప్రక్షాళన అంశం రాజకీయ నాయకులకు అవకాశంగా మారి, మూసీపై మురికి రాజకీయాలు చేస్తున్నారు. కృష్ణానది బేసిన్ వైశాల్యంలో 4.35 శాతం ఉన్న మూసీనది ఇప్పుడు కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతుంది. తాగునీరు, సాగునీటికి ఉపయోగపడిన మూసీ ఇప్పుడు మురికిమయంగా మారింది. మూసీనదిని ప్రక్షాళన చేస్తామంటూ గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించగా, ప్రస్తుత ప్రభుత్వం మూసీమాస్టర్ ప్లాన్ అమలు చేస్తాంటుంది. ఈ క్రమంలో మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఓట్లకోసం రాజకీయాలు మొదలయ్యాయి. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని మూసీ ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలను ఒప్పించి, వారికి ఇబ్బందులు రాకుండా పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మూసీనది ప్రక్షాళన ఎంత ముఖ్యమో, మూసీనదిపై ఉన్న ప్రజల జీవనాధారం కూడా అంతే ముఖ్యంగాప్రభుత్వం గుర్తించాల్సి ఉంది. అయితే మూసీ ప్రక్షాళన చేస్తామంటూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసింది. తెలంగాణ సర్వే, బౌండరీస్ చట్టం 1923 ప్రకారం 55 కిలో మీటర్ల మేర సర్వే చేపట్టారు. మూడు జిల్లాలు, 14 మండలాలు, 47 గ్రామాలలో సర్వే చేశారు. అంతేకాకుండా జి.ఓ.నెంబరు7, 05.01.2016 ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ/ నగరపంచాయతీ/ హెచ్‌ఎండిఎ/హుడా పరిధిలో 50మీటర్ల బౌండరీ పరిధిని నిర్ణయించారు. అంతే కాకుండా 14 బ్రిడ్జిలను నిర్మించాలని నిర్ణయించి, శంకుస్థాపనలు సైతం చేశారు. 2017 సంవత్సరంలో ఏర్పాటు చేసిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కు అన్న విధంగా పనిచేస్తుంది. అంతేకాకుండా మూసీ కార్పొరేషన్



పేరుతో రుణాలను సైతం తీసుకున్నారు. మూసీ ప్రక్షాళన అంత సులువు కాదు. మూసీనది వెంబడి వేలాది నిర్మాణాలు ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మూసీపరివాహక ప్రాంత ప్రజలను ఖాళీ చేయించే దిశగా చర్యలు ప్రారంభించింది. ఈక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ఆందోళనకు దిగడంతోపాటు మాటలు తూటాల్లో పేలుస్తున్నారు. పేదవారిని ఖాళీ చేయించవద్దని, వారికి ముందుస్తుగా నోటీసులు ఇవ్వాలని సూచిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం మాత్రం మూసీపరివాక ప్రాంత ప్రజల విషయంలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని, పేదలకు డబ్బులు బెడ్ రూం ఇండ్లను ఇస్తున్నామని, అంతేకాకుండా ఆర్థికంగా ఆదుకుంటామని పేర్కొంటుంది. ప్రతిపక్ష నేతలు వ్యవహరిస్తున్న తీరుపై కూడా కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రివర్‌బెడ్ పరిధిలో 1595 నిర్మాణాల్లో 1333కి మార్కింగ్ చేపట్టారు. నిరసనలు, ఆందోళన నేపథ్యంలో 262 ఆపేశారు. మొత్తం 824 నివాసాలకు 149 నివాసాలను కూల్చేశారు. మరోవైపు ఖాళీ చేయాలంటూ అక్కడ ఉన్నవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని రెవెన్యూ అధికారులు కౌన్సిలింగ్ ప్రక్రియను సైతం చేపడుతున్నారు. మూసీపరివాహక ప్రాంతం కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నేతల మధ్య రాజకీయాలకు అడ్డాగామార్చుకుంటున్నాయి. ప్రభుత్వం ప్రతిపా దించిన 55 కిలోమీటర్ల మేర వేల కుటుంబాలు జీవనాధారం సాగిస్తు న్నాయి. అయితే వీరందరికి పున రావాసం కల్పించడంతో పాటువారికి అక్కడ ఉన్న స్థలసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. మూసీవెంట పేద, మధ్య తరగతి ప్రజలు జీవనం సాగిస్తూ, అక్కడే జీననోపాధి పొందుతుంటే పేదల రూపంలో పెద్దవారు ఆక్రమణలు చేసుకుని వ్యాపారాలు చేస్తున్నారు. ఈక్రమంలో మూసీ ప్రక్షాళన అంశం తెరపైకి వచ్చిన ప్రతిసారి పేదల పేరుతో రాజకీయాలు చేయడం సాధారణంగా మారిపోయింది. 2022లో 8480 నిర్మాణాలు రివర్‌బెడ్, బఫర్ జోన్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటి సంఖ్య ఇప్పుడు 10 నుంచి 12వేల వరకు చేరింది. మూసీనది ప్రక్షాళనకు సంబంధించి దాదాపు 10 నుంచి 12 సమీక్షలు నిర్వహించడంతో పాటు మూసీపై ప్రాజెక్టులకు శంకుస్థాపనలు అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది. కానీ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని చూస్తుంది. ఈ క్రమంలో మూసీని రాజకీయ అవసరాలకు వాడుకోవాలని చూస్తున్నారే తప్ప ప్రాజెక్టును వేగవంతం చేయడం లేదు. లండన్ నగరంలో థేమ్స్ తరహాలో తీర్చిదిద్దుతామని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నది. మూసీని సుందరీకరించి, నదిపొడవునా వాణిజ్య, వినోద కారిడార్లను ఏర్పాటుచేసి పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతామని అంటున్నారు. రూ.1.50లక్షల కోట్ల అంచనా వ్యయంతో మూసీ ప్రాజెక్టును 36 నెలల్లో పూర్తిచేస్తామని ప్రభుత్వం పేర్కొంటుంది. మూసి ప్రక్షాళన, సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం అగ్రిగేట్ మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తుంది. ఈ మాస్టర్ ప్లాన్‌లో నది మొత్తం విస్తీర్ణం, దాని పరిసర ప్రభావ ప్రాంతాలను పరిగణలోకి తీసుకోనున్నారు. ఉస్మాన్ సాగర్(గండిపేట)జలాశయం దిగువభాగం నుంచి మొదలై నగరానికి తూర్పుదిక్కున ఉన్న గౌరెల్లి సమీపంలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు సరిహద్దు వరకు, అదేవిధంగా హిమాయత్ సాగర్ దిగువప్రాంతం నుంచి బాపూ ఘాట్ వరకుమొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీని అభివృద్ధి చేయనున్నారు. మూసీ, ఈసి నదుల సంగ మం వరకు కలిపి 55 కిలోమీటర్ల మేర ఉన్న నదీపరివాహక ప్రాంతానికి సంబంధించి అగ్రిగేట్ మాస్టన్ రూపొందించనున్నారు. దీనికోసం రూ.1.50 లక్షల కోట్లఖర్చును ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు. మూసీ ప్లాన్‌లో 5 అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. బ్లూ మాస్టర్‌ప్లాన్, మార్కెట్ ఫెసిబిలిటీ స్టడీ, ల్యాండ్ యూజ్ మాస్టర్‌ప్లాన్, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫైనాన్సియల్‌లున్నాయి. వీటన్నింటిలో బ్లూమాస్టర్ ప్లాన్ కీలకమైంది. ఎందుకంటే నీటి వనరుల వినియోగానికి సమగ్ర నిర్వహణ, నీటి నాణ్యత నిర్వహణ, పర్యావరణ వ్యవస్థ సంరక్షణ, వరద నియంత్ర, ఉపశమనం, దీర్ఘకాలిక పర్యవేక్షణలున్నాయి. అదేవిధంగా రవాణా ఆధారిత అభివృద్ధి అంశం ఉన్నాయి. వీటిన్నటిపై ప్రత్యేక డిజైన్‌లను ప్రభుత్వం రూపొందిస్తుంది. ప్రధానంగా మూసీలోకి 1800 మిలియన్‌లమురుగు నీరు కలుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో కేవలం 700 మిలియన్‌ల నీటిని మాత్రమే శుద్ధి చేస్తున్నారు. మరో 1100 నీటిని శుద్ధి చేసేందుకు 38 ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. దీనికోసం రూ.3820 కోట్లు ఖర్చుచేస్తున్నారు. నగరానికి మంచినీటిని అందించిమూసీ నదిప్రక్షాళన విషయంలో మురికిరాజకీయాలు కాకుండామూసీ నది నీరు అందరూ మరోసారి తాగునీరు, సాగునీటిగా ఉపయోగించే వరకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనాఉంది. •

జమ్ము- కాశ్మీర్

నిత్యం బాంబు పేలుళ్లతో దద్దరిల్లే ప్రాంతాలలో ఎన్నికలు నిర్వహించడమంటే ఎన్నో సవాళ్లను ఎదుర్కోవడమే. వాటన్నిటిని పరిష్కరిస్తూ జమ్ము-కాశ్మీర్‌లో 'సంతృప్తికరం'గా పోలింగ్ జరిపించారంటే వ్యూహకర్తలను ముఖ్యంగా ఎన్నికల కమిషన్‌ను ఎంతైనా అభినందించవలసిందే. సెప్టెంబర్ 18,25 అక్టోబర్ 1న మూడు విడతలుగా జరిగిన ఈ ఎన్నికలు దేశంలో ప్రజాస్వామ్యం ఎటువంటి పక్వదశకు వచ్చాయో నిరూపించాయి. ఉగ్రవాద సంస్థలు ఎన్ని హెచ్చరికలు చేసినా, వాటికి వత్తాసునిచ్చే కొన్ని రాజకీయ పార్టీలు ఎన్ని అవరోధాలు కల్పించాలని చూసినా ఎన్నికలు ఏవో కొన్ని చెదురుమదురు ఘటనలు మినహా దాదాపు ప్రశాంతంగానే సాగిపోయాయి. పది సంవత్సరాల తర్వాత జరిగిన ఎన్నికలు కావడంతో దేశమంతా ఎంతో ఉత్కంఠను కలిగించాయి. ఐదేళ్లక్రితం ప్రత్యేక ప్రతిపత్తిని, రాష్ట్ర హోదాను కోల్పోయి దేశంలో అతిపిన్న వయసుగల కేంద్రపాలిత ప్రాంతంగా అవతరించినచోట, సుప్రీంకోర్టు విధించిన గడువు మేరకు ఈ ఎన్నికలు జరిగాయి. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ కొన్ని స్థానిక పొత్తులు కుదుర్చుకొని బరిలోకి దిగడంతో ఒకదానికొకటి గట్టిగానే ఢీకొన్నాయి. బిజెపి నుంచి ప్రధాని మోడీ, అమిత్‌షా, ఆ పార్టీకి చెందిన మరికొందరు 'స్టార్' నాయకులు కాలికి బలపం కట్టుకొని జమ్ము-కాశ్మీర్‌లో విస్తృతంగా ప్రచారం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ నుంచి ఖర్గే, రాహుల్, ప్రియాంక ఇంకా మరికొందరు నాయకులు హోరాహోరీగా ప్రచారకార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్లలో మార్పులపై ఆయా పార్టీలలో కొంత అసంతృప్తి ఉన్నా, ఎన్నికల సమయంలో అది కనిపించకుండా నడుం బిగించాయి. అబ్దుల్లాలు కాంగ్రెస్‌తో జతకట్టి రంగంలోకి దిగారు. నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి తమతమ దారుల్లో విశ్వరూపం చూపించాయి. మొత్తం90 స్థానాలకు జరిగిన ఈ ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ తమతమ అంచనాలతో గెలుపుపై ధీమాతోఉన్నాయి. మొత్తం మూడు విడతల్లో సగటున 63.45 శాతంఓట్లు పోల్ అయినట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రకటించడాన్ని చూస్తే ప్రజలు భారీగానే ఓటింగ్‌లో పాల్గొన్న విషయం స్పష్టమవుతుంది.

# కొత్త దిశ వైపు!

**ఎ.వి.వి ప్రసాద్**

ఇది ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల కంటే ఎక్కువ కావడం ఒక విశేషమైతే, వృద్ధులు ఎక్కువ శాతం ఓటుహక్కు వినియోగించుకోవడంమరో విశేషం. 370వ అధికరణం రద్దయ్యాక జరిగిన ఎన్నికలు కావడంతో శరణార్థుల ప్రభావం ఎలా ఉంటుందోననే అనే అనుమానాలు తొలుత వినిపించినా, పోలింగ్ సరళినిబట్టి వారుకూడా భారీ సంఖ్యలోనే ఓటు హక్కు వినియోగించుకొన్నట్లు స్పష్టమవుతుంది. పశ్చిమ పాకిస్థాన్ శరణార్థులతో పాటు ఈసారి వాల్మీకి సమాజ్, గుర్ఖా తెగలవారు కూడా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొన్నట్లు ఇసి చెబుతోంది.



ఓటర్లు

2014 నాటికి బిజెపి హవా ఈ ఎన్నికల్లో కనిపించలేదనే అభిప్రాయమే ఎక్కువగా వినిపిస్తోంది. అయితే అది కాంగ్రెస్‌కు అనుకూలించే పరిస్థితి కూడా కనిపించడం లేదు. 370వ అధికరణం రద్దుచేయకపోతే రాష్ట్రంమరిన్ని చీకట్లలోకి వెళ్లిపోయి ఉండేదని బిజెపి అంటుంటే, రాష్ట్ర ప్రతిపత్తిని తొలగించి కాశ్మీరీ ప్రజలను బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. తాము అధికారంలోకి వస్తే కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని వెంటనే పునరుద్ధరిస్తామంటూ వాగ్దానం చేసింది. అయితే బిజెపి, కాంగ్రెస్ చేసే వాగ్దానాల కంటె తమ భవిష్యత్‌కు అవసరమైన అంశాలేమిటో కాశ్మీరీలు చాలా భిన్నంగా ఆలోచిస్తున్నారనే అభిప్రాయం కూడా వినబడుతోంది. కాశ్మీర్‌లోయ కంటె జమ్ము ప్రాంతానికి ఎక్కువ ప్రాతినిధ్యం లభించేలా నియోజకవర్గాల పునర్విభజన చేశారనే అసంతృప్తి అక్కడి పార్టీల్లోను, ప్రజల్లోను కూడా వ్యక్తమవుతోంది. అలాగేముస్లిం మెజారిటీ రాష్ట్రాన్ని ఒక మునిసిపాలిటీ కంటె తక్కువ అధికారాలుండే శాసనసభ స్థాయికి కుదించి వేశారనే అసంతృప్తి కూడా ప్రజలలో అధికంగానే ఉంది. కానీ ప్రజలలో ఉన్న ఈ అసంతృప్తి తాత్కాలికమనీ, జె కె ప్రయోజనాల కోసం కేంద్రం తలపెట్టిన సంక్షేమ కార్యక్రమాల ప్రభావం ఎన్నికలలో తప్పక కనిపిస్తుందనీకేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంటున్నారు. ప్రధాని మోడీ అయితే తమకు మూడింట రెండువంతుల మెజారిటీ ఖాయమనే ధీమాతో కనిపిస్తున్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా తొలుత ఈ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయనని చెప్పి తర్వాత రెండుస్థానాల నుండి బరిలోకి దిగారు. మాజీ ముఖ్యమంత్రి మెహబూబాముఫ్తీ ఎన్నికల్లో పోటీ చేయనప్పటికి తన కుమార్తె ఇల్తిజాముఫ్తీని మొదటిసారి ఎన్నికల బరిలోకిదించారు. కాశ్మీర్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలైన నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి)లలో పాలకవంశాల ప్రాబల్యం ఎక్కువగా కనిపించింది. ఇటువంటి విశేషాలతో జరిగిన ఎన్నికల్లో ఈసారి ప్రజలు నిర్భయంగా ఓటువేసే పరిస్థితి కనిపించడం అన్నిటికంటె పెద్ద విశేషం. పోలింగ్ సమయం పూర్తయిన తర్వాత కూడా క్యూలో నిలబడి మరో రెండు, మూడు గంటలు ప్రజలు ఓటువేసిన దృశ్యాలే మూడు విడతల్లోను ఎక్కువగా కనిపించాయి. పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకని పరిస్థితి నుంచి ఈసారి ప్రతి నియోజకవర్గంలోను బహుముఖ పోటీలు జరగడమే కాశ్మీర్‌లో మారిన పరిస్థితులకు నిదర్శనమని చెప్పవచ్చు. ప్రజల మద్దతుతో కొన్ని చిన్న పార్టీలు కూడా పోటీపడ్డాయి. ఏకపార్టీ పాలన రాకపోవచ్చనీ, సంకీర్ణం తప్పదనీ కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ప్రాంతీయ పార్టీల నుంచి అభ్యర్థులను ఆకర్షించి అధికారంలోకి రావాలనే వ్యూహంతో బిజెపి కనిపిస్తున్నా, కాంగ్రెస్ కూడా అటువంటి వ్యూహరచనలోనే ఉండడంతో ఎటువంటి సంకీర్ణం ఏర్పడవచ్చనే అంచనాలతో పరిశీలకులు తలమునకలుగా ఉన్నారు. ఎనిమిదవ తేదీన హర్యానాతోపాటు కాశ్మీర్ ఫలితాలు కూడా రాబోతున్నాయి. అందరిలోను ఎడతెగని ఉత్కంఠ ఆ ఫలితాలపైనే. నవోదయంలో ప్రకాశించే పార్టీ లేదా సంకీర్ణం ఏదో చూడాలి. •

అమెరికా

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి మాజీ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు పెద్ద రాద్ధాంతాన్నే సృష్టిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో కూడా తరచూ తన ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలు చేసిన ట్రంప్ ఇప్పుడు తాజాగా అంతర్జాతీయ వ్యవహారాలపై దృష్టికేంద్రీకరించినట్లున్నారు. మొన్నటికి మొన్న ప్రచారంలో తాను అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత ఉక్రెయిన్‌కు ఆయుధ సాయం, ఆర్థిక సాయం నిలిపివేస్తానని, యుద్ధ విరమణకు డీల్ కుదురుస్తానని చెప్పారు. అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్ నినాదంతో గతంలో అధికారంలోకి వచ్చిన ట్రంప్ రెండోసారి అధికారం నిలబెట్టుకోలేకపోవడానికి కారణం కూడా ఈ దుందుడుకు వ్యవహారశైలి అని సులువుగా అంచనా వేయవచ్చు. శ్వేతజాతి దురహంకారం అన్నట్లుగా నల్లజాతీయులపై ఉక్కుపాదం మోపడం కూడా ఒకింత ట్రంప్ పట్ల వ్యతిరేక భావాలను ప్రజల్లో మరింతగా పెంచాయి. ఎన్నికల్లో డెమొక్రాట్లు విజయం సాధించిన తర్వాత క్యాపిటల్ హిల్స్‌పై దాడి, రోడ్లపైకి రావాలంటూ తన మద్దతు దారులకు ఇచ్చిన పిలుపుతో వాషింగ్టన్ డిసి అల్లకల్లోలంగా మారిన సంగతి తెలిసిందే. ఆందోళనకారులు నేరుగా అమెరికా పార్లమెంటు భవనంలోనికే చొచ్చుకునిపోయి విధ్వంసం సృష్టించారు. ఆ సంఘటనలకు సంబంధించిన కేసులు ఇప్పటికీ ట్రంప్‌ను వెంటాడుతున్నాయి. ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా సేనల ఉపసంహరణ, ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్‌తో రెండు పర్యాయాలు భేటీ అయినా చర్చల్లో వైఫల్యం, ప్రపంచ ఆరోగ్యసంస్థకు నిధులు నిలిపివేసి ఆంక్షలు ప్రకటించడం వంటివి ట్రంప్‌ను ఒక విధంగా ప్రపంచ వేదికపై అవమానానికి గురిచేసాయనే చెప్పాలి. ఇక రెండోసారి అత్యధిక మెజార్టీతో గెలుస్తానని చెపుతున్న డొనాల్డ్ జె ట్రంప్ తనపై జరిగిన హత్యాయత్నాన్ని కూడా తనకు అనువుగా మలుచుకోలేకపోతున్నారు. ఒకటికి రెండుసార్లు హత్యాప్రయత్నాలు జరిగాయి. ఒకసారి బహిరంగ సభలోనే జరిగితే మరోసారి ట్రంప్ గోల్ఫ్‌క్లబ్ వద్ద జరిగింది. ఈ సంఘటనలు జరిగిన వెంటనే ట్రంప్‌పై సానుభూతి అత్యధిక స్థాయిలో పెరిగింది. ఎన్నికలంటూ వస్తే ఇక ట్రంప్ ఎన్నిక ఖాయం

# నోరు పారేసుకుంటున్న ట్రంప్!

**గన్ని మోహన్**

అంటూ నిపుణులు సైతం అంచ నాలు వేసారు. ఆ స్థాయి లోనే ట్రంప్ ప్రచారం చేసుకుంటూ దూసుకు వెళ్లారు. ఈలోపు డెమొక్రాట్ల తరపున ఉపాధ్య క్షురాలు కమలా హ్యారిస్ తెరపైకి రావడం, తన వాగ్ధాటితో ఆమె అందరినీ ఆకర్షించడం డిబేట్లలో కూడా ట్రంప్‌ను ఎక్కడా గుక్కతిప్పుకోని విధంగా చేయడంతో ఆయనలో అసహనం, చికాకు పెరిగిపోయాయి. కమలా కంటే నేనే అందంగా ఉంటానని ఒకసారి, ఆమె ఆఫ్రో ఏసియన్ అని మరొక సారి ఆమె మూలాలు అమెరికావి కావంటూ ఇంకోసారి ఇలా నోటికి హద్దులేని విధంగా విమర్శలు చేసి మహిళా ఓటర్లలో చులకనయ్యారు. ఇక వీటన్నింటినుంచి బయట పడేందుకుగాను



డొనాల్డ్‌ట్రంప్

ఆయన ఎక్కడయితే తనపై హత్యాయత్నం జరిగిందో అక్కడే మళ్లీ ప్రచారంచేసారు, చేస్తున్నారు కూడా. ముందునుంచి ట్రంప్‌కు మద్దతి ఇస్తున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌ను కూడా తనవెంట తీసుకెళతానని ప్రకటించిన ట్రంప్ ప్రచార్శైలి మొత్తం ఇప్పుడు అంతర్జాతీయ అంశాలవైపు మరల్చారు. ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య క్షిపణి దాడుల నేపథ్యంలో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇజ్రాయెల్ తమపై దాడులకు ప్రతీకారంగా ఇరాన్ అణు స్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తుందని తాను భావిస్తున్నట్లు ప్రకటించి ఉద్రిక్తతలను మరింతగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసారు. ఇదే తరహా వ్యాఖ్యలను అధ్యక్షుడు జోబైడెన్‌ను ప్రశ్నించిన మీడియాకు మౌనమే సమాధానం వచ్చింది. ట్రంప్ మాత్రం ఇరాన్ అణుస్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసంచేయాలని, ఆ తర్వాత వాటిపై చింతించాలి అని వ్యాఖ్యానించి మరింతగా ఉద్రిక్తతలను రాజేసారు. ఇరాన్ చమురు కేంద్రాలపై ఆలోచించడంతో పాటు ముఖ్యంగా అణు స్థావరాలపై దృష్టి పెట్టాలని ట్రంప్ ఇచ్చిన ఉచిత సలహా ఇజ్రాయెల్ కనుక పాటిస్తే ప్రపంచంలో పెద్ద మారణహోమమే జరుగుతుంది. తన ప్రత్యర్థి జోబైడెన్ చమురు కేంద్రాలపై దాడులకు దిగకుండా ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయం ఆలోచించాలని హుందాగా ప్రకటిస్తే రిపబ్లికన్ నేతగా ట్రంప్ మాత్రం తన అహంకారాన్ని బైట పెట్టుకున్నారు. ఇజ్రాయెల్‌తో సంబంధాలు అమెరికా అధ్యక్ష ఎన్నికల పైన ప్రభావం చూపించే విధంగా ట్రంప్ వ్యాఖ్యలున్నాయి. గతంలో చేసిన వివాదాస్పద ప్రకటనలన్నీ ఒక ఎత్తుకాగా ఇప్పుడు నేరుగా ఇరాన్‌కు వ్యతిరేకంగా చేసిన ప్రకటనలు యుద్ధాన్ని ప్రేరేపించినట్లుగా ఉన్నాయి. వాస్తవానికి అమెరికాను ఇరాన్ ఇప్పటికీ శత్రుదేశంగానే చూస్తోంది. తమ సైనిక జనరల్ ఖాసిం సులైమానీని ఇజ్రాయెల్ మద్దతుతోనే అమెరికా హతమార్చిందన్న అక్కసుతో ఉంది. అమెరికా సిఐఎ వేసిన వ్యూహం ఇజ్రాయెల్ గడ్డపైనుంచి అమలు చేసారని ఇరాన్ ఇప్పటికీ వాదిస్తున్నది. వీటన్నింటికీ మద్దతిస్తున్నట్లుగానే గతనెలలోనే ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా టాప్ కమాండర్లందరినీ అంతంచేయడం వెనుక అమెరికా సిఐఎ హస్తం ఉందని ఇరాన్ బలంగా విశ్వసిస్తున్నది. నిజానికి అంతకుముందు నుంచే ఈ వివాదాలున్నాయి. అంతర్జాతీయ అణు ఒప్పందంనుంచి తాము వైదొలుగుతున్నట్లు అధ్యక్షుడుగా ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న హయాంలోనే ఈ వివాదానికి బీజంపడింది. అప్పటి నుంచి చిలికి చిలికిఇటీవలి ఇరాన్ ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో మరింత తారస్థాయికి చేరింది. ఇప్పుడు తాజాగా అణుస్థావరాలను ధ్వంసం చేయాలని ట్రంప్ ఇచ్చిన పిలుపునకు ఇజ్రాయెల్ కనుక స్పందిస్తే పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా మారతాయి? మరో యుద్ధానికి ట్రంప్ పిలుపునిస్తున్నారా అన్న భావన అమెరిక న్ ఓటర్లలో కనిపిస్తోంది. ఇదే ధోరణి మరింత ప్రబలితే ఎన్నికల్లో ట్రంప్ అత్యంత సులువుగా ఓటమికి చేరువవుతారని ప్రత్యేకించి చెప్పనవ సరంలేదు. •

# పిల్లల సృజనాత్మకతకు 'బ్యాగ్‌లెస్ డే' ఉపకరిస్తుందా!



మల్లాడి శ్రీనగేష్

విద్యావిషయక విశ్లేషకులు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ - ఎన్.సి.ఆర్.టి. ఈ మధ్యనే తలపెట్టిన పది రోజుల బ్యాగ్ లెస్ డే - పిల్లలకు పుస్తకాల బరువు బ్యాగ్ భారాన్ని తగ్గించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక రోజుకు ఆరు గంటల పాటు అనగా విద్యా సంవత్సరంలో 1000 గంటల విలువైన సమయాన్ని లేదా పాఠశాల పని సమయంలో 60 గంటలు నూతన విద్యా విధానం 2020ప్రణాళికా ప్రగతిలో భాగంగా వర్క్ఆఫ్ వరల్డ్ అనగా ప్రపంచీకరణలో రానున్నఉద్యోగ ఉపాధి అవకాశాల ఒరవడిని విద్యార్థులు అవగతం చేసుకొనేలా అవగాహన కల్పించటం, వర్క్ సెంటర్డ్ పెడోగోజి అనగా నైపుణ్య ఆధారిత విద్య - ఉద్యోగ అవకాశాలను అందుకోవటంలో విద్యార్థులు గడించాల్సిన విద్యలోభాగంగా పాఠశాలలు ప్రదర్శించాల్సిన నైపుణ్యాధారిత విద్యాబోధన వంటి విషయాలపై విద్యార్థులకు ఎటువంటి భేషజాలు లేకుండా పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సంసిద్ధపరచటం "బ్యాగ్‌లెస్ డే" ప్రధాన భూమికగా ఎన్.సి.ఆర్.టి. నిర్దేశించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఆయా తరగతుల నిర్వహణలో విద్యార్థులకు ప్రతి రోజు ఎదుర్కొనే లేదా గడించిన అనుభవాల సమీక్ష, పరిశీలనాత్మక అనుభవాత్మక విద్య, సమాజంతో సత్సంబంధాల నేపథ్యం, పాఠాలను నేర్చుకోవటమే కాదు, దానికి ప్రయోగాత్మకత ద్వారా ఫలితాలను పునఃసమీక్షించటం, తద్వారా అనుభవాత్మక విద్యను గడించటమే కాక ప్రతి ఉపాధి లేదా ఉద్యోగావకాశాలను అంకిత భావంతో అలవరచుకోవటం వంటి విషయాల అవగాహన కూడా "బ్యాగ్‌లెస్ డే" కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఆలోచనాశక్తిని మెరుగుపరిచేలా చేయటం కూడా ఈకార్యక్రమ ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే భోపాల్ రాష్ట్రంలో పి.ఎస్.ఎస్. అను కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణాసంస్థ ఈ నేపథ్యాలను ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులు పారిశ్రామిక వృత్తివిద్య, నైపుణ్యాల నేర్పరితనాన్ని తద్వారా సాధించిన ఫలితాలను అధ్యయనంతో "బ్యాగ్‌లెస్ డే" కార్యక్రమాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలుకు మార్గదర్శకాలను రూపొందించి ఒక ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా మూడు రంగాలపై నిర్దేశించారు. సైన్స్, పర్యావరణం, సాంకేతికత, పర్యావరణ విభాగంలో మొక్కలు, పక్షుల గురించి అధ్యయనం, అవగాహన, భూమి, మట్టి సాంద్రతను అర్థం చేసుకోవటం, సోలార్, జీవ వాయువు, వ్యవసాయ వ్యర్థాలు, పేడ, మునిసిపల్ వ్యర్థాలు, మొక్కల పదార్థం, మురుగునీరు, పచ్చని వ్యర్థాలు, మురుగునీరు, ఆహార పదార్థాల వ్యర్థాల ద్వారా బయోగ్యాస్ (జీవ వాయువు) ప్లాంటుల ఏర్పాటు వల్ల లభించే లాభాలపై అవగాహన, కృత్రిమ మేధపై అవగాహన, అంతర్జాలం ద్వారా పరిణమిస్తున్నప్రమాదాలు, వాటి నివారణపై అవగాహన, డ్రోన్‌శిక్షణ, వ్యర్థ పదార్థాలను వేరుచేయటం, రీ సైక్లింగ్ వంటి ప్రక్రియలపై అవగాహన, రెండవ అంశం ప్రభుత్వ సంస్థలపై ముఖ్యముగాస్థానిక సంస్థలపై అనగా పంచాయతీ కార్యాలయం, బ్యాంకు, పాల శుద్ధి కేంద్రాల, నిర్మాణ రంగాల పరిశీలన, మూడవ అంశంగా కళలు, చరిత్ర, సంస్కృతి, పప్పెట్ల కళలపై అవగాహన, నాట్యం, పుస్తక ప్రదర్శనల సందర్శన, చారిత్రక కట్టడాల సందర్శన వంటి ముఖ్యమైన కార్యక్రమాలను "బ్యాగ్‌లెస్ డే" కార్యాచరణలో పొందుపరిచారు. గతంలో ఈ కార్యక్రమాన్ని నో బ్యాగ్ డే గా ప్రకటించి పోటీ ప్రపంచంలో చదువుల పేరుతో పిల్లలను ఎక్కువ పుస్తక సామగ్రితో ఉక్కిరిబిక్కిరి చేయటం, హోమ్‌వర్కు క్లాసువర్కు వయసుకుమించిన భారాన్ని కలిగించటం సర్వసాధారణమైపోయింది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రభుత్వం పాఠశాల పిల్లలకు పెద్దపెద్ద పుస్తకాల బరువును తగ్గించాలని, తద్వారా పిల్లలకు చిన్న వయసులోనే పరిణమించే ఆరోగ్య సమస్యలను నియంత్రించాలని ఒక దృఢమైన నిర్ణయం తీసుకున్నారు. ఈదిశగా నో బ్యాగ్ డే గా వారానికి ఒక రోజు కేటాయించి పిల్లలకు పుస్తకాల బ్యాగ్




బరువు తగ్గించటం, వారానికి ఒక రోజు ప్రత్యేకించి పిల్లల వ్యక్తిత్వ వికాసాభివృద్ధికి ఉపకరించు కార్యక్రమాలు చేపట్టటం, తద్వారా పిల్లలకు బ్యాగ్ అనే బరువును తగ్గించి ఒక ఆహ్లాదకరమైన బడి వాతావరణాన్ని కల్గించేలా కేంద్ర విద్యా శాఖ తీసుకున్న నిర్ణయానికి, స్కూల్ బ్యాగ్ పాలసీకి కట్టుబడి ఆయా రాష్ట్ర విద్యాశాఖలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతోబాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో నో బ్యాగ్ డే ప్రణాళికను సిద్ధం చేసివివిధ సృజనాత్మక కార్యక్రమాలతో ఎంతో ఉపయుక్తముగా నిర్వహిస్తున్నారు. "బ్యాగ్‌లెస్ డే" వంటి కార్యక్రమం ద్వారా పాఠశాల కరిక్యులమ్‌తోబాటు బడి వెలుపల వివిధ కార్యక్రమాలతో క్షేత్ర సందర్శన, ప్రయోగాలు, స్థానిక వృత్తి విద్యా నిపుణులను కలవటం, స్థానిక గ్రామీణ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారిని కలవటం వాటి పట్ల విషయ పరిజ్ఞానం అలవరచుకోవటం వంటి ప్రధాన అంశాలు కాగా, ప్రత్యేక పరిశోధన, ప్రజలతో కలసి మాట్లాడి సత్సంబంధాలను పునరుద్ధరించుకోవటమే కాక స్థానికవిషయాలపై తగిన అవగాహనను సంపాదించుకోవటం ద్వారా పిల్లల్లో సామాజిక స్పృహ, విషయ పరిజ్ఞానం, కొత్త విషయాలు నేర్చుకోవటం, సంభాషించటం, తన అభిప్రాయాలను పంచుకోవటం ఈ విషయాలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలను, సమాజంలో నడుస్తున్న తీరుతెన్నులను సులభంగా తెలుసుకొని తన భవిష్యత్తుకు ఆకళింపు చేసుకొనేలా ఈ కార్యక్రమం చాలా ఉపకరిస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకించి సమ్మిళిత విద్యకు అనగా వివక్షలేని అభ్యసనకు, పిల్లలందరూ ఒక్కతాటిపై నడిచే కార్యక్రమంగా రూపొందించటంలో పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టిపెట్టాలి. కార్యక్రమ నిర్వహణలో ముఖ్యముగా ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు సంబంధించి వారిపట్ల జాగ్రత్త వహించటమే కాకుండా వారి మానసిక ఉల్లాసానికి తదనుగుణమైన కార్యక్రమాల రూపకల్పనతో దివ్యాంగ పిల్లలకు, బాలికలకు, ఎటువంటి వివక్షకు తావులేకుండా అందరి పిల్లల భాగస్వామ్యాన్ని పెంపొందించటం, స్నేహభావాలను ప్రోత్సహించటం తద్వారా ప్రతివిద్యార్థి స్వతంత్ర భావాలతో తన భవిష్యత్తును నిర్ధారించుకొనే జీవన నైపుణ్యాలను కూడా సంతరించుకొనేలా కార్యక్రమాలను రూపొందించి పాఠశాలయాజమాన్యాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించటం పాఠశాల ప్రగతికి ఒక చక్కని సోపానము కాగలదు. అయితే "బ్యాగ్‌లెస్ డే' కార్యక్రమం ఒక నిర్దిష్ట పరిధిలో అమలు చేయటానికి కేంద్ర విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని తలపెట్టటానికి ఈ కార్యక్రమ మూలసూత్రాల ఒరవడిని కొంచెం సూక్ష్మ దృష్టితో చూడాల్సిన ఆవశ్యకత చాలా వున్నదని చెప్పకతప్పదు. ఎందుకనగా అమలుకు అదనపు నిధులు, సిబ్బంది, వివిధ నైపుణ్యాలుగల వ్యక్తుల సమీకరణ, వారి సహకారాన్ని ముందుగానే గుర్తించి ఆహ్వానించటం తద్వారా మరింత నాణ్యతను జోడించటం వంటి విషయాలపట్ల పాఠశాల యాజమాన్యాలు చొరవచూపితే ప్రగతి మరింత సులభతరమౌతుంది. తద్వారా కార్యక్రమ లక్ష్యాలను చేరుకోవటానికి పాఠశాల యాజమాన్యాలకు మరింత వీలవుతుంది. ఈ కార్యక్రమం ద్వారా తప్పనిసరిగా నూతన విద్యావిధానంలో పొందుపరచిన విద్యార్థులకుఅందించాల్సిన 21వ శతాబ్దపు నైపుణ్యాల నేపథ్యాన్ని జోడిండటం విద్యార్థుల ప్రగతికి ఒక చక్కని తార్కాణమౌతుంది. ఇదేలక్ష్యంతో 21వ శతాబ్దపు నైపుణ్యాలను ప్రామాణికంగా తీసుకొని వాటిలో ప్రధానమైన ఐదు ముఖ్య సూత్రాలైన, ప్రధానంగా సూచించిన '5 సి' లు అనగా క్రియేటివిటీ, సృజనాత్మకత, క్రిటికల్ థింకింగ్, క్లిష్టమైన ఆలోచన, కమ్యూనికేషన్, సంభాషణ, కొలాబరేషన్, సహకారం, క్యూరియాసిటీ వంటి ప్రధానాంశాలపై ప్రతి విద్యార్థినీ తీర్చిదిద్దాలని, దానికి పాఠశాల యాజమాన్యాలు తగిన శ్రద్ధ వహించాలని ప్రభుత్వం ప్రధానంగా భావించింది అని చెప్పక తప్పదు. కార్యక్రమం పేరు ఏదైనా దాని నిర్వహణ, దాని శాస్త్రీయత, దానిలక్ష్యం, తద్వారా సిద్ధించాల్సిన ఫలితాలు స్పష్టంగా అందరూయోచించాలి. అంతేకాక, ఈ కార్యక్రమం దేశంలో అన్ని యాజమాన్య పాఠశాలలకు వర్తిస్తుంది. ప్రభుత్వ ఉత్తర్వులు అన్ని పాఠశాలలు తు.చ.తప్పక పాటించాల్సి వుంది. కాని ప్రైవేట్ యాజమాన్యాలు నో బ్యాగ్ డేను అంతంత మాత్రంగానే పాటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ పరిస్థితి నుండి పిల్లలను బయటకు తీసుకురావాలి. •

6-10Pg5.qxd:6-10Pg5.qxd 1/1/02 5:42 AM Page 1



# డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

## మహారాష్ట్రలో ధ్వజమెత్తిన ప్రధాని మోడీ



**ముంబయి, అక్టోబరు 5:** డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీచేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. శనివారం మహారాష్ట్ర పర్యటనలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఇటీవలే వేలకోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో ఒక కాంగ్రెస్‌నేత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయని కాంగ్రెస్ నేతల వైఖరిని రుజువు చేస్తోందని ఆయన మండిపడ్డారు. మహారాష్ట్రలోని వాషింలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ డ్రగ్స్ కేసుగురించి ప్రస్తావించారు. యువతను కాంగ్రెస్ పార్టీ మాదకద్రవ్యాలవైపు నెట్టి ఆసొమ్ముతో ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని భావిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని అర్బన్ నక్సల్స్ ముఠా పాలిస్తోందని, ఆపార్టీ ప్రమాదకరమైన అజెండాను ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. భారతదేశ వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులతో కాంగ్రెస్ ఎంత సన్నిహితంగా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ కూడా దళితులు, వెనుకబడిన వర్గాలు,గిరిజనులను తమతో సమానంగా పరిగణించదని దుయ్యబట్టారు. భారత దేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారుభావిస్తారని ఆరోపించారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధానిమోడస్థానికంగా ఉన్న జగదాంబ మాత ఆలయంలో పూజ చేసారు. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్ సమాధివద్దకువెళ్లి సాంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్‌మ్యూజియం ప్రారంభించారు. ముంబయిలో మెట్రోమొదటి భూగర్భ మెట్రో లైన్‌ప్రారంభించారు. పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి పథకం కింద 18వ విడత నిధులు విడుదలచేసారు. ఈ విత సుమారు 9.4కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల నిధులు విడుదలచేసామని మోడీ ఈసందర్భంగా వెల్లడించారు. ఈసందర్భంగా మహారాష్ట్రలో మొత్తం 32,800 కోట్లరూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నవరాత్రి సందర్భంగా అనేక అభివృద్ధిప్రాజెక్టులకు భూమిపూజలుచేసిన సందర్భంగా మోడీ ఎంతోపవిత్రమైన రోజున ఈ పనులుచేపట్టామన్నారు. థాణెలో జరుగుతున్న అభివృద్ధిప్రాజెక్టులు ఇపుడుమహారాష్ట్ర అధునాతన అభివృద్ధికి నాందిపలికాయన్నారు. ముంబయి ఎంఎంఆర్‌ప్రాజెక్టులు 30 వేలకోట్లకుపైగా ఉన్నాయని, థాణె ఇంటిగ్రేటెడ్‌రింగ్‌మెట్రోరైల్ ప్రాజెక్టును 12 వేల కోట్లతో చేపడుతున్నామని ప్రకటించారు. ముంబయి ఆరేనుంచి బికెసి వరకూ కూడా మెట్రోప్రారంభం అయిందని, సుదీర్ఘకాలంగా ముంబయి ప్రజలు ఈ మెట్రోలైన్ రావాలని కోరుకుంటున్నారని వారి కలలు సాకారం అయ్యాయని అన్నారు. థాణె పట్ల బాలాసాహెబ్ థాకరేకు ప్రత్యేక అభిమానం ఉండేదని, థాణెనగరం ఆనంద్‌దిఘేసొంతనగరం అని కూడా చెప్పారు. థాణెనుంచే దేశానికి మొటమొదటి మహిళా డాక్టర్‌ను అందించిందన్నారు. డా.ఆనంద్‌బాయ్‌జోషి థాణెకు చెందినవారేనని చెప్పారు. వికసిత్‌భారత్ ఇపుడు ప్రతిభారతీయుని లక్ష్యమని ముంబయి, థాణె వంటి నగరాలు భవిష్యత్ ఆధునిక నగరాలకు నిదర్శనమని చెప్పారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గత ప్రభుత్వాలు మౌలిక సౌకర్యాలు కల్పించలేకపోయాయని ముంబయి నగరాన్ని ముంచెత్తుతున్న సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ధ్వజ మెత్తారు. మొత్తం 300 కిలోమీటర్ల మెట్రో రైల్ నెట్‌వర్క్‌ను అభివృద్ధిచేసామనిమోడీ అన్నారు. ఇపుడు మెట్రోనెట్‌వర్క్‌నుంచి బాంద్రాకు వెళ్లే సమయం 12 నిమిషాలు పడుతోందని కోస్టల్‌రోడ్ కారణంగానే ఈ నిడివి తగ్గిందన్నారు. అటల్ సేతు ఉత్తర, దక్షిణ ముంబయిలమధ్య దూరం తగ్గించిందని మోడీచెప్పారు. మహారాష్ట్ర అభివృద్ధి ఏకైక లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తోందని, గత ప్రభుత్వాలు తూతూ మంత్రం వైఖరిని అనుసరించేవన్నట్టి ఇకపై పోయిందని అన్నారు. ముంబయి మెట్రోను రెండున్నరేళ్లపాటు జాప్యం చేసారని, దీనివల్ల వ్యయం 14వేల కోట్లవరకూ పెరిగిందన్నారు. మహారాష్ట్ర పన్ను చెల్లింపుదారులకే కదా ఈ భారం అని ఆయన గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రజలపై ఆభారం పడుతోందని కాంగ్రెస్ పార్టీని పరోక్షంగా విమర్శించారు. సుస్థిర విధానాలు, నిజాయితీ పాలన అటు దేశానికి ఇటు మహారాష్ట్రకు అవసరమని అన్నారు. తమ హయాంలోనే హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు అనేకం వచ్చాయని, 25కోట్ల మందిని పేదరికంనుంచి విముక్తికల్పించామని మోడీ అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ సిపిరాధాకృష్ణన్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్‌పవార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బుర్కినాఫాసోలో 600 మంది ఊచకోత

## పేట్రేగిపోయిన ఉగ్రమూక

**ఓగడౌగా, అక్టోబరు 5:** పశ్చిమ ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసోలో అత్యంత భయానక ఘటన చోటుచేసుకుంది. బర్సాలోగో పట్టణంలో ఉగ్రవాదులు కిరాతకానికి పాల్పడ్డారు. కొన్ని గంటల వ్యవధిలోనే దాదాపు 600 మందిని పిట్టల్ని కాల్చేసినట్లు కాల్చిచంపారు. ఆగస్టులో జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగు చూసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మృతదేహాలను సేకరించేందుకే మూడు రోజులు పట్టిందట! గత ఆగస్టు 24న బర్సాలోగో పట్టణంపై బైక్‌లపై దూసుకొచ్చిన ఉగ్రవాదులు కన్పించిన వారినల్లా కాల్చేశారు. మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నారులే కావడం గమనార్హం. అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ అనుబంధ సంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమిన్ (జెఎన్ఐఎం) మిలిటెంట్లు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. బుర్కినాఫాసోలో మిలిటెంట్లు తరచూ దాడులకు పాల్పడుతుండటంతో ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల చుట్టూ లోతైన కందకాలు తవ్వుకోవాలని అక్కడి సైన్యం ఆదేశించింది. దీంతో ఆగస్టు 24న బర్సాలోగో ప్రజలు తవ్వకాలు జరుపుతుండగా ఉగ్రవాదులు వారిని సైనికులుగా భావించి దాడికి పాల్పడ్డారు. ప్రాణభయంతో ప్రజలు పరుగులు పెట్టినా వెంటాడి మరి కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు కథనాలు వెల్లడించాయి. తొలుత ఈ ఘటనలో 200 మంది మరణించినట్లు ఐరాస అంచనా వేసింది. కానీ, దాదాపు 600 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తాజాగా గణాంకాలు వెలువడ్డాయి. ఘటన తర్వాత మృతదేహాలను సేకరించేందుకు స్థానిక అధికారులకు మూడు రోజుల సమయం పట్టిందని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. ఈ దాడి తర్వాత బుర్కినా ఫాసో వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. కానీ, వారిని సైన్యం అణచివేసినట్లు తెలుస్తోంది. ఈ దేశంలో రెండుసార్లు సైన్యం తిరుగుబాటు చేసిన తర్వాత 2022లో పాలన మిలిటరీ జుంటా చేతుల్లోకి వచ్చింది. అప్పటి నుంచి ఇలాంటి ఊచకోతలు తరచూ జరుగుతున్నాయి. గతంలో మిలిటెంట్లకు సహకరిస్తున్నారని ఆరో పిస్తూ రెండు గ్రామాల్లోని దాదాపు 200 మందికిపైగా పౌరులను సైన్యమే కాల్చి చంపడం గమనార్హం.

# నితీశ్‌కు భారతరత్న ఇవ్వాలంటూ పాట్నాలో పోస్టర్లు




**పాట్నా, అక్టోబరు 5:** జనతాదళ్ కార్యనిర్వాహక కమిటీ సమావేశం జరుగుతున్న తరుణంలో పాట్నాలో శనివారం ఒక్కసారిగా అనూహ్య రీతిలో పోస్టర్లు వెలిసాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు భారత్ రత్న ఇవ్వాలని కోరుతూ పార్టీ నాయకుడు ఛోటుసింగ్ పేరిట ఈ పోస్టర్లు వెలిసాయి.

దేశంలోనే అత్యున్నతస్థాయి పౌర పురస్కారం భారతరత్నకు నితీశ్‌కుమార్ అన్ని విధాలా అర్హులని ఛోటుసింగ్ పోస్టర్లలో పేర్కొన్నాడు. జెడియు కార్యాలయం బయట, పాట్నా లోని ప్రధాన వీధుల్లో ఛోటుసింగ్ ఆధ్వర్యంలో ఈ పోస్టర్లు వెలిసాయి. నితీశ్‌కుమార్ పెదనద ఫోటోతోపాటు పార్టీకి చెందిన ఇతర నాయకులను ఈ పోస్టర్‌లో ముద్రించారు. వారితో పాటు తనపేరు ఫోటో కూడా ఛోటుసింగ్ వేసుకున్నాడు. బీహార్ ప్రజలకు చిరపరిచితులయిన సోషలిస్టు నాయకుడు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌కు భారతరత్న ఇవ్వాలని ఆపోస్టర్‌లో పొందుపరిచారు. నితీశ్‌కుమార్ రాష్ట్రానికి చేసిన సేవలు సోషలిస్టు సిద్ధాంతాలు, ఆలోచనలు, అభివృద్ధి వంటి వాటిని ప్రతిబింబించే విధంగా ఈ పోస్టర్‌ను అచ్చువేసారు. ఛోటుసింగ్ తాను వ్యకిగతంగానే నితీశ్‌కు భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నానని చెప్పాడు. అయితే ఈపోస్టర్ల హంగామా అంతా కూడా ముఖ్యమంత్రి నితీశ్‌దృష్టిలో పడేందుకేనని పార్టీనేతలు చెవులు కొరుక్కుంటున్నారు.

2005నుంచి బీహార్ అభివృద్ధిరూపశిల్పి నితీశ్‌కుమార్ అని జెడియు ఆయన్నే ప్రధానంగా కీర్తిస్తూ వస్తోంది. 19 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఆయన పనిచేసిన హయాంను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. 2014లో చిన్నపాటి బ్రేక్‌వచ్చింది. జితన్‌రామ్ మాంజి కొంతకాలం బాధనయతలు స్వీకరించారు. ఆతర్వాత మళ్లీ సీఎం అయానయరు. బీహార్‌లోసుపరిపాలనకు నితీశ్ బీజం వేసారని, అనేక కీలక సంస్కరణలు, ప్రాజెక్టులు అభివృద్ధిచేసారని నాయకులు చెప్పుకుంటు న్నారు. పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించింది దేశంలో నితీశ్ కుమార్ ఒక్కరేనని జెడియు ప్రచారంచేస్తోంది. అంతేకాకుండా అటల్‌బిహారి వాజ్‌పేయి ప్రభు త్వంలో కేంద్ర మంత్రిగాపని చేసారు. రైల్వేలు, వ్యవసాయ శాఖలు నిర్వహించారు. జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్‌ఝా, జాతీయ ఉపాధ్యక్షుడు బశిష్ఠ నారాయణ్ సింగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మనిష్ వర్మ, రాష్ట్ర అద్యక్షుడు ఉమేశ్ కుష్వాహాలు ఈ సమావేశానికి హాజరవుతున్న తరుణంలో ఛోటుసింగ్ పోస్టర్లు చర్చనీయాంశం అయ్యాయి.



# మేఘాలయలో వరదలు..పది మంది మృతి

**షిల్లాంగ్, అక్టోబరు 5:** భారీ వర్షాలు వరదలతో మేఘాలయలోని గారో హిల్స్ ప్రాంతంలో కనీసం పది మంది చనిపోయారు. గ్యారోహిల్స్ ప్రాంతంలోని ఐదు జిల్లాలు కూడా వరదలకు భారీగా దెబ్బతిన్నాయి. పశ్చిమగారోహిల్స్, దక్షిణ గారోహిల్స్‌లోని మొత్తం పది జిల్లాల్లో రెండు జిల్లాలో మరింత దారుణంగా దెబ్బతిన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా ప్రస్తుతపరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కుంభవృష్టి వర్షాలతో దాలు ప్రాంతంలోను పశ్చిమగారోహిల్స్‌ప్రాంతంలోని మైదాన ప్రాంతాల్లోను అపారనష్టం కలిగించాయని వెల్లడించింది. దక్షిణ గ్యారో హిల్స్‌లోని గాసువాపురప్రాంతం కూడా దెబ్బతిన్నదని, ఈప్రాంతంలోనే ఒక వంతెన కూడా కొట్టుకునిపోయిందని చెప్పారు. దాలుప్రాంతంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు సీఎం కార్యాలయం ప్రకటించింది. హాతియేసియా సంగ్మా ప్రాంతంలో ఏడుగురు వ్యక్తులు ఈ వరదల్లో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. సీఎం వెంటనే ప్రభుత్వంనుంచి ఎలాంటి సాయం అయినా తీసుకుని బాధితులను రక్షించాలని కోరారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఈప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. దాలు, బాఘ్‌మారా ప్రాంతాల మధ్య రోడ్డు కనెక్టివిటీ పూర్తిగా దెబ్బతిన్నది. అనేకచోట్ల కొండచరియలు విరిగిపడటంతో ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. విద్యుత్‌సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. వచ్చే 24 గంటల్లో సరఫరాను పునరుద్ధరిస్తామని, రాకపోకలు పునరుద్ధరించేందుకు కృషిచేస్తున్నట్లు సీఎంఒ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

# అజిత్‌వర్గం ఎన్సీపీనేత దారుణ హత్య

**ముంబయి, అక్టోబరు 5:** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న మహారాష్ట్రలో రాజకీయ హత్యలు అప్పుడే ప్రారంభం అయ్యాయి. అజిత్‌పవార్ వర్గానికి చెందిన సీనియర్ ఎన్సీపీ నాయకుడు సచిన్‌కుర్మి దారుణ హత్యకు గురయ్యారు. ముంబయిలోని బైకుల్లా ప్రాంతంలోనే దుండగులు ఆయనపై దాడిచేసి హత్యచేసారు. రాత్రి 12.30 గంటలప్రాంతంలో కుర్మిపై పదునైన ఆయుధంతో హంతకులు దాడిచేసినట్లు పోలీసులు తెలిపారు. ఎంహాడా కలానీ బయట ఆగంతకులు మాటువేసి ఉన్నారని, అటుగా వచ్చినవెంటనే కుర్మిపై దాడిచేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే హుటాహుటిన పోలీస్ బలగాలు అక్కడకు చేరుకున్నాయి. కుర్మిని సమీపంలోనే ఉన్న జెజె ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. హత్యకేసును దర్యాప్తుచేసి హంతకుల కోసం వేట ప్రారంభించారు. మహారాష్ట్రలో త్వరలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఈ హత్య ఇపుడు రాజకీయ పార్టీల్లో కలకలం రేపుతోంది. హత్యకు వ్యక్తిగత కారణాలా, రాజకీయ కక్షలా అన్న కోణంనుంచి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహం పోస్టుమార్టంకోసం పంపించి ప్రత్యేక గాలింపు బృందాలను రంగంలోకి దించారు. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కొనసాగినా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఈప్రాంత వాసులను సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు అప్రమత్తంచేసారు.

# ఆయుధాలు ఎప్పుడో వదిలేశా.. నేనిప్పుడు గాంధేయవాదిని

## వేర్పాటు వాది యాసిన్ మాలిక్



**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** తాను ఇప్పుడు గాంధేయవాదిగా మారిపోయానని వేర్పాటువాది యాసిన్ మాలిక్ వెల్లడించాడు. 1994 నుంచి సాయుధ పోరాటాన్ని వదిలేశానని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ఉపా ట్రెబ్యునల్ తెలిపాడు. ఐక్యత, స్వతంత్రతతో కూడిన కశ్మీర్‌ను ప్రోత్సహించేందుకే తాను హింసను విడనాడానని ట్రెబ్యునల్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్నాడు. జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్, యాసిన్‌పై కేంద్రం అయిదేళ్లపాటు నిషేధం విధించింది. దీనిని సమీక్షించిన ఉపా ట్రెబ్యునల్ ఆ నిషేధాన్ని సమర్థించింది. ఈ నేపథ్యంలోనే యాసిన్ అఫిడవిట్ సమర్పించాడు. ఇదిలా ఉంటే 1990 జనవరి 25న పాత శ్రీనగర్ ఎయిర్‌ఫీల్డ్‌లో విధుల నిర్వహణకు సిద్ధమైన వాయుసేన సిబ్బంది శ్రీనగర్ శివార్లలోని రావల్‌పుర ప్రాంతంలో పికప్ కోసం ఎదురుచూస్తున్నారు. అంతలోనే ఉగ్రవాదులు వారిపై కాల్పులకు పాల్పడ్డారు. మాలిక్ నాయకత్వంలోనే ఈ ఘాతుకం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో స్క్వాడ్రన్ లీడర్ రవిఖన్నా సహా నలుగురు మృతి చెందగా 22 మంది గాయపడ్డారు. ఆ సమయంలో మాలిక్ జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ తరఫున పనిచేశాడు. ఆ తర్వాత అరెస్టయిన అతడిపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. 1994లో మాలిక్ జైలు నుంచి విడులయ్యాడు. 1995లో విచారణపై కోర్టు స్టే విధించింది. అనంతరం జెకెఎల్ఎఫ్ ముక్కలైంది. ఇందులో ఒక వర్గానికి మాలిక్ నాయకత్వం వహించాడు. అనంతరం ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చా డనే ఆరోపణలు రుజువుకావడంతో అతడికి శిక్ష పడింది. ప్రస్తుతం తీహార్‌జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. ఇదిలా ఉంటే వాయుసేన సిబ్బందిపై కాల్పుల కేసులో ప్రధాన షూటర్, కశ్మీర్ వేర్పాటువాది యాసిన్ మాలిక్ అని విచారణలో భాగంగా ప్రత్యక్షసాక్షి గుర్తించిన సంగతి తెలిసిందే.

# వలస కార్మికులకు 'కార్డు'ల జారీలో ఇంత తాత్సారమా?

## సుప్రీం కోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** రేషన్ కార్డుల కోసం ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది. అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవ హారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలిన స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా ఈ శ్రమ్ పోర్టల్‌ను దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వసల కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మానరతమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాం తాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# నాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే దాడి: బాల్‌రాజ్‌కుందు ఆరోపణ



**ఛండీఘర్, అక్టోబరు 5:** హర్యానా జన్‌సేవక్‌పార్టీ నుంచి మేహమ్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీచేస్తున్న బాల్‌రాజ్‌కుందు తనపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ డాంగి దాడిచేసి గాయపరిచారని, ఆతని వ్యక్తిగత సహాయకుడు కూడా తనపై దాడికి దిగారని ఆరోపించారు. తన దుస్తులు చించివేసి దాడిచేసి తీవ్రంగా కొట్టారన్నారు. ఇందుకు సంబంధించిన విడియో సందేశాన్ని వారు విడుదలచేసారు. నియోజకవర్గంలో 134వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తుండగా ఈ దాడి చేసారన్నారు. డాంగి తన దుస్తులను చించివేసి తనపై చేయిచేసుకున్నారని, తన సహాయకుడిని కూడా తీవ్రంగా కొట్టారని చెప్పాడు. మేహమ్ అసెంబ్లీనుంచి గతంలో కూడా కుందు ఎమ్మెల్యేగాపనిచేసారు. ఆనంద్‌సింగ్ డాంగి తనకుమారుడి ఓటమి ఖరారయిందని తెలుసుకున్నారని కాంగ్రెస్ అభ్యర్థిగా తన కుమారుడు బలరామ్ డాంగిని పోటీకి పెట్టారని చెప్పారు. తనపై దాడిపట్ల ఓటర్లు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకుని విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. జన్‌సేవక్‌పార్టీ అభ్యర్థి బలరాం డాంగిపై పోటీకి దిగారు. బీజెపి నుంచి దీపక్ హుడా కూడా మేహమ్ నుంచి పోటీచేస్తున్నారు. 90 నియోజకవర్గాల్లోను ఒకేసారి పోలింగ్ జరుగుతోంది. మొత్తం 1027 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. రెండుకోట్లకుపైగా ఉన్న ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు.

# గుర్రంపై వచ్చి ఓటువేసిన బిజెపి ఎంపి నవీన్‌జిందాల్



**కురుక్షేత్ర(హర్యానా), అక్టోబరు 5:** బిజెపి ఎంపి నవీన్‌జిందాల్ హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆదివారం గుర్రంపై వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేసారు. రాష్ట్రప్రజలు ఈసారి కూడా బిజెపికే మద్దతు పలుకుతారని ఆయన అన్నారు. పోలింగ్‌లో పాల్గొనేందుకు ప్రజల్లో ఉత్సాహం పెరిగిందని, ఉదయంనుంచే అనేక మంది లైన్లలో నిలుచుని వేచి ఉండి మరీ ఓటుహక్కు వినియోగించుకున్నారని హర్యానా ప్రజలు వరుసగా మూడోసారి కూడా బిజెపికి పట్టం కట్టేందుకే నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, మళ్లీ నాయబ్‌సింగ్ సైనీయే ముఖ్యమంత్రి కావడం కూడా ఖాయమేనని జిందాల్ అన్నారు. పోలింగ్ కేంద్రం వరకూ ఆయన గుర్రంపైనే వచ్చారు. గుర్రంపై రావడం ఎంతో పవిత్రంగా భావిస్తున్నట్లు చెప్పారు. తన తల్లిసావిత్రి జిందాల్ హిసార్‌నుంచే పోటీచేస్తున్నారని హిసార్‌కు ఎంతోచేయాలన్న లక్ష్యంతో ఉన్నారన్నారు. హిసార్ ప్రజలు ఎవరిని ఎన్నుకోవాలనేది వారే నిర్ణయించుకుంటారని జిందాల్ స్పష్టం చేసారు. ఇక హర్యానాలో ముఖ్యమంత్రి అభ్యర్థి పరంగా మాట్లాడుతూ అనిల్‌విజ్ కూడా సీనియర్ నాయకుడని సీఎం ఎవరన్నది కాలమే నిర్ణయిస్తుందని చెపుతూ పెద్ద నాయకుడికి మనసులో ఏదైన ఉంటే బయటకు చెప్పే హక్కు ఆయనకు ఉందని అన్నారు.

# అయ్యప్ప దర్శనాలకు ఇక ఆన్‌లైన్ బుకింగ్

## సిఎం విజయన్ సమీక్షా సమావేశంలో నిర్ణయం

**తిరువనంతపురం, అక్టోబరు 5:** శబరిమలై అయ్యప్ప దర్శనం కోసం ఆన్‌లైన్ బుకింగ్ ద్వారానే యాత్రీకులకు అనుమతించాలని కేరళప్రభుత్వం ప్రకటించింది. మరోనెలరోజుల్లో మకర విళక్కు సీజన్‌ప్రారంభం అవుతున్నందున కేరళ ప్రభుత్వం తన తాజా నిర్ణయం ప్రకటించింది. రోజుకు గరిష్టంగా 80వేల మందిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తామని అధికారులు తెలిపారు. వర్చువల్ క్యూ బుకింగ్ సమయంలో యాత్రీకులు తమ ప్రయాణ మార్గాన్ని కూడా ఎంచుకునే అవకాశం ఉందని సిఎంఒ వెల్లడించింది. తీర్థయాత్ర సన్నాహకాలను సమీక్షించేందుకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోనే ఆన్‌లైన్ బుకింగ్‌నిర్ణయం తీసుకున్నారు. మకరవిళక్కు సీజన్‌లో భక్తులు రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకోసం రాష్ట్రప్రభుత్వం ముందుగానే చర్యలు చేపట్టింది. అటవీ మార్గంలో వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పార్కింగ్ సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టినట్లు తేలింది. శబరిమలైకు వెళ్లే మార్గంలో రోడ్లు దానిచుట్టూ పార్కింగ్ నిర్వహణ పనులు త్వరలో పూర్తవుతాయని చెప్పారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక అతిథి గృహ నిర్మాణం కూడా పూర్తిచేసామని త్వరలో నే మరొకటి కూడా నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు కేరళ అధికారులు సీఎంకు వివరించారు.

# బెంగాల్‌లో బాలిక కిడ్నాప్,హత్య

## దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఉద్రిక్తతలు



**కోల్‌కత్తా, అక్టోబరు 5:** కోచింగ్‌క్లాస్‌కు వెళ్లిన బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసిన సంఘటన బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఉద్రిక్తతలకు తావిచ్చింది. అల్లర్లు మరింత రేగకుండా అక్కడ ఏర్పాటు చేసిన పోలీస్ క్యాంప్‌ను కూడా ధ్వంసంచేసారు. పోస్టుమార్టం నివేదిక రావాల్సి ఉన్న తరుణంలో మైనర్ బాలికను అత్యాచారం చేసి హత్యచేసారని బిజెపి ఆరోపించింది. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అత్యాచారాలు హత్యలు పెరిగిపోయాయని ఆరోపించింది. ఇప్పటికే ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలి సంఘటనతో టిఎంసి ప్రభుత్వం సతమతం అవుతున్న తరుణంలో బెంగాల్‌లో చోటుచేసుకున్న ఈ సంఘటన మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోసింది. శనివారం తెల్లవారుఝామున ఆమె మృతదేహం పొలాల్లో పడి ఉండటాన్ని గుర్తించారు. ఆమె శరీరంపై అనేక గాయాలున్నట్లు కూడా పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు పంపించారు. ఆప్రాంతవాసులు తీవ్ర ఆగ్రహావేసాలు వ్యక్తంచేస్తూ పోలీస్ క్యాంప్‌ను కూడా ధ్వంసంచేసారు. తాను క్లాస్ అయిపోగానే ఇంటికి వచ్చేస్తానని తనకు చెప్పిందని, ఎంతకూ రాకపోవడంతో పోలీస్ ఔట్‌పోస్టును సంప్రదించినట్లు బాలిక తండ్రి చెప్పాడు. ఫిర్యాదురాగానే దర్యాప్తును ప్రారంభిస్తామని పోలీసులు తెలిపారు. 19 ఏళ్ల యువకుడు మోస్తాకిన్ సర్దార్ అనే వ్యక్తిని అరెస్టు చేసామని, కిడ్నాప్ హత్యకు సంబంధించి ఆతడితే కీలకపాత్ర అని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. నిరసనకారులు కర్రలు, చీపుళ్లు చేతపట్టి విధ్వంసాలకు తెగబడటంతో భారీ ఎత్తున పోలీస్ బలగాలు ఆప్రాంతానికి చేరుకుని శాంతిభద్రతలను అదుపు చేసాయి. బిజెపి రాష్ట్ర అద్యక్షుడు కేంద్రమంత్రి సుకాంత మజుందార్ మాట్లాడుతూ ఈ బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసారని శాంతిభద్రతలు క్షీణించినందున మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. కొద్దిరోజుల్లోనే దుర్గాపూజ వేడుకలకు సిద్ధం అవుతున్నాయి. ఈతరుణంలో బాలికలు, మహిళలపై ఇలాంటినేరాలు జరుగుతున్నాయని, సీఎం మమతా బెనర్జీకి పాలనపై పట్టు కోల్పోయారని ఆమె వెంటనే రాజీనామా చేయాలని కోరారు. పోలీసులు మాత్రం పోస్టుమార్టం నివేదిక వస్తేనే అత్యాచారం ధృవీకరించగలుగుతామని, హత్యకోణం నుంచే దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వడోదర, రాజ్‌కోట్ విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ, అక్టోబరు, 5:** దేశంలో వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. తాజాగా గుజరాత్‌లోని వడోదర, రాజ్‌కోట్ విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో సిఐఎస్ఎఫ్ ఇమెయిల్‌కు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే పోలీసులు, బాంబుస్క్వాడ్స్, ఎయిర్‌పోర్ట్ ఉన్నతాధికారులు అక్కడి చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. అయితే దేశంలోని ఇతర విమానాశ్రయాలకు సైతం ఇలాంటి బెదిరింపులు వచ్చినట్లు వడోదర పోలీస్ కమిషనర్ నర్సింహా కమోర్ ధృవీకరించారు. ఈ బెదిరింపుల నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# అద్భుతమైన ప్రగతి సాధించిన శంకర్ ఫౌండేషన్



మధురవాడ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మొదటి అర్ధసంవత్సరం కంటి సేవల్లో అద్భుతమైన ప్రగతి సాధించిన శంకర్‌ఫౌండేషన్ ఉత్తరాంధ్ర జిల్లాలో నాణ్యమైన కంటి వైద్య సేవల్లో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ నాయుడతోట విశాఖ ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు మాసముల్లో తన కార్యకలాపాల అన్ని రంగాలలో అసాధారణ పనితీరును ప్రదర్శించింది. సమాజంలోని అణగారిన వర్గాలకు నాణ్యమైన కంటి సంరక్షణ సేవలను అందించడానికి ఫౌండేషన్ నిబద్ధత అచంచలమైనది ఈ అంకితభావం అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. ఏప్రిల్ సెప్టెంబర్ వరకు మొత్తం 15,714శస్త్రచికిత్సలువివిధ పథకాల కిఆంద 13,714 కంటి శుక్లం శస్త్రచికిత్సలు జరిగాయి. ఈ ఆరు నెలలో లక్షకు పైగా రోగులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇంత అద్భుత పనితీరు ను సాదించిన ఫలితాలను కె బంగార్‌రాజు, డిప్యూటీ జనరల్‌మేనేజర్ ఒకప్రకటనలో తెలిపారు. సామాజిక ఔట్ రీచ్ మొత్తం 276 ఉచిత కంటి వైద్య శిబిరాలు కుగ్రామాలలోనిర్వహించి 17,612కంటి పరీక్షలు చేశారు ఆవిధంగా శకంర్‌ఫౌండేషన్ నిరుపేద రోగులకు ఉచితంగా సేవలు అందిస్తూ సమాజంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది సామాజిక బాద్యత పట్ల రీచ్ కార్యక్రమాలు, కమ్యూనిటీలో స్పష్టంగా కనిపిస్తుంది. శంకర్ ఫౌండేషన్ మద్దిలపాలెం శాఖలో ఓపీ స్క్రీనిర్ 8097 శస్త్రచికిత్సలు 699గాజువాక శాఖలో కంటి పరీక్షలు 3,747 మది రోగుల కు చేశారు. శాస్త్రచికిత్సలు 68మందికి నిర్వహించారు. ఆసుపత్రి అన్నివిభాగాలలో నాణ్యమైన కంటి సేవలను అందించడం ద్వారా ప్రజలకు మరింత చేరువైందిన రాధకృష్ణన్ జనరల్ మేనేజర్ అన్నారు. ఉద్యోగులు డాక్టర్ల నైపుణ్య, నిబద్ధతను ప్రశంసిస్తూ ఆయన దసరా శుభాకాంక్షలను తెలిపారు.

# వనిత వాకర్స్ క్లబ్ పర్యవేక్షణలో మెడికల్ క్యాంప్

మధురవాడ, అక్టోబర్ 5, ప్రభాతవార్త



వనిత వాకర్స్ క్లబ్ పర్యవేక్షణలో రోసి రెడ్డి కళావేదిక నందు మోగా మెడికల్ క్యాంప్ మెడికవర్‌వారి సౌజన్యంతో వైద్య పరీక్షలు బ్లడ్ టెస్ట్ బీపీ టెస్ట్ ఈసీజీ చేపి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. వాకర్స్ క్లబ్ అద్యక్షురాలు జ్యోతికమల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్స్ బి వెంకటేష్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కె.సత్యసాయి చందు చాలా చక్కగా సూచనలు ఇవ్వడం జరిగింది. 80మంది వరకు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. మనవనిత వాకర్ సభ్యులు చాలా మంది వచ్చి ఈకార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. సెక్రటరీ చిన్నారి, ట్రెజరర్ విజయలక్ష్మీ, భ్రమరాంబ, పుష్పలత సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చిన ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ సౌకర్యవంతమైన జీఎస్టీ చెల్లింపులను సాధ్యం చేస్తూ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ పోర్టల్‌తో తన ఏకీకరణను ప్రకటించింది. తక్షణ చెల్లింపు నిర్ధారణలు డౌన్‌లోడ్ చేయదగిన చలాన్‌లను సులభంగా పొందే అవకాశంతో వినియెగదారులు ఇప్పుడు స్పష్టమైన సౌకర్యవంతమైన చెల్లింపుఅనుభవం నుంచి ప్రయోజనం పొందుతారు. ఈ కొత్త ఏకీకరణతో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ కస్టమర్‌లు బ్యాంక్ వినియోగదారు స్నేహపూర్వక రిటైల్ కార్పొరేట్ ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఫ్లాట్ ఫారమ్‌లు దాని దేశవ్యాప్త బ్రాంచ్ నెట్‌వర్క్‌తో సహా వివిధ డిజిటల్ ఛానెల్‌ల ద్వారా జీఎస్టీని చెల్లించ వచ్చు రిటైల్ లయబిలిటీస్ బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ చిన్మయి ధోబ్లే ఇలా మాట్లాడుతూ కస్తమర్ ఫస్ట్ బ్యాంక్‌గా మేము మా కస్టమర్‌లకు సౌకర్యవంతమైన ఉపయోగించడానికి సులభమైన పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉన్నాము. జీఎస్టీ పోర్టల్‌తో ఈ ఏకీకరణ సార్వత్రిక బ్యాంకింగ్ పరిష్కారాలను అందించాలనే మా లక్ష్యం అని అన్నారు. ఈసౌకర్యం ఉపయోగించుకోవాలని కస్టమర్‌లకు ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

# అంగన్వాడి స్కూల్‌కి ఆట వస్తువులు బహూకరణ



అగనంపూడి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

అగనంపూడి బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పల్లా కార్తీక్ ఆడుకునేందుకు బొమ్మలు అందించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు తమ వొంతు సహాయంగా పిల్లలకు ఏదో రూపంగ ముందుకు వచ్చి సహాయం చేస్తే కార్పొరేట్ స్కూల్‌లకి మించి అంగన్వాడి కేంద్రాలను అబివృద్ధి చేయవచ్చు అని చెప్పారు. మీకు ముందు ముందు ఏలాంటి సహాయం కావాలన్న నేను ముందుంట అని హామీ ఇచ్చారు. అంగన్వాడీ టీచర్ తులసి మాట్లాడుతూ ఇప్పటి వరకు అందించేలేదు అడగానే రెండురోజుల వ్యవధిలో మాకు ఈ సహాయం చేసిన కార్తీక్‌కి ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో గ్రామ మహిళలు యువత పాల్గొన్నారు.

# అన్నపూర్ణదేవి అవతారంలో దుర్గమ్మ

అగనంపూడి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



అగనంపూడి జంక్షన్‌లో వున్న శ్రీదుర్గాలమ్మ ఆలయంలో శ్రీ శ్రీ దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా మూడవ రోజున అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారిని కూరగాయాలతో అలంకరించడం జరిగింది. అన్నపూర్ణదేవి అవతారం సందర్భంగా అమ్మవారికి సారె ఊరేగింపు పాత అగనంపూడిలో వున్న బోర్రమాంబ ఇంటివద్ద నుంచి కోలలాటం మేళతాలలతో జంక్షన్‌లో వున్న దుర్గాలమ్మ ఆలయ వరకు ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది.

## గాయత్రీదేవి రూపంలో కన్యకా పరమేశ్వరి

విశాఖపట్నం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

కన్యకారమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మూడవ శనివారం గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఆలయంలోని మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం ,వివిధ రకాల సుగంధద్రవ్యాలు, వివిధ రకాల పండ్లు రసాలతో కలిపి 108 ద్రవ్యాలు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పూలతో, 108స్వర్ణపుష్పాలతో అమ్మవారిని అలంకరించారని ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు అరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు.

**సామూహిక లలితా సహస్త్రనామ పారాయణం, విష్ణుకమల పూజలు..**

ఆలయ మండపంలో ప్రతిష్టించిన వాసవీ కనక దుర్గాదేవికి ఆలయ సంఘ మహిళా సభ్యులు సామూహిక లలితా సహస్త్రనామ పారాయణం గావించారు. సుమారు 200 లమంది మహిలచే విష్ణు కమల పూజల్ని దేవాలయ అర్చకులు, చంద్రమౌళి గంగాధర మల్లేశ్వరశర్మ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కుంకుమ పూజలకు మహిళా సభ్యులు కట్టమూరి ప్రసన్న కె.దంతేశ్వరిపాలూరి స్వర్ణలత, బాదం కమలశ్రీ, కుంచం సత్యవతి, సి.విశాల, సినీ సుజాత, కె.శైలజ, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు నమోదు చేయించుకున్న సుమారు 450 మంది భక్తుల పేరిట పూజాధికాలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్‌లు కడమిశెట్టి వెంకటరమణ, వెదుళ్ళపల్లి శ్రీనివాసరావు, పూసర్ల సంజీవి తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# ఉక్కు ఈడీ (వర్క్స్) కార్యాలయం ముట్టడి

7వ పేజీ తరువాయి..

ప్రకటించారు. ఉక్కు ఉద్యోగులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం యాజమాన్యానికి తగదని అన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా తమ డిమాండ్స్ నెరవేరేవరకూ ఇక్కడ నుంచి కదిలేదిలేదని కార్మికులు మహిళా యువ కార్మికులు 8గంటల తరువాత కూడా అక్కడే బైఠాయించి కూర్చున్నారు. ఎటువంటి అవాంఛీనియం సంఘటనలు జరక్కుండా పోలీసులు సీఐఎస్ఎఫ్ సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**ఉక్కు కార్మికుల ఆర్ధిక ప్రయోజనాలను యాజమాన్యం హరించింది..**

ఉక్కు కార్మికుల ఆర్దిక ప్రయోజనాలను ఉక్కు యాజమాన్యం హరించిందని యువ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఆర్థికప్రయోజనాలు హరించిన యాజమాన్యం ఆందోళనకు సిద్ధమయ్యారు. ఉదయంనుంచే తమకు జరిగిన నష్టంపై ఆందోళనకు దిగారు. సుమారు 7వేల మందికి హెచ్‌ఆర్‌ఏ కట్ చేయడం ఉక్కు టౌన్ షిప్‌లో ఉంటున్న 5వేల మందికి యూనిట్‌కు 8రూపాయలు చొప్పున విద్యుత్ చార్జీలు కట్ చేయడంతో వేలాది రూపాయలు నష్టపోయామని యువ కార్మికులు ఆరోపిస్తున్నారు. ఉక్కు యాజమాన్యం ఏక పక్షంగా ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలపై వేటు వేయడాన్ని కార్మిక వర్గం ఆందోళనకు ఉద్యమించింది. ఇదిలా ఉండగా ఉక్కు యాజమాన్యం తరుపున హాజరైన స్టీల్‌ప్లాంట్ జనరల్ మేనేజర్ ఎం.మధుసూధన్‌రావు ఆందోళనను చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ఆర్దిక సంక్షోభంలో ఉందని, ఉద్యోగులు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్లాంట్ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యం సాదించాక మీ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళనను ఆపేది లేదని ఉక్కు కార్మికులు భీష్మించుకొని కూర్చున్నారు.

# 'ఎస్పీబి లైవ్స్ ఆన్' గానగాంధర్వుడు ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి వేడుక

జగదాంబ,అక్టోబర్ 5, ప్రభాతవార్త



లండన్‌లోని పిన్నర్‌లో 'భగవాన్స్ సోల్‌ఫుల్' 'భగవాన్స్ సోల్‌ఫుల్ ప్రెజెంట్స్ 'ఎస్పీబి లైవ్స్ ఆన్' వేడుక విజయవంతంగా జరిగింది. గాన గంధర్వుడు ఎస్‌పీ బాలసుబ్రహ్మణ్యం 4వ వర్ధంతి సందర్భంగా ఆయన గానస్వరాలను స్మరించుకుంటు 300 మందికి పైగా సంగీత ప్రియులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది లండన్‌లో మూడోసారి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన లాలీవుడ్ ప్లేబ్యాక్ సింగర్ మల్లికార్జున సంగీత ప్రదర్శన ప్రేక్షకులను ఎంతో అలరించింది. ఆయన ఎనర్జిటిక్ స్టేజ్ ప్రెజెన్స్, హృదయానికి హత్తుకునే గానం, అందరినీ ముగ్ధులను చేసింది. ప్రత్యేకంగా, భగవాన్, మల్లిఖార్జున కలిసి ఆలపించిన 'ఝల్లు ఝల్లుమని' (ఇంద్ర సినిమా) పాట ఈ సాయంత్రం ప్రధాన హైలైట్‌గా నిలిచింది. అలాగే మన స్థానిక గాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్‌పిబి మధుర గీతాలను తమ గానంతో ఆలపించి ఈ సంగీత సంబరాన్ని మరింత జ్ఞాపకంగా తీర్చిదిద్దారు. భగవాన్ బోయినపల్లి ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం జీవితాన్ని ప్రతి ఏడాది 'ఎస్సీబి లైవ్స్ ఆన్' కార్యక్రమం ద్వారా జరుపుకుంటు, ఆయన గాన స్మృతిని సజీవంగా ఉంచుతున్నారు. ఈ ఏడాది మూడోసారి లండన్‌లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భగవాన్ బోయినపల్లి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. భగవాన్, ఆయన భార్య రాజేశ్వరి ఈ వేడుకను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 300 మంది సంగీతాభిమానులు, ప్రేక్షకులు చూపించిన ప్రేమ, అభినందన ఈకార్యక్రమాన్ని మరింత స్ఫూర్తిదాయకంగా మార్చాయి. ఎస్పీబి లైవ్స్ఆన్ ఈ మూడో ఏడాదికి లండన్‌లో ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం సంగీతానికి ఇచ్చే గౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈకార్యక్రమం ఎస్పీబి సంగీత స్ఫూర్తిని ఎప్పటికీ మన హృదయాల్లో నిలుపుకుంటూ,ఆయన స్మృతిని సజీవంగా ఉంచుతుందన్నారు.

# అలరించిన భక్తి సంగీత విభావరి

జగదాంబ,అక్టోబర్ 5, ప్రభాతవార్త



పెదవాల్తేరు దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మ వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవ రాత్రుల మహోత్సవాల సందర్భంగా గాయత్రి సంగీత కళాసమితి నిర్వహించిన భక్తి సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం భక్తులను అలరించింది. ఈ సందర్భంగా కొండూరి గాయత్రి పలు భక్తి గీతాలను మధురంగా ఆలపించి ప్రేక్షకులను భక్తిపారవశ్యంవైపు ఓలలాడించారు. అనంతరం ఆలయ ఇఒ కె.గాయత్రి కళాకారిణి కె.గాయత్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి తబలా నర్సింగ్, కీబోర్డు వాసు వాద్యసహకారం అందించారు. వ్యాఖ్యాతగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ వ్యవహరించగా, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన ఉమాదేవి అమ్మవారు

జగదాంబ,అక్టోబర్ 5, ప్రభాతవార్త



డాబాగార్డెన్స్‌లో గల దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీశివరామకృష్ణ దేవాలయం లో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శనివారం ఉమాదేవి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు భార్గవశర్మ సాంప్రదాయ రీతిలో ఘనంగా ప్రత్యేక పూజలు కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహికంగా శ్రీలలితాసహస్రనామం పారాయణం చేసారు. అమ్మవారికి ధూపదీపనైవేద్యాలతో ప్రత్యేకపూజలు న్విహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ రమాభాయి. మన్మదరెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఫ్రెండ్స్ కామెడీక్లబ్ 'వినోదాల విందు-కామెడీ షో'

జగదాంబ,అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఫ్రెండ్స్ కామెడీక్లబ్ ఆధ్వర్యంలో వినోదాల విందు-కామెడీ షోను ఘనంగా నిర్వహించనున్నట్లు ఫ్రెండ్స్ కామెడీక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు యం.వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. విశాఖ హ్యూమర్‌క్లబ్, క్రియేటవ్ కామెడీక్లబ్, విశాఖరత్న కామెడి క్లబ్, హాస్యదర్బార్, హాస్యప్రియ కామెడీక్లబ్, లఘునాటికలు ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గురువు ఎస్.శైలజ కూచిపూడి నృత్యం: అక్షిత, నికేతిని, ఐశ్వర్య, మంజులు పాల్గొంటారు. ముఖ్యఅతిధులుగా కళావేదిక వ్యవస్థాపకులు డా.నందూరి రామకృష్ణ, ట్యాక్స్ కన్సల్టెంట్ తిలక్‌పట్నాయక్, రిటైర్డ్ స్టీల్‌ప్లాంట్ జిఎం బి.మాల్యాద్రి,ఎలక్ట్రో హోమియోపతి డా.పురుషోత్తమ్, ఎడ్వకేట్ పి.పూర్ణచంద్రరావు పాల్గొననున్నారు.

# సినీ రంగంలో తనకంటు ప్రత్యేక ముద్ర వేసుకున్న నటుడు ఏఎన్ఆర్

**-కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహననాయుడు -సినీనటుడు మురళీమోహన్‌కు అక్కినేని స్మారక పురస్కారం**

జగదాంబ,అక్టోబర్ 5, ప్రభాతవార్త



సినీ రంగంలో తనకుంటు ప్రత్యేక ముద్ర వేసుకున్న క్రమశిక్షణ గల నటుడు స్వర్గీయ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అక్కినేని నాగేశ్వరరావని కేంద్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అక్కినేని శతజయంతి వేడుకల్లో ఆయన పాల్గొ న్నారు. అక్కినేని నాగేశ్వరరావు అంటే తనకెంతో ఇష్టమని ఆయన నటించిన చిత్రాలు చూడాల్సిందేనన్నారు. సభాధ్యక్షతవహించిన ఎంపి సిఎం రమేష్ మాట్లాడుతూ చిత్రపరిశ్రమను మద్రాసు నుండి హైదరాబాద్‌కు తీసుకువచ్చిన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుగ్రహీత స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు అని ఎంపి సిఎం రమేష్ పేర్కొన్నారు. తనకు చిన్ననాటి నుండి తన తల్లితో కలిసి అక్కినేని సినిమాలు చూడడం ఎంతో ఇష్టమన్నారు. నేను సుమారు 300 వరకు అక్కినేని సినిమాలు చూసానన్నారు. డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ఎంతో క్రమశిక్షణ కల్గిన వ్యక్తిఅని, అప్పటికి ఇంకా సినీ నటుడు మురళీమోహన్ సినీ రంగ ప్రవేశం చేయలేదన్నారు. అక్కినేని తనదైన శైలిలో చిత్రపరిశ్రమలో ప్రత్యేక గుర్తింపుపొంది,ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచార న్నారు. ముందుగా కిన్నెర ఆర్ట్ థియేటర్స్ వ్యవస్థాపకులు రఘురామారావు మాట్లాడుతూ కిన్నెర ఆర్ట్ థియే టర్స్‌ను తన ముకుంద హస్తవాసితో ప్రారంభించిన సినీ నటుడు మురళీమోహన్‌కు అక్కినేని స్మారక పురస్కా రం అందచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కిన్నెర ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు ఏఎన్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు చిత్రపరిశ్రమకు ఒక దిక్సూచి వంటి వారన్నారు. ఈ సందర్భంగా సినీ నటుడు మురళీమోహన్‌కు అక్కినేని స్మారక పురస్కారం అందచేసారు. తనకు జరిగిన ఈ సన్మానానికి మురళీమోహన్ కృతజ్ఞతలు తెలుపుతూ, అక్కినేనితో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఓలేటి పార్వతీశం, కిన్నెర కార్యవర్గ సభ్యుడు కృష్ణప్రసాద్, లీడర్ దినపత్రిక ఎడిటర్ వి.వి.రమణమూర్తి పాల్గొనగా, వ్యాఖ్యాతగా ఎస్.వి.రామారావు వ్యవహరించారు. కార్యక్రమానికి ముందుగా రోషన్‌లాల్ ఆర్కెస్ట్రా అధినేత, గాయకుడు రాజేంద్రప్రసాద్ తన మధుర గానంతో పలు ఘంటసాల ఆలపించిన సినీ గీతాలను మధురంగా ఆలపించారు. ఆయనతోపాటు గాయని, గాయకులు పలు చిత్రాల్లోని సినీ గీతాలను మధురంగా ఆలపించారు. కార్యక్రమానికి ఎఎన్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీలేఖ

విశాఖపట్నం, అక్టోబర్ 5 ప్రభాతవార్త



జిల్లా ఆర్డీవోగా పి.శ్రీలేఖ శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్‌హరేంధిర ప్రసాద్ ను కలెక్టర్ ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఈమె జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం నుంచి జిల్లాకు వచ్చారు. ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామ పంచాయతీలకు మహర్దశ...!

**15వ పంచవర్ష ప్రణాళిక క్రింద గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల - కూనవరం మండలంలోని 16 -పంచాయతీలకు 52లక్షల 43వేల రూపాయలు విడుదల**

కూనవరం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



2024-25 సంవత్సరానికి గానూ 15వ పంచవర్ష ప్రణాళిక క్రింద గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు కావడం జరిగింది. దీంతో గ్రామ పంచాయతీలకు మహర్దశ పట్టనుంది. గత ప్రభుత్వ హాయాంలో ఈ నిధులను వేరే విధంగా మళ్లించే వారు. అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు గానూ 52 లక్షల 43వేల రూపాయల నిధులు విడుదల కావడం జరిగింది. గ్రామ పంచాయతీల వారీగా కూనవరం గ్రామ పంచాయతీకి 9,24,337 రూపాయలు, కూటూరు గ్రామ పంచాయతీకి 3,19,119 రూపాయలు, లింగాపురం గ్రామ పంచాయతీకి 1,43,383 రూపాయలు, కొండ్రాజుపేట గ్రామ పంచాయతీకి 3,07,257 రూపాయలు, కరకగూడెం పంచాయతీకి 3,34,894 రూపాయలు, కాచవరం గ్రామ పంచాయతీకి 2,06,454 రూపాయలు, జగ్గవరం గ్రామ పంచాయతీకి 2,88,082 రూపాయలు, చూచిరేవులగూడెం గ్రామ పంచాయతీకి 4,30,896 రూపాయలు, చిన్నార్కూర్ గ్రామ పంచాయతీకి 1,70,144 రూపాయలు, అభిచర్ల గ్రామ పంచాయతీకి 1,70,144 రూపాయలు, మర్రిగూడెం గ్రామ పంచాయతీకి 1,35,429 రూపాయలు, పెదార్కూర్ గ్రామ పంచాయతీకి 5,45,382 రూపాయలు, పోచవరం గ్రామ పంచాయతీకి 3,19,003 రూపాయలు,రేగులపాడు గ్రామ పంచాయతీకి 2,75,849 రూపాయలు, టేకుబాక గ్రామ పంచాయతీకి 74,172 రూపాయలు, వెంకటాయపాలెం గ్రామ పంచాయతీకి 4,38,352 రూపాయలు విడుదల కావడం జరిగింది. ఈ నిధులతో గ్రామ పంచాయతీలలో మౌళిక సదుపాయాలు సమకూర్చేందుకు, త్రాగునీరు, పారిశుధ్య పనులకు, చిన్న రోడ్ల నిర్మాణాలకు, మరియు విద్యుద్దీకరణ పనులకు వినియోగించ వచ్చునని మండల ఈఓపిఆర్అండ్ఆర్‌డి రామాంజనేయ ప్రసాద్ తెలిపారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేయాలి..

గాజువాక, అక్టోబర్ 5, ప్రభాతవార్త

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ మొండిగా ముందు పోతున్న కేంద్ర ప్రభుత్వానికి కూటమి పార్టీలు తమ మద్దతు ఉపసంహరిస్తున్నట్లుగా ఢిల్లీ పర్యటనకు వెళ్తున్న ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించాలని ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వీవీ రమణమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం పౌరగ్రంధాలయంలో ప్రజా సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను భేషరతుగా విరమించి ప్రభుత్వ రంగంలోనే దానిని కొనసాగించాలని సొంత గనులు కేటాయించి, విశాఖ ఉక్కుకు రూ.10వలే కోట్ల నిధుల్ని వర్కిర్ కేపిటల్‌గా కేటాయించాలనే డిమాండ్లతో కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అక్టోబర్ 2న ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ నిర్వహించిన సభలో ప్రతిపాదించిన తీర్మానాలను అమెదించడం జరిగిందన్నారు. ఈ తీర్మానంలో ప్రతిపాదించిన అంశాలకు వ్యతిరేకంగా స్టీల్‌ప్లాంట్ ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి మోధీ ప్రభుత్వం సన్నాహాల్ని వేగవంతం చేస్తోందన్నారు. అందులో భాగంగానే 4290మంది కాంట్రెక్ట్ కార్మికుల్ని రాత్రికి రాత్రే తొలగించే ప్రయత్నం చేసిందని 500మంచి అధికారుల్ని ఛత్తీస్‌గఢ్‌లోని నగర్‌నార్ ఫ్యాక్టరీకి బదిలీ చేసిందని మరో 2500మంది ఉద్యోగుల్ని వీఆర్ఎస్ ద్వారా బయటకు పంపేందుకు నిరణయించిందని గుర్తు చేశారు. వీటన్నింటికి వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలువరించేందుకు కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టో గుర్తుందా...?కూటమి పార్టీలలో ప్రధాన భాగస్వామ్య పక్షాలైన టీడీపీ జనసేన పార్టీలు ఇటీవల ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణను ఆపుచేయిస్తామని చేస్తామంటూ మేనిఫెస్టోలో ప్రకటించాయని రమణమూర్తి గుర్తు చేశారు. దానికి కటుట్బడి కూటమి పార్టీల నిర్ణయాలు చేయాలని ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. స్టీల్‌పాల ంట్ ప్రైవేటీకరణ ఆపక పోతే తమ మద్దతును ఉసంహరిస్తామని టీడీపీ, జనసేన తరుపున చంద్రబాబు ఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనవరి 27న లక్ష మంది ప్రజలతో భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఉక్కు పరిరక్షణ కోసం విశాల ఐక్య ప్రజా ఉద్యమ నిర్మాణానికి ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఉద్యమాన్ని పట్టించకోకుండా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తోందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై ఇప్పుడు కూటమి పార్టీలు మౌనం పాటిస్తున్నాయని మండిపడ్డారు. ప్రైవేటకరణ ఆగిపోయంది కాని కొంతమంది పక్కదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వంటి వారు మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటన సందర్భంలో స్టీల్‌ప్లాంట్ ఇష్యూని కేంద్ర ప్రభుత్వం దృష్టి కి తీసుకుని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్ ప్లాంట్ యువ కార్మికులు అచ్చిబాబు మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం ప్రైవేటీకరణకు అనుకూలంగా వ్యవహరించిందని కాపాడుతామని చెప్పిన కూటమి బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. ఉక్కు కార్మికులు తమ పోరాటాన్ని మరింత విస్తృతం చేయాల్సిన పరిస్దితి వచ్చిందని తెలిపారు స్టీల్‌ప్లాంట్ ను కాపాడే అవకాశం టీడీపీ జనసేన పార్టీలకు ఉన్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసమే బీజేపీలో కులుస్తున్నామని చెప్పిన జనసేన టీడీపీ నేడు ఎందుకు ఆ పని చేయడం లేదని ప్రశ్నించారు. రక్షించలేనప్పుడు బీజేపీతో పొతుత నుంచి బయటకు రావాలని ఆ పార్టీ నేతలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంలోని మోడీతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మీ, విశాఖ సిటిజన్‌ఫోరం ప్రెసిడెంట్ పీఎస్ తిలక్, న్యాయవాదులు కే ఎస్ చలం, సూర్య ప్రకాష్, భారతనాస్తిక సమాజం తరుపున జే రవి, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటలక్ష్మి, విద్యా పరిరక్షణ కిమటి తరపున రామచంద్ర కిషోర్ మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం నగర కన్వీనర్ ఈసర లక్ష్మీ, భీమసేన వార్ తరపున కె చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యం**

7వ పేజీ తరువాయి..

పి.ప్రేమ ప్రసన్నవాణి, బీజేపీ భీమిలి ఇంచార్జి రామానాయుడు, టిడిపి నాయకులు గాదువెంటప్పటు, డిఎస్ రాజరు గంటానూకరాజు వై.అనిల్‌ప్రసాద్ పాసి నరసింగరావు,గరికిన ఎల్లాజీ ఉప్పాడ రాము సీరపురమణ, పాల్గొన్నారు.


## ధాన్యలక్ష్మీ అలంకరణలో శ్రీకనకమహాలక్ష్మీ దర్శనం

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

నగరంలోని బురుజుపేటలో వేలసిన శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవములో భాగంగా శనివారం శ్రీ అమ్మవారు ధన్యాలక్ష్మీ అంకారంలో టడ్డూల పూజ నిర్వహించారు. పి జగదీష్ లక్ష్మీ దంపతులు ఉభయదాతలుగా 75000 లు చెల్లించి లడ్డూల పూజలో పాల్గొన్నారు. నేటి ధాన్యలక్ష్మీ అలంకరణకు అలంకరించిన పట్టు చీరలు లక్ష్మి షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు సమర్పించారు. ఆదివారం శ్రీధైర్యలక్ష్మీ అలంకారంములోగల అమ్మవారికితులసి దళార్చన జరపబడును. ఈకార్యక్రమంలో ఆలయ ఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారిణి కె శోభారాణి సహాయ కార్యనిర్వహాణాధికారి కె తిరుమలేశ్వర రావు పర్యవేక్షకులు టి తిరుపతిరావు, కె పద్మజ వేదపండితులు అర్చకులు పాల్గొన్నారు.

## ఎస్.ఎన్.పాల్‌కు కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోవాలి

విశాఖపట్నం, అక్టోబర్ 5 ప్రభాతవార్త



హిందూ వాదినని శారదాపీఠాధిపతిని అంటూ మోసం చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి కు గత ప్రభుత్వం కేటాయించిన భూమిని కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. స్వాధీనం చేసుకున్న భూమిని విశాఖలోని పాత్రికేయులకు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆన్లైన్‌ద్వారా కూడా అప్లై చేసుకున్నారని ఇదే అంశంపై శనివారం భీమిలీ ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు కు బి.వి.రామ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హిందూ మతం పేరుతో ప్రజల్ని నమ్మించి మోసం చేస్తున్న నయవంచకుడని ఆయన తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వానికి తొత్తులా వ్యవహరించారని అన్నారు. అందుకే రామతీర్థంలో శ్రీరామ విగ్రహానికి శిరచ్ఛేదం జరిగినా కనీసం స్పందించలేదని ప్రస్తావించారు. ఈ క్రమంలోనే వైఎస్ జగన్ సర్కారు. ఎస్.ఎన్.పాల్ కు భీమిలీ 15 ఎకరాల భూమిని ధార దత్తం చేసిందని పేర్కొన్నారు. తాజాగా తిరుపతిలో లడ్డు అపవిత్రమైందని వార్తలు వినవస్తున్న నేపథ్యంలో కూడా కనీసం ఆయన స్పందించలేకపోయారన్నారు. అందుకే ఈ విషయంలో స్పందించాలని అసలు హిందువో కాదో స్పష్టం చేయాలని తాను 48 గంటల గడువు ఇచ్చినా హిందుత్వాన్ని నిరూపించ లేకయారన్నారు. పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను మానవతావాదినని చెపుతుండడాన్ని బీవీ రామ్ తప్పు పట్టారు. టిడీపీ 8వ వార్డు అధ్యక్షులు సిహెచ్ గోపి తదితరులు పాల్గొన్నారు.



## అద్దేపల్లి సుభద్రమ్మకు ఘన నివాళి

జగదాంబ,అక్టోబర్ 5, ప్రభాతవార్త

ప్రముఖ వ్యాపారవేత్త, హోటల్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు సాగర్ లాడ్జి అధినేత అద్దేపల్లి సుభద్రమ్మ (90) శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం వద్ద గల వారి స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. గత పదిరోజులుగా చిన్నపాటి అస్వస్థతకు గురై నేడు ఇంట్లోనే కాలంచేసారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈరోజు ఉదయం జ్ఞానాపురం వద్ద గల శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వమించారు. వీరి మృతికి అన్నమాచార్య భావనావాహిని వ్యవస్థాపకురాలు డాక్టర్ శోభారాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఆర్యవైశ్యసంఘాల ప్రతినిధులు,వివిధ హోటల్స్ అధినేతలు సంతాపం తెలిపి వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థించి సానుభూతి తెలిపారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్‌డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,

**ఋణగ్రహీత'ల చిరునామా:** మెస్సర్స్ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న **ప్రొప్రయిటర్ : శ్రీ వైష్ణవ శ్రీనివాస,** తండ్రి : ఎమ్. చాంద్ వైష్ణవ, ఫ్లాట్ నెం.ఎ/3/5, సర్వే నెం.73, బ్లాక్ బి, ఎపిఐఐసి ఏరియా, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటో నగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530012. **శ్రీ వైష్ణవ శ్రీనివాస,** తండ్రి : ఎం.చాంద్ వైష్ణవ, ఫ్లాట్ నెం.508, నాల్గవ అంతస్తు, సూర్యటవర్స్, యస్.నెం.45/39, ప్లాటు నెం.10, 11 & 12, డోర్ నెం.3-299/13/40, హాస్పిటల్ రోడ్డు, ప్రశాంతినగర్, వార్డు నెం.56, గల్లవానిపాలెం, అగనంపూడి గ్రామం, గాజువాక, విశాఖపట్నం-530046.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.29-09-2022న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 28-09-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,59,31,995/-** (అక్షరాల ఒక కోటి యాభై తొమ్మిది లక్షల ముప్పై ఒక వేల తొమ్మిది వందల తొంభై అయిదు రూపాయలు మాత్రమే) + **తేది.29.09.2022** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.31.01.2023న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.05-02-2023న (ఆంధ్రజ్యోతి : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు)** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.29-09-2022న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**పార్ట్-1 :** ప్రత్యేకించి మొదటి ఛార్జ్ కలిగిన సంస్థ యొక్క మొత్తం స్టాక్సు మరియు స్వీకరించదగినవి ప్లాంట్ & మెషినరీ, పరికరాలు మరియు ఇతర ఛార్జ్ చేయదగిన ప్రస్తుత ఆస్తులు.

**పార్ట్-2 : ఆస్తి షెడ్యూల్:** గాజువాక జోన్-5, అగనంపూడి గ్రామం, గల్లవానిపాలెం, వార్డు నెం.56, ప్రశాంతి నగర్, ఆసుపత్రి రోడ్డు, సర్వే నెం.45/39, ప్లాటు నెం.10, 11 & 12లోని 1226.93 చ॥గ॥లులో 33 చ॥గ॥లు లేదా 27.59 చ॥మీ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు సూర్యటవర్స్, నాల్గవ అంతస్తు (జి+4)లోని 1105 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో కలిపి) ఫ్లింత్ ఏరియాతో డోర్ నెం.3-299/13/40తో గల ఫ్లాట్ నెం.508 శ్రీ వైష్ణవ శ్రీనివాస, తండ్రి: చాంద్ వైష్ణవ గారి పేరున కలదు. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.53/2020, తేది.07.01.2020, ఎస్ఆర్ఓ లంకెలపాలెం ప్రకారం). ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఫ్లాట్ నెం.507, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **మొత్తం భవనంకు హద్దులు : తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ప్లాటు నెం.6, 7, 8, 9, 9ఎ.

తేది: 05-10-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ధాన్యలక్ష్మీ అలంకరణలో శ్రీకనకమహాలక్ష్మీ దర్శనం



6లో


## గాయత్రీదేవి రూపంలో కన్యకా పరమేశ్వరి



6లో

వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రులు

# ఉక్కు ఈడీ (వర్క్స్) కార్యాలయం ముట్టడి



హెచ్ఆర్ఏ నిలిపివేత, క్వార్టర్స్ విద్యుత్ చార్జీల పెంపుపై ఆందోళన -రాత్రి 8గంటలు దాటినా కొనసాగుతున్న బైఠాయింపు

**గాజువాక, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

విశాఖ ఉక్కు ఈడీ (వర్క్స్) కార్యాలయాన్ని ఉక్కు ఉద్యోగులు ముట్టడించారు. ఉక్కు ఉద్యోగులకు హెచ్ఆర్ ఏ (హౌస్‌రెంట్ ఎలవెన్స్) నిలిపివేత ఉక్కునగరంలో నివసిస్తున్న కార్మికుల విద్యుత్ చార్జీల భారీగా పెంపు వంటి అంశాలను వ్యతిరేకంగా శనివారం ఉక్కు ఈడీ (వర్క్స్) కార్యాలయం వద్ద ఉక్కు కార్మికులు చేపట్టిన ధర్నా ఉద్రిక్తత కు దారితీసింది. ప్రధానంగా యువ కార్మికులు యువ మహిళా కార్మికులు సైతం తామే ముందుండి ధర్నాల్లో పాల్గొనడం విశేషం ఉదయం 9గంటల నుంచి మొదలైన ధర్నా రాత్రి 8గంటల వరకుఆ కొనసాగుతూనే ఉంది. కాగా, సాయంత్రం సమయంలో ఉక్కు పర్సనల్ ఉన్నతాదికారులు ధర్నా వద్దకు వచ్చి ఉద్యోగులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం ఉక్కు కర్మాగారం ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఆర్థం చేసుకోవాలని కోరారు. పరిస్థితులు చక్కబడిన తరువాత అన్ని సౌకర్యాలు పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తామని చెప్పినా కార్మికులు వినక పోవడంతో వారు వెనుతిరిగి వెళ్లిపోయారు. కాగా, ఉక్కు పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ మంత్రి రాజశేఖర్ జె అయోధ్యారామ్ తదితరులు ధర్నా వద్దకు వచ్చి తమ మద్దతు మిగతా 6లో

## ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించిన రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్



**గాజువాక, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మంగళగిరిలోనీ టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. వివిద ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు వృద్ధులు వికలాంగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం చాలావరకు సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు మిగిలిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

## అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యం

### రూ.57లక్షల రోడ్లు డ్రెయిన్లకు శంకుస్థాపన చేసిన గంటా



**భీమిలి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

జీవీఎంసీ భీమిలి జోన్‌లో సీసీ రోడ్డు డ్రెయిన్ల నిర్మాణానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు శనివారం శంకుస్థాపన చేశారు. నగరం పాలెంలో రూ.19.5లక్షలు, కాపులుప్పాడలో రూ.19లక్షలు నిడిగట్టులో రూ.19లక్షలతో వీటి నిర్మాణం చేపట్టనున్నారు. ఈసంద్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత నిస్తూ ముందుకు వెళ్తుందన్నారు. విశాఖ ను దేశంలోనే టాప్ 5నగరాల సరసన చేర్చాలని ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో జోలన్ కమిషనర్ మిగతా 6లో

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేయాలి..

కేంద్రానికి మద్దతు ఉపసంహారిస్తున్నట్లు టిడీపీ, జనసేన పార్టీలు ప్రకటించాలి -ప్రైవేటీకరణ ఆపకపోతే 1లక్ష మందితో జనవరి 27న ఉద్యమం : ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వివి రమణమూర్తి



6లో

## చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీగా డిఎల్‌పురం ఎంపిక


### త్వరలో పర్యటించనున్న జాతీయ బృందం -ఏర్పాట్లు పర్యవేక్షించిన డిపిఓ శిరీషరాణి



**నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

జిల్లాలోని చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయితీగా మండలంలోని డిఎల్‌పురం ఒక్క గ్రామాన్ని గుర్తించింది. ఈ గుర్తించిన డీఎల్‌పురం గ్రామాన్ని సంబందించిన వనరులు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల పనీతీరు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై జాతీయ స్థాయి బృందం ఒకటి రెండు రోజుల్లో ఆ గ్రామాన్ని సందర్శించనుంది సంబందించి ముందస్తుగా జిల్లా పంచాయితీ అధికారి శిరీషరాణి శనివారం గ్రామంలో పర్యటించి అక్కడున్న అంగన్వాడీ పాఠశాల సిబ్బంది గ్రామస్తులతో మాట్లాడారు. ఇదిలా వుండగా ఎండో దెందుకూరి సీతారామరాజు ఇన్చార్జి ఈఓఆర్‌డి మజ్జి శ్రీనివాసరావు కార్యదర్శి నరసింహారావు తదితరులకు జాతీయ బృందం పర్యటనపై డిపిఓ పలు సూచనలు చేశారు.


## ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరం : జిల్లా రెవెన్యూ అధికారి దయానిధి



**అనకాపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని జిల్లా వెవిన్యూఅధికారి బి దయానిధి తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిదులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2025 సంబందించిన ఇంటింటికి ఓటరు జాబితా తనిఖీ 99.89శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1290276 ఓటర్లు ఉన్నారని వారిలో 1288801 ఓటర్లను ధృవీకరించడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 29వ తేదీన డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రకటిస్తారని ఓటరు జాబితాకు సం బందించిన అభ్యంతరాలుంటే తెలియజేయా లని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మార్పు చేర్పులకు సంబందించి జిల్లాలో 1529 పోలింగు కేంద్రాలు ఉన్నాయని మాడుగుల నియోజకవర్గం నుంచి నాలుగు, నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ఏడు పోలింగు కేంద్రాల లోకేషను మార్పునకు ప్రతిపాదనలు వచ్చా యని 11పోలింగు స్టేషన్ల లోకేషన్లు మార్పుకొరకు ఎన్నికల కమిషనుకు ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు తెలిపారు. 2025సంవత్సరం జనవరి 1 వ తేదీన నాటికి 18ఏళ్లు నిండిన ఓటర్ల అర్హత కలిగిన పౌరులందరూ అంతకు ముందు సందర్భాలలో నమోదు చేసుకోలేకపోయిన వారు తమ దరఖాస్తులను ఈనెల 29 నుంచి నవంబర్ 28వకు నమోదు అభ్యం రాలు దిద్దుబాట్లు కోసం దాఖలు చేసుకోవచ్చునని తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో నవంబర్ 9, 10, 23, 24 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్ర మాలు నిర్వహించబడతాయిని ఈ ప్రత్యేక ప్రచార రోజులలో ముసాయి దా ఓటర్ల జాబితాతో పాటు సంబంధిత పోలింగ్ స్టేషన్లు ఓటరు జాబితాలను పరిశీలించి సవరణలు మొదలైన వాటిని గుర్తించి దరఖాస్తు ను స్వీకరించడానికి, దరఖాస్తుదారులకు మార్గనిర్దేశం చేయడానికి పోలింగ్ స్టేషన్లో వారి సందేహాలు నివృత్తి చయడానికి పోలింగ్ స్టేషన్ బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు ప్రత్యేక ప్రచార కార్యక్రమం సమయంలో ప్రజలకు అవగాహన కల్పించి ఓటరు జాబితా పరిశీలించుకొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఒక కుటుంబం ఓట్లు వేరువేరు పోలింగ్ కేంద్రాలలో ఉంటున్నాయని దాని వలన ఓటింగు సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకడోర్ నెంబరులో గల ఓట్టు ఒకే పోలింగు కేంద్రంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 1500ఓటర్లకు ఒక పోలింగ్ కే ంద్ర ఏర్పాటు చేస్తున్నారని దానివలన ఓటింగు చాలా సమయం పడుతుందని కొన్ని చోట్ల రాత్రి 12గంటల తరువాత కూడా ఓటింగు జరుగుతుందని చాలా సమస్యలు వస్తున్నాయని కావున పోలింగు కేంద్రానికి 1000 నుంచి 1200ఓటర్లు ఉండే విధంగా మార్పులకు ప్రతిపాదనలు చేయాలని కొరారు. ఈసమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంటు ఎస్ ఎస్ వి నాయుడు తెలుగుదేశం పార్టీ ప్రతినిది మళ్ళ గణేష్ బిజెపి ప్రతినిధి పి నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మీసాల సుబ్బన్న వైఎస్ఆర్సీపీ ప్రతినిది ఎం జానికరామరాజు, ఆప్ పార్టీ ప్రతినిధి కె హరినాదబాబు, సిపిఎం ప్రతినిధి గంటా శ్రీరాం పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న ఆలయంలో రాజాధిరాజ వాహనంలో తిరువీధి సేవ



**నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదా చార్యులు మధ్నాహ్నం రాజాది రాజవాహనంపై తిరవీధి సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గోవింద నామస్మరణతో ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయం మారు మ్రోగింది.

## జిల్లా విజన్-2047కు సహకరించండి : జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్‌కుమార్





8లో

## ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను ఉచిత గ్యాస్ కొరకు ఆన్‌లైన్ చేయాలి



వి.ఆర్.పురం, అక్టోబర్, 05, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇవ్వ తలపెట్టిన ఉచిత గ్యాస్ పథకానికి, కేవలం హెచ్.పి గ్యాస్ కనెక్షన్ల వరకే ఆన్లైన్ చేస్తున్నారని, ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను సైతం ఆన్లైన్ చేసి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని, శనివారం వైసిపి నాయకులు పిట్టా రామారావు, కోటం జయరాజులు కోరారు. ఉచిత గ్యాస్ కొరకు ఆన్లైన్ చేస్తున్నవారు ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను ఆన్లైన్ చేయటం లేదంటు, వెనక్కి పంపిస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో ఇప్పటి వరకు ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను వినియోగిస్తున్నవారు, ప్రభుత్వం ఇచ్చే ఉచిత గ్యాస్ తమకు వర్తిస్తుందో? లేదో అంటు ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. అధికారులు స్పందించి, ఉచిత గ్యాస్ కొరకు చేస్తున్న ఆన్లైన్ లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జంపపాలెంలో విరబూసిన దసరా పండుగ శోభ







ఎలమంచిలి, అక్టోబర్, 05, ప్రభాతవార్త

సీతమ్మ వాకిట్లో సిరిమల్లెచెట్టు....ఏదయా మీదయా మామీద లేదు... అంటూ జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దసరా బాణాలను చేతబూని గ్రామంలో తిరగటం గ్రామస్తులందిరినీ ఆకట్టుకొంది. ఎప్పుడో పూర్వకాలంలోని సంప్రదాయాన్ని, జంపపాలెం ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు యాజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులు తిరిగి నెలకొల్పారు. గతంలో ఉపాధ్యాయులు దసరా సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరినీ తోడ్కొని, విద్యార్థులందరి ఇళ్లకు తిరిగి దసరా పాటలు, పద్యాలు పిల్లలచే పాడించేవారు. చివరిలో జయీభవ... దిగ్విజయీ భవ అంటూ ప్రతి దసరా పాట ముగిసేది. ఆ సమయంలో ప్రత్యేకంగా చేయబడిన దసరా బాణాలకు అమర్చిన గిలకలలో పూలు వేసి, అవి విద్యార్థులందరి మీదా, తల్లిదండ్రుల మీదా పడేలా బాణం సంధించేవారు. ఉధ్యాయులు, పిల్లలందరినీ దీవించేవారు. హాజరైన పిల్లలందరికీ, ఆ గృహస్థులు పప్పు బెల్లాలు, మిఠాయిలు వగైరాలను పంచేవారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో సామాజిక స్పృహ పెరుగుతుంది. పాఠశాలకు మరియు సమాజానికి మధ్య మంచి సంబంధం ఏర్పడుతుంది. విద్యార్థులు దసరా పాటలు, పద్యాలు నేర్చుకోవటం, తోటి విద్యార్థులతో కలసి మంచి కార్యక్రమాల్లో పాల్గొనటం వంటివి అలవరచు కుంటారు. దీనివలన వారు విపరీతమైన మొబైల్ ఫోన్ వాడకం వంటి వ్యసనాలకు దూరం కావడమే కాకుండా, మొబైల్ ఫోన్ ను మంచి విషయాలు తెలుసుకునే విధంగా ఎలా వినియోగించ వచ్చో కూడా నేర్చుకుంటారు. ఇలాంటి సంప్రదాయాన్ని మరలా జంపపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రారంభించారు. జంపపాలెం గ్రామములో వీధులలో తిరుగుతూ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, దసరా పాటలను పాడుతూ, దసరా బాణాలతో పూలు వెదజల్లుతూ, అందరినీ అలరించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిని చూసి, చాలా మంది గ్రామస్థులు వారి చిన్న నాటి దసరా సంబరాలను మరలా గుర్తుకు తెచ్చుకున్నారు. కొంతమంది గ్రామస్థులు చిన్ననాటి దసరా పాటలను గుర్తుకు తెచ్చుకొని మరీ పాడారు. విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, కమిటీ చైర్మెన్ శ్రీ కనకా రావు, సభ్యులు, తల్లిదండ్రులు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైల్డ్ లైఫ్ వీక్ వేడుకలు సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు..






ఎలమంచిలి, అక్టోబర్, 05, ప్రభాతవార్త

పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటవీ శాఖ శాఖ వారి ఆధ్వర్యంలో వైల్డ్ లైఫ్ వీక్ వేడుకలు సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు ఈ పోటీలు ఎలమంచిలి అటవీ రేంజ్ అధికారి జి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు మొదటి బహుమతి రెండవ పొందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి చంద్రశేఖర్, జువాలజీ హెచ్ ఓ డి డిపార్ట్మెంట్ ఏ అర్జున్ అప్పారావు, జువాలజీ లెక్చరర్ డాక్టర్ కే సుజాత, ఫారెస్ట్ సెక్షన్ అధికారి బివి రమణ, షేక్ సుకూర్, బీట్ స్టాఫ్ వేణుకుమారి లావణ్య పాల్గొన్నారు

## విశ్వాసం పెరగాలంటే సరైన వేదిక అవసరం

**విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించండి - విజయం ఆలస్యం కావచ్చు కానీ రావడం పక్కా**
**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్**





అరకులోయ, అక్టోబర్, 05 ప్రభాతవార్త

మన మీద మనకి విశ్వాసం పెరగాలంటే సరైన వేదిక అవసరమని , విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ పేర్కొన్నారు. మండలంలోని యండపల్లివలస ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో రాష్ట్రం లోని 28 ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన ఐదవ రాష్ట్రస్థాయి సాంస్కృతిక సాహిత్య ఉత్సవం ముగింపు వేడుకలకు శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి వో అభిషేక్ మాట్లాడుతూ అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక సాహిత్య ఉత్సవాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. . గిరిజన విద్యార్థులకు కళలు, సాంస్కృతిక సాహిత్య రంగంలో ఎంతో ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు ఏ రంగంలో ఆసక్తి కలిగి ఉందో గుర్తించి ఆ దిశ గా ప్రోత్సహించాలని సూచించారు. గిరిజన విద్యార్థులు తెలుగు చిత్ర పరిశ్రమంలో స్థానం సంపాదించే అంత ప్రతిభ ఉందని చెప్పారు. మన మీద మనకి విశ్వాసం పెరగాలంటే సరైన వేదిక ఉండాలని చెప్పారు. ప్రయత్నిస్తే విజయం ఆలస్యం కావచ్చు కానీ తప్పకుండా వస్తుందని చెప్పారు. విద్యార్థులు సాంస్కృతిక సాహిత్య ఉత్సవాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విద్యార్థులకు రివార్డులు కన్నా గుర్తింపు ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతోపాటు, క్రీడలు సాంస్కృతిక రంగం సాహిత్య రంగాలపై ఆసక్తి పెంచుకోవాలని చెప్పారు. విద్యార్థులను ప్రోత్సహించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. రానున్న రెండేళ్లలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని చెప్పారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాయన్నారు. చింతపల్లి, పెదబయలు, అరకులోయ ఈఎంఆర్ఎస్ పాఠశాలను ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభించారని చెప్పారు. హుకుంపేట, అనంతగిరి ఈ ఆర్ ఎస్ పాఠశాలల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారని చెప్పారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుకులం జాయింట్ సెక్రటరీ ఎం రమణమూర్తి, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉప సంచాలకులు ఎల్.రజని గురుకులం ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి, ఈ ఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ భాస్కరరావు, ఏపీ ఆర్జె సి ప్రిన్సిపల్ వెంకట నాయుడు , రాష్ట్రవ్యాప్తంగా 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ పాపి నాయుడుకు సత్కారం



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 05, ప్రభాతవార్త

మండలంలోని గుంటసీమ ఆటో, జీప్ యూనియన్, నాయకులందరూ కలిసి శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ పాపి నాయుడును పోలీస్ స్టేషన్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి యూనియన్ నాయకులు ఎస్ ఐ పాపి నాయుడును సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మహేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## యోగ ఛాంపియన్ షిప్‌లో పతకం సాధించిన మహిళా కానిస్టేబులును అభినందించిన జిల్లా ఎస్పీ

**జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన అచ్యుతాపురం మహిళా కానిస్టేబులు ముడిల నిర్మల**

అనకాపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త



ఇటీవల చత్తీస్గడ్ రాష్ట్రం, భిలాయి లో నిర్వహించిన ఆలిండియా పోలీసు యోగా ఛాంపియన్షిప్ పోటీలలో అచ్యుతాపురం కు చెందిన మహిళా కానిస్టేబులు ఎం. నిర్మల కాంస్య పతకం సాధించింది. ముడిల నిర్మల 2014 బ్యాచ్ మహిళా కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు శాఖలో భర్తీ అయ్యారు. ఈమె శ్రీకాకుళం వాస్తవ్యురాలు. జిల్లాలో చోడవరం, మునగపాక, ఇప్పుడు అచ్యుతాపురం మహిళా కానిస్టేబులు గా పని చేస్తున్న ఎం.నిర్మల ఇటీవల చత్తీస్ ఘడ్ రాష్ట్రం భిలాయి లో జరిగిన ఆలిండియా పోలీసు యోగాశనాల ఛాంపియన్ షిప్ 2024-25 పోటీల్లో పాల్గొని, కాంస్య పతకం సాధించారు. బ్రాంజ్ మెడల్ సాధించిన నిర్మల ను జిల్లా ఎస్పీ దీపిక జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నిర్మల ను ప్రత్యేకంగా అభినందించి, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, మరిన్ని జాతీయ స్థాయి పతకాలు సాధించాలని అభిలషించారు. జాతీయ స్థాయిలో పతకం సాధించిన నిర్మల ను పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ భర్త గుణరాజు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయిషా



అనకాపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంభిక అమ్మవారిని అనకాపల్లి నూతన ఆర్డీవో షేక్ ఆయిషా శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా వుందన్నారు. అనంతరం ఆమెకు పండితులు ఆశీర్వచనాలు అందించి ప్రసాదాలు, అమ్మవారి చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారు

అనకాపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త



గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగ శనివారం మూడవ రోజు అమ్మవారు శ్రీ గాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి అలంకరణను ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో. ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాంద్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ ఆర్ జిల్లా పాడేరులో బీజేపీ సభ్యత్వ నమోదు ముమ్మరం:

**బీజేపీ మైనారిటీ మోర్చారాష్ట్ర సభ్యత్వ సహ ప్రముఖ్ రవికుమార్ పెనుమాక**

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం లో బీజేపీ సభ్యత్వం ముమ్మరం చేసినట్టు బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర సహ ప్రముఖ్ రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి రవికుమార్ పెనుమాక శనివారం ఒక ప్రకటన లో తెలిపారు, శనివారం పాడేరు మండల సభ్యత్వ ప్రముఖులు కుడుముల వెంకట రమణ, లకే బాలయ్య దొర (రిటైర్డ్ ఆర్మీ ఇంజనీర్)ఆధ్వర్యంలో రవికుమార్ పెనుమాక ఎస్ బొడ్డాపుట్ ,సోళముల,లో బీజేపీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎస్ బొడ్డా పుట్ లో బీజేపీ బీజేపీ సభ్యత్వం మొబైల్ ఫోన్ ద్వారా సభ్యులు గా నమోదు చేశారు,ఈ నెల 15 తేదీ వరకు అన్ని వర్గాలు ప్రజలు 18 ఏళ్ళు నిండిన వారు బీజేపీ ఆన్లైన్ సభ్యత్వ నంబర్ 88 00 00 2024 నంబర్ కి మిసిడ్ కాల్ ,నమో యాప్ ద్వారా బీజేపీ సభ్యులు గా చేరవచ్చని రవికుమార్ తెలిపారు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేడు దేశంలో ప్రతి రైతులకు 2000 రూ కిసాన్ సమ్మన్ నిధులు రైతులకు ఖాతాలో జమ చెసారని ప్రజలు నేడు గ్రామాల్లో ప్రతీ రైతు గ్రామాల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మోడీ పథకాలను చెప్పుకుంటున్నారు అని తెలిపారు, ఉపాధి హామీ పథకం ద్వారా అనేకమంది ఉపాధి పొందుతూ ఉన్నారని తెలిపారు, అదేవిధంగా కార్మికుల కు కనీస వేతనాలు పెంచారని గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ప్రతీ ఒక్కరు కి ఐదు కేజీ ల ఉచితంగా దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు అని రవికుమార్ తెలిపారు, ప్రతీ గ్రామంలో బీజేపీ సభ్యులు గా చేరడానికి ప్రజలు ముందుకు వస్తున్నారు

## నేడు ఉక్కు పోరాట కమిటీ నాయకులకు పవన్ కళ్యాణ్ అపాయింట్ మెంట్

గాజువాక,అక్టోబర్ 05,ప్రభాతవార్త:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎట్టకేలకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులకు కలిసే అవకాశాన్ని కల్పించారు. విశాఖ ఉక్కు పరిస్థితి రోజురోజుకు దిగజరిపోయిన నేపథ్యంలో ఉక్కు పోరాట కమిటీ నాయకులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు ప్రయత్నించిన అవకాశం లభించలేదు. దింతో కొందరు ఉక్కు యువ ఉద్యోగులు శనివారం మంగళగిరిలో గల జనసేన కార్యాలయం ముందు పవన్ కళ్యాణ్ అపాయింట్మెంట్ ఇవ్వవలసిందేనని కోరుతూ బైఠాయించారు. ఈ విషయం పెద్దద య్యేలా ఉందని భావించిన గాజువాక జనసేన నాయకులు కోన తాతారావు తదితరులు ఇక్కడినుంచే పవన్ కళ్యాణ్ కు ఉక్కు పరిస్థితి తీవ్రతను వివరించగా, దానిపై స్పందించిన పవన్ కళ్యాణ్ ఆదివారం ఉదయం 11 గంటలకు మంగళగిరిలో తనను ఉక్కు పోరాట కమిటీ నాయకులు కలిసేందుకు ఆంగీకరించినట్లుగా సమాచారం. దీంతో ఉక్కు పోరాట కమిటీ నాయకులు కొంతమంది మంగళగిరి బయలుదేరినట్లు తెలిసింది.

### సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవీపురం..

విశాఖపట్నం, ప్రభాతవార్త

దేవిపురం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూమతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని ఆంశ)కు అంకితం.

### ఆలయ విశిష్టత.. శ్రీ మేరు యంత్రం

దేవిపురం ప్రాముఖ్యత సహ్రక్షి మేరు ఆలయం, శ్రీ మేరు యంత్ర ఆకారంలో నిర్మించిన ఏకైక మూడు అంతస్తుల నిర్మాణం. అంటే శ్రీవిద్య ఉపాసన కేంద్రమైన శ్రీ చక్రం అని పిలిచే పవిత్రమైన హిందూ మతం రేఖాచిత్రం.108 అడుగుల (33 మీ) చదరపు కొలత గలిగిన బేస్ పై 54 అడుగుల (16 మీ) ఎత్తు, పొడవు గల ఆలయం.ఈ ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండలపై కామాఖ్య పీఠం, శివాలయం ఉన్నాయి. సహ్రక్షి మేరు ఆలయం గర్భగుడిలో 100 కంటే ఎక్కువగా వున్న మనిషి సైజు విగ్రహలను ప్రదక్షిణాల ద్వారా చేరు కొనవచ్చును.ఈ దేవాలయంలో విగ్రహలకు కుల, సంప్రదాయాలు లేదా లింగ నిమిత్తం లేకుండా సొంతముగా పూజ చేసుకోవచ్చు.

## అభ్యంతరాలను ఆధారాలతో తెలియజేయండి

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి కార్యాలయం ఫరిధిలో మిషన్ శక్తి పథకం, వన్ స్టాప్ కేంద్రం క్రింద మంజూరైన పోస్టులకు ధరఖాస్తు చేసుకున్నవారు అభ్యంతరాలు ఉంటె తన దృష్టికి తీసుకురావాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ఎన్. సూర్య లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అందరి అభ్యర్థుల పూర్తి వివరముల (అర్హులు మరియు అనర్హుల)తో జాబితాను రూపొందించి సమాచార నిమిత్తం జిల్లా వెబ్ సైటు నందు పొందుపరి చామన్నారు. అదేవిధంగా జాబితాను జిల్లా కలెక్టర్, సబ్- కలెక్టర్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి వారి కార్యాలయముల నోటీస్ బోర్డు నందు అతికించదం జరిగిందన్నారు. అభ్యర్థుల యొక్క విద్యార్హత, ఉత్తీర్ణతశ్రేణి, పనిచేసిన అనుభవంలను పరిగణనలోకి తీసుకొని, మెరిట్ ఆధారంగా 1:5 నిష్పత్తిలో అభ్యర్థులను ఇంటర్వ్యూకు పిలవబడుతారని ఆమె వివరించారు. అభ్యర్థుల జాబితాను పరిశీలించుకొని, అభ్యంతరములు ఉన్నచో సంబందిత ఆధారాలతో (ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో) ఈ నెల తొమ్మిదవ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి వారి కార్యాలయం, తలారిసింగి, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా నందు సమర్పించి, సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేసారు.

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నావంతు కృషి చేస్తా

**ఏపీ టూరిజం సభ్యుడుగా ప్రమాణస్వీకారం చేసిన కిల్లు వెంకటరమేష్ నాయుడు:**

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో పాడేరు నియోజకవర్గం కిల్లు రమేష్ నాయుడుని కూటమి ప్రభుత్వం గుర్తించి గిరిజన ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికై రమేష్ నాయుడు ని నియమిస్తే ఆ ప్రాంతం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వసించి కిల్లు వెంకట రమేష్ నాయుడుకి ఆంధ్రప్రదేశ్ పర్యటకశాఖలో సభ్యుడుగా ప్రకటించడంపై స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా శనివారం నామినేటెడ్ పోస్టులు పొందినటువంటి నాయకులు సంబంధితశాఖల ప్రధాన కార్యాలయల్లో చైర్మన్లుగా, సభ్యులుగాప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను చేపట్టారు. ఇందులో పాడేరు నియోజకవర్గం నుండి కిల్లు వెంకట రమేష్ నాయుడు ఏపి టూరిజం డవలాప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రమేష్ నాయుడు మాట్లాడుతూ పకృతి అందాలకు,సహజ సిద్ధమైన అనేక పర్యటక ప్రాంతాలు మా గిరిజన ప్రాంతంలో ఉన్నాయని,వాటి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆంధ్ర ఊటీగా ప్రసిద్ధి పొందినటువంటి అరకుతో పాటు కొత్తపల్లి, లంబసింగి, వంజంగి, చాపరాయి లాంటి ప్రాంతాలకు మరింత అభివృద్ధి కార్యక్రమలు చేపట్టి పర్యటకులకు మరింతగా ఆహ్లాదకరంగా వాతావరణాన్ని ఏర్పాటు చేయుటకు తన వంతు కృషి చేస్తానని, స్థానిక పర్యటకాన్నిఅభివృద్ధి చేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలుకల్పిస్తామన్నారు.పకృతి అందాలకునిలయ మైనటువంటి గిరిజన ప్రాంతాలుఅభివృద్ధి చెందితేవాటితో పాటుస్థానిక గిరిజనులు కూడా అభివృద్ధి చెందుతారని, ఆంధ్రప్రదేశ్ కూడా పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని డైరెక్టర్ రమేష్ నాయుడు అన్నారు.

## జోలపుట్‌కు సాయంత్రం సమయంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**సిపిఐ పాడేరు మండల సహాయ కార్యదర్శిఅమర్:**

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త



సాయంత్ర సమయంలో జోల పట్టు కు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఐ పాడేరు మండల సహాయ కార్యదర్శి అమర్ డిమాండ్ చేశారు.స్థానిక పాత్రికేయులతో అమర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఐటిడిఏ మరియు కలెక్టర్ ఆఫీసు మరియు ఇతర అవసరాల నిమిత్తం మైదాన ప్రాంతముకు మరియు విశాఖపట్నం కు తమ అవసరాలు నిమిత్తం వందలాదిమంది గిరిజనులు పెదబయలు మండలం మరియు ముంచింగిపుట్టు మండలం నుండి ప్రయాణాలు చేస్తున్నటువంటి పరిస్థితి ప్రతిరోజు ఉందన్నారు. అయితే ప్రతిరోజు పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ముంచింగిపుట్టు వెళ్లే బస్సు 4:30 గంటలకు ఉంటే ఆ తర్వాత మరల 7:00 గంటలకు మాత్రమే ఉన్నది. ఈ యొక్క రూట్ నందు ఈ సమయం వలన బస్సులు సకాలంలో రాకపోవడం మరియు సరైన సమయ వ్యవధిలో బస్సులు లేకపోవడం వలన గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు.. 4:30 గంటలకు బయలుదేరిన బస్సు ముంచింగి పుట్టు చేరుకునేసరికి సాయంత్రం 6:30 గంటల సమయం పడుతుంది. ఈ మధ్యలో రెండున్నర గంటల పాటు జోలా పుట్టుకు చేరుకోవలసిన ప్రయాణికులకు ఎటువంటి బస్సు సౌకర్యం లేనందున ఆ యొక్క ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకి గురవటం జరుగుతున్నారన్నారు. ఏడు గంటలకు బయలుదేర వలసిన బస్సు రాత్రి సమయాన 10 గంటలకు జోలపుట్టుకు చేరుకోవడం వలన ఆయా చుట్టుపక్కల ప్రాంతాల గిరిజన ప్రజలు అర్ధరాత్రి పూట ఎటువంటి వాహన సౌకర్యం లేనందున చెప్పరాని బాధలు, అవస్థలు మరియు ముఖ్యంగా ఆడవారు కి రక్షణ లేనటువంటి పరిస్థితుల్లో అక్కడ ఇబ్బంది పడటం జరుగుతున్నారని కావున సాయంత్రం సమయాన పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి 4:30 నుండి 7 గంటల మధ్యకాలంలో రెండు లేదా మూడు బస్సులను కేటాయించి పెదబయలు, ముంచింగి పుట్టు,జోలపుట్టు చుట్టుపక్కల గ్రామాల గిరిజన ప్రజలకు అవస్థలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం ఈ విషయంపై దృష్టి సారించి ఆ రూటు నందు ప్రజలకు ఇబ్బంది కలగకుండా సకాలంలో తమ ఇళ్లకు చేరుకునేలా చర్యలు తీసుకునే పద్ధతిలో బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అమర్ అన్నారు.

## జిల్లా విజన్ 2047కు సహకరించండి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:





పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

దేశం 2047 నాటికి ఎలా ఉండాలి అనే అంశంపై వికసిత్ భారత్2047 ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోందని, ఈ ప్రణాళికకు అనుగుణంగా, రాష్ట్ర విజన్ 2047 ప్రణాలికలు తయారు చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని, అందులో భాగంగా జిల్లా స్థాయి ప్రణాలికను సిద్ధం చేయడానికి సూచనలు, సలహాలు అందించి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిక చేసిన ఆరోగ్యం, విద్యా నైపుణ్యం, సాంఘిక సంక్షేమం సురక్షిత జీవనం, సుస్థిరత-వాతావరణ సమతుల్యత, తయారీ రంగం-పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయం-ప్రకృతివ్యవసాయం, ఆర్థిక వ్యవస్థలో సమర్ధవంతమైన వృద్ధి, పర్యాటకం-సంస్కృతి, మొదలగు రంగాలలో ఏటా 15శాతం అభివృద్ధి సాధించే దిశగా ప్రణాలికలు తయారు చేయుటకు తగు సూచనలు, సలహాలు, అభిప్రాయాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. వికసిత్ భారత్ -2047 గూర్చి దాని అమలు, ప్రణాలికలు, లాభాలు గూర్చి జిల్లా ప్రణాళిక అధికారి ఎస్ఎస్ఆర్కే పట్నాయక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎంపి డా.తనూజా రాణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో సికిల్సెల్ అనీమియా కేసులు ఎక్కువగా ఉన్నాయని, అందుకు తగ్గ రక్త నిల్వలు లేవని తెలియజేస్తూ రక్త సేకరణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అరకు శాశన సభ్యులు మాట్లాడుతూ, కొన్ని గిరిజన తెగలలో అధిక సంతానానికి ప్రాధాన్యత ఇస్తున్నందున ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుందని కుటుంభ నియంత్రణపై అవగాహన కల్పించాలని కోరారు. గిరిజన ప్రాంత పిల్లలకు నూతన విద్యావిధానం కన్నా పాత విధానమే మేలని అభిప్రాయపడ్డారు. మత్స్యగుండం లో అడ్వంచర్ పార్కు, కోల్డ్ స్టోరేజ్ లు, పండిన పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలని, రహదారుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గిరిజన యువ ప్రగతి సంస్థ ప్రతినిధి డా. సింహాచలం మాట్లాడుతూ ఉపాధి కల్పన, నైపున్యాభివృద్ధి, చిన్న పరిశ్రమల ఏర్పాటు, బ్యాంకు రుణాల ఇబ్బందులను వివరిస్తూ వాటిని ఎదుర్కొనేందుకు కొన్ని సూచనలు అందజేశారు. విసిఎఫ్ టాటా ట్రస్ట్ ప్రతినిధి డా. కె. అప్పలరాజు మాట్లాడుతూ రైతులకు అనుగుణంగా వ్యవసాయ నిపుణులు లేరని, రైతులకు తగు సాంకేతికత, ప్రకృతి వ్యవసాయం గూర్చి సలహాలు సూచనలు అందించాలని కోరారు. కొయ్యూరు ఎంపిపి రమేష్ బాబు మాట్లాడుతూ గిరిజనులలో చదువు లేనందున అవగాహన లేమితో ఉన్నారని, వారికి అవగాహన కల్పించాలని, ఆరోగ్య రక్షణ చర్యలపై ఆశాలకు కూడా అవగాహన లేదని, ముందుగా వారికి తగు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో రంపచోడవరం నుండి శాసనసభ్యురాలు శిరీషా దేవి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జిల్లా నుండి సయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, పలువురు జిల్లా అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల, రైతు సంఘాల, వర్తక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ వినియోగదారుల సమస్యలపై

# సీజీఆర్ఎఫ్ సదస్సులు

### 9న పాడేరులో సదస్సు:

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ పరిధిలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పాడేరు సబ్ డివిజన్ లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారవేదిక(సీజీఆర్ఎఫ్) చైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి డా.. బి.సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు సర్కిల్, పాడేరు డివిజన్ లోని పాడేరు సబ్ డివిజన్ కార్యాలయంలో ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే సదస్సులో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారిలో జాప్యం, ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి తదితర విద్యుత్ సంబందిత సమస్యలపై పిర్యాదు లను చైర్ పర్సన్, సీజీఆర్ఎఫ్ కమిటీకి తెలియ జేయాలన్నారు. అంతేకాకుండా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపిఈపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా కూడా పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు.ఈ సదస్సులో చైర్ పర్సన్ డా.బి.సత్యనారాయణతో పాటు సీజీఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.మసిల్మని మరియు డా. అర్.సురేంద్ర కుమార్ పాల్గొంటారాన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వై ఎన్ ఏం అప్పారావు తెలిపారు

## అప్పల పాయకరావుపేటలో క్లీన్ అండ్ గ్రీన్..







నక్కపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి పంచాయతీ శివారు గ్రామం అప్పల పాయకరావుపేట గ్రామంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి ఆధ్వర్యంలో ఈఓ పివిపి రాజశేఖర్ సారధ్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల ఆవరణ మంచినీటి ట్యాంకు తదితర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ప్రతి శనివారం ఒక గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఇన్ఛార్జి ఈవోపీఆర్డి దెందుకూరు సీతారామరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు అజీమ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణ, అటవీ అనుమతులు పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా గుండా నిర్మిస్తున్న జాతీయ రహదారి 516-ఇ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో భూసేకరణ అధీకృత అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, అటవీ అధికారులతో కలక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు రంపచోడవరం నుండి కొయ్యూరు, కొయ్యూరు నుండి పాడేరు, పాడేరు నుండి అరకు సెక్షన్ల మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారుల ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆయా సెక్షన్లలో ఎనిమిది ప్రాంతాలలో సుమారు 6.30 కిలోమీటర్ల మేర రహదారి అటవీ ప్రాంతం గుండా వెల్తున్నందున 18.22 హెక్టార్ల భూమి అవసరమని, అందుకు అనుగుణంగా సమర్పించిన ప్రతిపాదనలను వెంటనే ఆమోద0 జరిగిలే తగు చర్యలు తీసుకోవాలని, రంపచోడవరం, చింతూరు, చింతపల్లి డిఎఫ్.ఓ లను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా అవసరమైన భూ సేకరణ వేగవంతం చేయాలని, ఆయా భూములలో ఉన్న నిర్మాణాల సర్వే త్వరితగతిన పూర్తి చేసి నష్ట పరిహారం అందజేయడానికి చర్యలు తీసుకోవాలని మూడు డివిజన్ల సబ్ కలెక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. రహదారి నిర్మాణానికి అభ్యంతరం లేని ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాలలో రహదారి నిర్మాణాలను వేగవంతం చేయాలని జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్లు సౌర్యమాన్ పటేల్, కల్పశ్రి, అపూర్వ భరత్, డిఆర్ఓ బి. పద్మావతి, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్లు గుల్షన్, రవిషేక్, ఇ.ఇ శ్రీనివాస్, చింతపల్లి, చింతూరు, రంపచోడవరం డిఎఫ్ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బృందం పర్యటన జయప్రదం చేయండి

### ప్రతి అధికారి బాధ్యత తీసుకోవాలి: ఎండిఓ సీతారామరాజు



నక్కపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త

మండలంలోని జాతీయ పర్యవేక్షణ బృందం 8 9 తేదీల్లో పర్యటించనున్నదని ఆ కార్యక్రమాన్ని ప్రతి మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు బాధ్యతగా తీసుకొని జయప్రదం చేయాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు మండలంలోని న్యాయం పూడి, రమణయ్యపేట, డిఎల్ పురం గ్రామాల్లో జాతీయ పర్యవేక్షణ బృందం పర్యటించిన ఉందని ఆ బృందం పర్యటించేటప్పుడు జాతీయ స్థాయి అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు సంబంధించి చూస్తారని ప్రధానంగా అగ్రికల్చర్, వెలుగు ,ఎన్ఆర్జిఎస్, ఐసిడిఎస్ మైక్రో ఇరిగేషన్, గృహ నిర్మాణాలకు సంబంధించి పర్యవేక్షణ ఉండాలని ఈ కార్యక్రమాలన్నిటిలోని జయప్రదంగా జరిగేటట్లు చూసుకోవాలని చెప్పారు. ఇన్చార్జి ఇఓపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు, ఏపీవో భాగ్యలక్ష్మి, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఆడ భ్రూణహత్యలను ఆపడానికి సిపిఎన్‌డిటి చట్టం

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన తన కార్యాలయంలో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ సముచిత అథారిటీ సమావేశం నిర్వహించి పీ సి పి ఎన్ డి టి (ప్రీ కాన్సెప్షన్ మరియు ప్రీ నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ పీ సి పి ఎన్ డి టి చట్టం, 1994 అనేది భారతదేశంలో ఆడ భ్రూణహత్యలను ఆపడానికి మరియు భారతదేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని నివారించేందుకు లింగ ఎంపిక నిషేదం గూర్చి చర్చించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా తెలిపారు. అల్లూరి జిల్లాలో మొత్తం 30 అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లు ఉన్నాయని వీటిలో 26 ప్రభుత్వ ఆస్పత్రులలోను 4 ప్రైవేటు ఆసుపత్రులలో ఉన్నాయని ప్రస్తుతం జిల్లా లో పీ సి పి ఎన్ డి టి చట్టం పటిష్ఠంగా అమలులో ఉన్నదని, జిల్లా లింగ నిష్పత్తి 970 గా ఉన్నదని పేర్కొంటూ ఈ జిల్లా స్థాయి మల్టీ మెంబర్ సముచిత అథారిటీ సమావేశాలను 2 నెలలకు ఒకసారి నిర్వహించాలని డి.యం.హెచ్.ఓ కి తెలియజేసారు. ఆసుపత్రుల యాజమాన్యం ప్రతి రోజు వెబ్ సైట్ పోర్టల్ లో పొందుపరిచిన ఎఫ్ - ఫారం రిపోర్టు ఖచ్చితంగా పంపించవలసి ఉన్నప్పటికి కొన్ని ఆసుపత్రులు ఎఫ్ - ఫారం రిపోర్టు పంపించకపోవడంపై వెబ్ సైట్ లో తనిఖీ చేసి అసహనం వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి రోజు విధిగా ఎఫ్ - ఫారం పూరించి పంపాలని హార్డ్ కాఫీ ఆసుపత్రులలో ఉంచుకోవాలని తెలిపారు. డి.సి.హెచ్.ఎస్, మెడికల్ సూపరిండెంట్, జి.జి.హెచ్ మరియు ఇతర ప్రైవేటు ఆసుపత్రులు ఎఫ్ - ఫారం పంపే విషయంలో పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా, జిల్లా డిప్యూటీ డెమో రవి కుమార్ అమెరికన్ ఇండియన్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ కృష్ణ పాల్గొన్నారు..

## ఘనంగా శ్రీశ్రీశ్రీ ఏడూళ్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట





రాజవొమ్మంగి అక్టోబర్, 05, ప్రభాతవార్త

తంటికొండ పంచాయితీ సింగంపల్లి రోడ్డు వద్ద శనివారం నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఏడూళ్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. సింగంపల్లి రోడ్డు వాసులు, చౌదరి మకాలకు చెందిన వెలిచేటి నాగేంద్ర ప్రసాద్, రాజసులోచన, వారు సంయుక్తంగా ఈకార్యక్రమాన్ని చేశారు. నాగేంద్ర ప్రసాద్( నాగబాబు), రాజసులోచన దంపతులతో పండితులు నూకల భద్రయ్య, సుబ్రమణ్యంలు పూజలను చేయించారు. గణపతి పూజ, పుణ్యాహ వచనం, రక్షాబంధం, పరిషత్, మండపారాధన, నవధాన్యాలు, పంచలోహాలుతో అమ్మవారి విగ్రహప్రాణప్రతిష్ట, కల్యాసం, శిఖరప్రతిష్ట, కుంభం, దుర్గాదేవి హోమం, శిఖరం నుండి బూర్లను వేశారు. అనంతరం నాగేంద్రప్రసాద్, రాజసులోచన దంపతులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. భారీస్థాయిలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, టిడిపి నాయకులు గణజాల తాతారావు, ముప్పన మోహన్, ముప్పన కేశవ్ , జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి, వెలిచేటి నాగేంద్రప్రసాద్ ( నాగబాబు), రాజసులోచన దంపతులు, పున్నపు తమ్మారావు, పున్నపు చిన తమ్మారావు, ఆవూరి పెదకాపు, ఆవూరి సత్యనారాయణ పున్నపు వెంకటేశ్వర్లు, ఆవూరి దుర్గాప్రసాద్, పప్పుల సత్యనారాయణ, కోనా అప్పన్నబాబు, కొల్లి శ్రీను, కడెం శివ, ఎల్లం సత్తిబాబు, లోవరాజు, ఆగూరి లోవరాజు, ఎల్లం తమ్మారావు, కించు లోవరాజు, సురభం సూర్యనారాయణ, కూంద్రపు కృష్ణ, విశంశెట్టి రాంబాబు, భీమిరెడ్డి ఎర్రయ్య, భూముల సూరిబాబు, పున్నపు వెంకటేశ్వరరావు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి రవీంద్ర నగర్ లో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈరోజు జరిగింది

## గుర్తుకొస్తున్నాయి..

### 40 ఏళ్ల తరువాత ఒకే వేదికగా కలుసుకున్న పూర్వ విద్యార్థులు



రాజవొమ్మంగి అక్టోబర్, 05, ప్రభాతవార్త

విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయంటూ పూర్వవిద్యార్థులు కలయికతో అపాఠశాలలో సందడి వాతావరణం ఏర్పడింది. నలభై ఏళ్ళు క్రితం విద్యాభ్యాసం చేసిన అపాఠశాల నేడు ఎలా ఉందో అంటూ గత చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకొన్నారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. శనివారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1984 - 85 సం. లో పదో తరగతి బ్యాచ్ 17 మంది పూర్వ విద్యార్థులు కలిసి అదే పాఠశాలలో వేడుకలను జరుపుకున్నారు. అప్పటి గురువులను గుర్తుకు తెచ్చుకున్నారు. అప్పటి నుండి పాఠశాలలో అటెండర్ గా పని చేస్తున్న కోనేటి వెంకట్రావును అందరూ కలిసి శాలువాను కప్పి నూతన వస్త్రాలను ఇచ్చి సత్కరించారు. మన బ్యాచ్ గుర్తుగా పాఠశాలకు ఏదైనా గుర్తింపు కార్యక్రమాన్ని చేయాలని చర్చించుకొన్నారు. వీరిలో చాలా మంది నేడు గురువులుగా విద్యాబోధన చేయడానికి ఇదే పాఠశాల మాకు తొలిబడి అంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రోజంతా ఆటపాటలతో గడిపి తిరిగి వారి ప్రస్తుత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె.జగన్నాధం, యం.అప్పారావు, వి.గణపతి, జి. వీరబాబు, యం.గవర్రాజు, జి.సత్యనారాయణ, కె.సత్యనారాయణ, వై.సూర్యనారాయణ, పి.రాజు, యం.చిన్నమ్ములు, వి.పద్మ సుందరి, యం.సీతామహాలక్ష్మి, యం.రత్నం,ఏ.వరలక్ష్మి, కె.సూర్యకుమారి, ఆర్.మల్లికాసులు, జె. శాంతకుమారి పాల్గొన్నారు

## మూడు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాలు



రాజవొమ్మంగి అక్టోబర్, 05, ప్రభాతవార్త

శనివారం లోదొడ్డి పంచాయితీల్లో గల లోదొడ్డి, పూదేడు, పాకవెల్తి గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. 44 మంది రోజులకు యం.ఎల్.హెచ్. పి. భవాని వైద్యపరీక్షలు చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యం.ఎల్.హెచ్.పి.భవాని, ఏ. ఎన్. యం.పి.వి.వి లక్ష్మి, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశలు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. ఫ్యామిలీ డాక్టరు వైద్య శిబిరాలు నిర్వహించే గ్రామాలు ఇవే.. 8 తేదీన అమినాబాద్, 9న చికిలింత, 10న వంచంగి, 11న వాతంగి, 12న కింద్ర, 14న చేరుకుంపాలెం, 15న బడదనాంపల్లి, 16న దాకరాయి, 17న దూసరపాము, 18న తంటికొండ, 19న అప్పలరాజుపేట, 21న చీడిపాలెం, 22న కె.వెలగలపాలెం,23న జె.వణ కరాయి, 24న కరుదేవపాలెం, 25న మారేడుబాక, 28న ఓకుర్తి, ఓగిపాలెం, 29న తాళ్లపాలెం, 30న దోనెలపాలెం గ్రామాల్లో వైద్యశిభిరాలు జరుగుతాయని 104 డిఇ ఒ శ్రీనివాస్ వెల్లడించారు

## అడవి కాదండీ... ఉన్నత బడి..

### దట్టమైన అడవిలా తయారైన ఉన్నత పాఠశాల... కళా విహీనంగా మహాత్ముల విగ్రహాలు








రాజవొమ్మంగి అక్టోబర్, 05, ప్రభాతవార్త

ఐదు దశాబ్దాల చరిత్ర గల జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నేడు అడవిలా తయారైంది. భావితరాలకు స్ఫూర్తి కోసం దాతలు ఏర్పాటు చేసిన మహాత్ముల విగ్రహాలు కళావిహీనంగా తయారైనాయి. బాత్ రూమ్ లు చుట్టూ పిచ్చిమొక్కలు దట్టంగా అల్లుకొన్నాయి. విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలం కూడా అడవిని తలపిస్తోంది. జవహర్ లాల్ నెహ్రు, మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను దాతలు ఏర్పాటు చేయించారు. ఆ విగ్రహాలు నేడు రూపు రేఖ మారిపోయాయి. దసరా సెలవులకు ముందు ఓ విద్యార్థిని బాత్ రూమ్ కు వెళుతుండగా కాలుపై పాము వెళ్లడంతో ఆందోళన చెంది వెనక్కి వచ్చింది. పాఠశాల వాతావరణం ఇంటిని మైమరిపించేలా ఉండాలి. కాని అడవిని తలపించేలా తయారైంది. ఈవిషయంపై హెచ్.యం.రాజును ప్రభాతవార్త వివరణ కోరగా స్కూల్ మెయింటెనెన్స్ నిధులు లేవని , విద్యాకమిటీ దృష్టికి ఈసమస్యలను తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. నూతన విద్యా కమిటీ చైర్మన్ అడపా మల్లేశ్వరరావును వివరణ కోరగా నూతన కమిటీతో చర్చించామని, విరాళాలతో పిచ్చిమొక్కలు తొలగింపు పనులు చేయనున్నామని అన్నారు.

## విజయవాడకు కాలినడకన భవాని భక్తులు

గొలుగొండ అక్టోబర్, 05 ప్రభాతవార్త



మండలం లో పాత కృష్ణాదేవిపేట నుండి భవానీ భక్తులు కాలినడకన విజయవాడ చేరుకోవడానికి శనివారం ప్రయాణమయ్యారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మాల ధరించి దుర్గమ్మను దర్శించుకునేందుకు కాలినడకన తరలివచ్చి తలనీలాలను సమర్పించుకుంటామని మొక్కుకున్నామని భవాని భక్తులు తెలిపారు. గ్రామం నుండి భవాని దీక్షను తీసుకొని దసరా నాటికి విజయవాడ దుర్గమ్మ దేవాలయానికి చేరుకునే విధంగా శనివారం కాలినడకను ప్రారంభించారు. కాలినడకన బయలుదేరిన భవాని భక్తులకు కుటుంబ సభ్యులు, ఆప్తులు దగ్గరుండి సాగనంపారు.



## గిరిజన యువకులకు వాలీబాల్ కిట్ పంపిణీ

నక్కపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం అనకు గ్రామానికి చెందిన గిరిజన యువకులకు ఆ మండలానికి చెందిన టిడిపి నాయకులు సుంకర బాబ్జి వాలీబాల్ కిట్ ను శనివారం అందజేశారు.

## గిరిజన సంక్షేమ వసతిగృహాల నాలుగో తరగతి డివిజన్ అధ్యక్షులుగా సుండం రామన్న దొర

రాజవొమ్మంగి అక్టోబర్, 05, ప్రభాతవార్త





గిరిజన సంక్షేమ వసతిగృహాల నాలుగో తరగతి డివిజన్ అధ్యక్షులుగా సుండం రామన్న దొర ఎన్నికయ్యారు. శనివారం రంపచోడవరంలో యూనియన్ ఎన్నికలు జరిగాయి. యూనియన్ ప్రధాన కార్యదర్శిగా పాములేటి చిన్నారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా రెడ్డి శివకుమార్, దేవరపల్లి తాతాజీ, కె.రాంబాబులను ఎన్నుకొన్నారు. ఈకార్యక్రమంలో జి.నారాయణ, సి.హెచ్.చినవెంకటరెడ్డి, సి.హెచ్.రోశారెడ్డి, ఎస్.రంగయ్య, యం.శ్రీనివాస్, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### పలకజీడిలో టిడిపి ఆత్మీయ సమావేశంలో నేతలు



కొయ్యూరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా మండలంలోని యు.చీడి పాలెం పంచాయితీ. పలకజీడిలో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించారు. యు. చీడిపాలెం పంచాయితీలో ఉన్న పివిటిజి గ్రామాలకు పీఎంఈవై హౌసింగ్ 84 మందికి మంజూరైన నేపధ్యంలో ఇళ్ళు ఏ విధంగా నిర్మించుకుంటే పేమెంట్లు పడుతాయనే విషయమై వివరించారు. అలాగే 50 సం. లు వయస్సు పూర్తయిన ప్రతి ఒక్కరూ కొత్త పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్నటువంటి కొన్ని స్థానిక సమస్యలు కూడా గ్రామస్థులు తెలిపారు. మొన్న జరిగిన వరదల్లో కొట్టుకుపోయిన రోడ్స్ బ్రిడ్జిలు సరిచేయాలని కోరారు. రేషన్ బియ్యం నెలలో 16వ తేదీన ఒక్కసారి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది ఈ విధంగా నెలలో ఒక్కసారి రేషన్ ఇస్తే తాము ఎలా తీసుకుంటామని? గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పలక జీడి గ్రామంలో కనీసం హెల్త్ సబ్ సెంటర్ పెడితే చుట్టుపక్కల గ్రామాలు పిఎల్ కొత్తూరు, పుట్టకోట, గొందుకోట నక్కలమెట్ట తదితర 20 గ్రామాల గిరిజనులకు వైద్య సేవలు అందుతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

**టిడిపి సభ్యత్వంతో భీమా సౌకర్యం :**

టిడిపి సభ్యత్వం పొందినట్లయితే కుటుంబానికి ప్రతి కుటుంబానికి బీమా సౌకర్యం కూడా కలుగుతుందని కనుక ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వం పొందాలని టిడిపి నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గొలిసింగి సత్యనారాయణ, కొర్రు రామమూర్తి, యలమంచిలి వరహాల బాబు, పొటుకూరి సన్యాసిరావు, కొర్రు పుల్లయ్య, పల్లాల అబ్బాయి రెడ్డి, వనగల స్వామి నాయుడు, గ్రామ కమిటీ సభ్యులు వెంకట్రావు, వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కించె బాబురావు, సిరిబాల సత్తిబాబు, తుంపాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న తాసిల్దార్ ప్రసాద్ రావుకు ఘన సత్కారం



మాకవరపాలెం అక్టోబర్, 05, ప్రభాతవార్త

ప్రతిఫలం ఆశించకుండా సత్వరమే రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేసిన తాసిల్దార్ ప్రసాదరావును మండల ప్రజలు గుర్తించుకుంటారని మండల టిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ఈ మేరకు శనివారం మండల పరిషత్తు సమావేశ మందిరంలో బదిలీపై వెళ్తున్న తాసిల్దార్ కు సత్కార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాము నాయుడు మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో ఎటువంటి లాభా పేక్ష లేకుండా భూ సమస్యలను పరిష్కరించడంలో ప్రసాద్ రావు మంచి గుర్తింపు తెచ్చుకున్నారు అన్నారు. కార్యాలయంలోని సిబ్బందిని సమన్వయపరచుకుంటూ తనదైన సర్వేలో రెవిన్యూ సమస్యలు పరిష్కరించిన ప్రసాద్ రావు ను మండల ప్రజలు మర్చిపోలేరన్నారు. సుమారు రెండు సంవత్సరములు కాలం పాటు సుదీర్ఘకాలం పనిచేసే మండల ప్రజల మన్ననలు పొందారన్నారు. డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న తాసిల్దార్ ప్రసాద్ రావు ను గ్రామ రెవెన్యూ అధికారులు వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. బదిలీ తాసిల్దారును పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి చిరంజీవి దుబాయ్ వెంకటగిరి కోసూరు శ్రీను ఎర్రం శెట్టి వెంకటరమణ సిద్ధ బత్తుల శ్రీను మల్ల జయబాబు రామచంద్రరావు ఎర్ర తాతబాబు పాల్గొన్నారు.

## లింగంపేట గ్రామసభలో ప్రోటోకాల్‌పై రగడ

గొలుగొండ అక్టోబర్, 05 ప్రభాతవార్త



లింగంపేట పంచాయతీలో శనివారం నిర్వహించిన గ్రామసభ ప్రోటోకాల్ వివాదంపై రగడగా మారింది. ప్రస్తుత సర్పంచ్ తోకల సంతోష్ కుమార్ తో పాటు సూపర్ ఎంపీటీసీ నాని స్టేజ్ పై కూర్చోవడంతో ఈ వివాదం రేగింది. టిడిపి మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు తోపాటు వైస్ సర్పంచ్ లు కూటమి సభ్యులతో కలిపి ఈ విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. సర్పంచ్ సూపర్ ఎంపీటీసీని స్టేజిపై కూర్చోబెడతామని బదులిచ్చారని ఈ విషయంపై కూటమి సభ్యులు నిరసన తెలిపారు. అప్పటికి పంచాయతీ కార్యదర్శి ఎస్ అప్పారావు వీరినివారించినప్పటికీ నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సభ మూడో తారీకున జరగాల్సి ఉండగా శనివారపు మార్చినట్టు తమకు సమాచారం లేదని అయినా తెలుసుకొని వస్తే ఈ విధంగా వ్యవహరించడం తగదన్నారు. అలాగే సచివాలయంలో వైసిపి ప్రభుత్వంకి చెందిన జెండాలు, ఆడుదాం ఆంధ్ర స్టిక్కర్లతో బనియన్లు, సచివాలయం బోర్డుపై మాజీ ముఖ్యమంత్రి ఫోటో ఉండడంపై మీరు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారి గ్రామ సచివాలయంలో ఈ విధంగా ఉండటమేంటంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రశ్నించిన అనంతరం ఓటమి నాయకులు సమావేశం నుంచి బయటికి వచ్చేసారు.

# ప్రజలు సహకరిస్తే సత్వరమే పరిష్కారం

## తాసిల్దార్ "నరసింహమూర్తి"



నక్కపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త

మండలంలోని ప్రజలు ఏ సమస్య మీద వచ్చిన ఆ సమస్య న్యాయబద్ధంగా ఉంటే సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఇటీవల నక్కపల్లి తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఆర్ నరసింహమూర్తి చెప్పారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మంగా ప్రతి సోమవారం జరుగుతున్న స్పందన కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు . ప్రభుత్వ పథకాల అమల్లో ప్రజలు సహకరించాలని అలా సహకరిస్తే నక్కపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి వాళ్ళం అవుతామని అన్నారు. వీఆర్వోలు సమర్థవంతంగా పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు వారికి సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సమస్యల పైన ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటామని చెప్పారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తిని రాజయ్యపేట మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాసరావు ,ఎంపీటీసీ పిక్కి సత్తయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీల సహకారం అవసరం

## జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త





ఓటరు జాబితా సిద్ధం చేయడానికి రాజకీయ పార్టీలు సహకారం అందించాలని అల్లూరి జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్ స్పష్టం చేసారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా లో మార్పులు చేర్పులుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ అరకు వ్యాలీ నియోజక వర్గంలో 97.68 శాతం, పాడేరు నియోజక వర్గంలో 96.63, రంపచోడవరం లో 98.21 శాతం ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు నివేదికల మేరకు డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగిస్తామన్నారు. ఓటరు రేషనలైజేషన్ ప్రక్రియ పక్కాగా జరుగుతోందన్నారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణకు నోడల్ అధికారిని నియమిస్తామన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరులు నమోదు చేసుకోవాలని సూచించారు. ఫారం 6- 861, ఫారం 7-853, ఫారం 8 - 786 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్. ఓ. బి. పద్మాపతి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి సానాయి గంగరాజు, వైసిపి వి.రాంబాబు, సిపి ఐ ఎం వి. హెచ్ దాస్, కాంగ్రెస్ వి. కృష్ణారావు, టిడిపి ప్రతినిధి వి. జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి అవతారంలో పూజలను అందుకొన్న అమ్మవారు

రాజవొమ్మంగి అక్టోబర్, 05, ప్రభాతవార్త



దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు శనివారం అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమివ్వగా భక్తులు పూజలను చేశారు. దూసరపాము ఆలయంలో పండితులు పుల్లాబట్ల ఆంజనేయ శర్మ పూజలను చేశారు. శరభవరం, రాజవొమ్మంగి, కిర్రాబు, లబ్బర్తి, గింజర్తి, వట్టిగెడ్డ, జడ్డంగి, అమినాబాద్ కాలనీ, చికిలింత, చెరుకుంపాలెం, వైకుంటపురం గ్రామాల్లో గల దుర్గాదేవి ఆలయాల్లో దసరా పూజలను చేస్తున్నారు. గ్రామ గ్రామాన దేవీశరన్నవ రాత్రులు పూజలను చేస్తున్నారు.

# భర్త వేధింపులు తాళలేక భార్య పురుగుల మందుతాగి ఆత్మహత్య

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త



భర్త వేధింపులు తాళలేక భార్య జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు త్రాగి ఆత్మహత్య కు పాల్పడిన విషాద సంఘటన చోటుచేసుకుంది. పాడేరు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ ఎ.సూర్యనారాయణ స్థానిక విలేఖర్లకు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయింపాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ బిరిమిశాల గ్రామానికి చెందిన ముువ్వల కృష్ణకుమారి నీ అదే పంచాయితీ బంగారు మెట్ట కొత్తూరి గ్రామానికి చెందిన బద్నాయిని బాలేశ్వరరావు 2016 లో వివాహం చేసుకున్నారు. వీరిద్దరికీ నాలుగేళ్ల బాబు కూడా ఉన్నాడు. అయితే భార్య కృష్ణకుమారి భర్త బాలేశ్వర రావు తరుచూ వేధిస్తూ వస్తున్నాడు. దీంతో 2021 లో భార్య భర్త వేధింపులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసింది. అయితే పెద్దలు నచ్చచెప్పి ఫిర్యాదును ఉపసంహరించుకునేలా చేసారు. అప్పటి నుంచి కలిసి ఉంటున్నా మళ్ళీ భార్యను వేధిస్తూ ఉండటం అపకుండా శుక్రవారం కూడా భర్త బాలేశ్వరరావు భార్య కృష్ణ కుమారిని వేధించడంతో జీవితం పై విరక్తి చెంది వ్యవసాయానికి ఉపయోగించే పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో మృతురాలు తండ్రి బాలకృష్ణ భర్త బాలేశ్వరారావు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి వందువులకు అప్పగించినట్లు ఎస్ఐ సూర్యనారాయణ తెలిపారు. ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్టు అయన తెలిపారు. భర్త ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.



# ఘనంగా సుండ్రుపుట్టు గణేష్ నిమజ్జనం

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

పాడేరు పట్టణం సుండ్రుపుట్టు లో నిర్వహించిన గణేష్ మహెూత్సవాలు ఘనంగా శనివారం తో ఘనంగా ముగిశాయి. గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో యువత ఉత్సహంగా పాల్గొన్నారు. గణేష్ లడ్డూను వందేమాతరం శ్రీను 30 వెలరుపాయలకు పాడి లడ్డూను దక్కించుకున్నారు. అనంతం భారీ గణేష్ విగ్రహాన్ని అద్దుమండ బ్రిడ్జి వద్ద నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా మందుగుండు కాల్చుతూ యువ డ్యాన్స్ లతో ఉత్సాహంగా గణేష్ నిమజ్జనం నిర్వాహకులు విజయవంతంగా నిర్వహించారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు





నక్కపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త

మండల కేంద్రమైన సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపం లో ప్రతిరోజు ఏర్పాటు చేసిన అమ్మవారి పూజా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన పూజలకు మండలంలో నలుమూలల నుంచి వచ్చిన భక్తులకు వీసం రామకృష్ణ సారధ్యంలో ఐదో రోజు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిక్షకు సహకరిస్తున్న పురోహితులు పండులను వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, గొడుగుల బంగార్రాజు, కొప్పిశెట్టి రమణ ,పోలినాటి వీరబాబు ,వెదుళ్ళ పాలెం బాబ్జి తదితరులు ఘనంగా సత్కరించారు.

# ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు

అనకాపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త



నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహెూత్సవాలు శనివారం మూడవరోజు అమ్మవారు శ్రీ ధనలక్ష్మి అవతారంలో అమ్మవారి భక్తులకు దర్శనవించ్చారం, మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులం శొంత్యాణసతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జెజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, ఉత్సవ కన్వీనర్ అములోజు శ్రీను, గోల్తీ అప్పారావ, ఉత్సవ కమిటీ సభ్యులు శాంత్యాణ సంతోష్ కుమార్, గోడిసతీష్ కుమార్, ఆకోజు వాసు, ద్వారపూడి కృష్ణ, ద్వారపూడి వెంకట సంతోష్ కుమార్,భరణిక నూకేశ్వరరావు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బూదరాళ్ల ఘాట్ రోడ్, కొయ్యురు -కాకరపాడు రోడ్లు విస్తరించాలి

## జిల్లా కలెక్టర్ కి ఎంపీపీ బడుగు రమేష్ వినతి

కొయ్యూరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు- కాకరపాడు మధ్యగల ఆర్ అండ్ బి రోడ్డును, అలాగే బూదరాళ్ల ఘాట్ రోడ్డును విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ బడుగు రమేష్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శనివారం పాడేరులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను స్వయంగా కలిసి ఆయన ఇలా విన్నవించారు. కొయ్యూరు- కాకరపాడు రోడ్డు విస్తరణ పనులు జరగకపోవడంతో నిత్యం వాహనదారులు ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే నిర్మించిన అతి కొద్ది రోజుల్లో ఎంతో ప్రాచుర్యం పొంది, జిల్లాలను కలిపే రోడ్డుగా మారిన బూదరాళ్ల ఘాట్ రోడ్డు బాగా ఇరుకుగాను, బాగా ఎత్తుపల్లాలుగాను ఉండడంతో నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఇప్పటికే సుమారు ఆరుగురు వాహన చోదకులు మృత్యువాత పడ్డారని, ఈ రోడ్డు విస్తరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని ఆయన కలెక్టర్ కి విన్నవించారు. అలాగే మండలంలోని మంప పంచాయతీ పైడిపనుకుల గ్రామానికి రోడ్డు నిర్మించాలని, మండలంలోని రేవల్ల గ్రామానికి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కేటాయించాలని ఆయన కలెక్టర్ కి విన్నవించారు. ఈ సమస్యలను విన్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తగు చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్టు ఎంపీపీ బడుగు రమేష్ వివరించారు.

# న్యాయవ్యవస్థను లెక్కచేయని జగన్ రెడ్డి

అనకాపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త



సిట్ లేదు గిట్ లేదంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యలను అపహాస్యం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి న్యాయ వ్యవస్థ ను లెక్క చేయనితనంగా కనిపిస్తుందని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీష్ అన్నారు. తనపై 11 సిబిఐ కేసులు 6 ఈడీ కేసులు ఉన్నప్పటికీ 11 సంవత్సరాల నుండి కోర్టులకి వెళ్లకుండా 3,900 వాయిదాలు తీసుకున్న వ్యక్తికి కోర్టుల తీర్పులపై చులకనగా మాట్లాడటం చూస్తుంటే అతనికి న్యాయ వ్యవస్థ ను లక్ష్యం చేయడం లేదని తీర్పునకు వక్ర భాష్యాలు చెప్తున్నారని అన్నారు. తిరుపతికి 500 కి.మీ. దూరంలోని ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ కట్టబెట్టినా ఆ నెయ్యి వచ్చింది మాత్రం 2,300 కి.మీ.ల దూరంలోని రూర్కీ నుంచి! దీన్ని బట్టే దీని వెనుక ఎంత పెద్ద కుంభకోణం ఉందో అర్థమవుతోందని నాగ జగదీష్ అన్నారు. నిన్న సజ్జల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో తన సీటు వెనుక క్రిస్టియన్ మతం సింబల్ శిలువలు స్పష్టంగా కనపడుతున్నాయని విలేకరుల ప్రశ్నించేటప్పటికీ శిలువలను తొలగించి కపట నాటకం ఆడుతున్న విషయం అర్థం అవుతుందని, తిరుమలలో లడ్డు కల్తీ జరిగిందన్న విషయం లో హిందువుల మనోభావాలు దెబ్బతీశారని, వైసిపి పాలక మండలి లో జరిగిన అవకతవకలను కప్పిపుచ్చుకోవడానికి నానా తంటాలు పడుతున్నారని అన్నారు. వైసిపి గత ఐదు సంవత్సరాలలో తిరుమలలో చేసిన అరాచకాలను భక్తులు గుర్తించారు కాబట్టే ఎన్నికల్లో 11 సంఖ్య ఇచ్చి పంగనామాలు పెట్టినప్పటికీ వైసీపీ నాయకులకు, జగన్ రెడ్డికి, సజ్జలకు, ఆంబోతు రాంబాబుకు, రోజాకు ఇంకా బుద్ధి రాలేదని, హిందువులపై బురదజల్లే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. సత్యమేవ జయతే నిజం గెలుస్తుందని సుప్రీంకోర్టు వేసిన ఐదుగురు సభ్యులతో కమిటీ విచారణ చేసి నిజాలు నిగ్గు తేలుస్తుందని, దోషులకు శిక్ష పడడం ఖాయమని నాగ జగదీష్ అన్నారు.

# ముంచంగిపుట్టు ఎంపీడీవోగా శ్రీ సాయి హర్ష



ముంచంగిపుట్టు, అక్టోబర్, 05 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా శ్రీ సాయి హర్ష శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఎన్టీఆర్ జిల్లా నుండి ముంచంగిపుట్టు ఎంపీడీవో గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు ఇచ్చి నూతన ఎంపీడీవో గా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిబ్బందితోపాటు మండలంలో గల పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల, పంచాయతీల్లో నెలకొన్న సమస్యలు గురించి పంచాయతీల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సాయి హర్ష మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అందుకు మండల ప్రజలు సిబ్బంది ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# అగ్ని బాధితురాలికి నిత్యావసర సరుకులు అందజేత

కొయ్యూరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త



మండలంలోని నల్లగొండ పంచాయతీ, నల్లగొండ గ్రామం లో సెప్టెంబర్ 7న జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన జంపా పార్వతమ్మ ఇల్లు కాలిపోయిన విషయం తెలిసిందే. ఏ మేరకు శనివారం రాంకీ ఫౌండేషన్ ఎం.డి.శ్రీకాంత్, ప్రాజెక్ట్ మేనేజర్ హరి, ఎన్ వి శ్రీనివాస్ బాధితురాలు పార్వతమ్మకు సహాయంగా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పంచాయతీ సర్పంచ్ జంపా రాజకుమారి, టిడిపి ఇన్చార్జి లోతా సింహాచలం, టిడిపి గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షులు పల్లి అప్పారావు, పొట్టిక సింహాచలం, వార్డ్ నెంబర్ జి.దేవి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ శివశంకర్ ఆధ్వర్యంలో కిలగాడ ప్రధాన రహదారుల్లో జంగిల్ క్లియరెన్స్




ముంచంగిపుట్టు, అక్టోబర్, 05 ప్రభాతవార్త

మండలంలో గల కిలగాడ పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ శివశంకర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల కు ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు,తుప్పలను శనివారం జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమం చేపట్టారు. కిలగాడ బస్సు షెల్టర్ నుండి పీహెచ్ సీ, సచివాలయం కు వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో గత కొన్ని నెలలుగా వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులు తొలగించేందుకుగాను రహదారులు కు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని సర్పంచ్ శివశంకర్ తెలిపారు. సర్పంచ్ చొరవ చూపి పిచ్చి మొక్కలను తొలగించేందుకు చూపిన చొరవకు అటు వాహనదారులు పంచాయతీ ప్రజలు శివశంకర్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు , క్రాప్ మిత్రాలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాము కాటుకు వ్యక్తి మృతి

## వి.ఆర్.పురం బిసి కాలనీలో విషాదం

వి.ఆర్.పురం, అక్టోబర్, 05, ప్రభాతవార్త



మండలంలోని వి.ఆర్.పురం బిసి కాలనీలో శనివారం పాము కాటుకు గురై కోట్ల లక్ష్మణ్ రావు (60) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. లక్ష్మణ్ రావు తన ఇంటి ముందు కూర్చొని ఉండగా, రక్త పింజర పాము కాటువేసింది. దీంతో బాధితుడిని కుటుంభ సభ్యులు హుటా హుటీన రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యులు చికిత్స ప్రారంభిస్తుండగానే బాధితుడు మృత్యువాత పడ్డాడు. ఇంటికి పెద్ద దిక్కు లక్ష్మణ్ రావు అకాల మరణంతో, బాధిత కుంటుంభంతోపాటు వి.ఆర్.పురం బిసి కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**లక్ష్మణ్ రావు కుటుంభానిది విషాధగాధ..**

**పాము కాటుకు అకాల మరణం చెందిన లక్ష్మణ్ రావు కుటుంభానిది విషాధ గాధ.**

లక్ష్మణ్ రావు భార్య దుర్గమ్మ, ఒకే ఒక కిడ్నీ తో, ఉన్న కిడ్నీ సైతం దెబ్బతిని బ్రతుకు ఈడుస్తుంది. కుమారుడు షిరిడి సాయిబాబు రెండు కిడ్నీలు చెడిపోయి చికిత్స పొందుతుండగా, అతని భార్య భవాని సైతం క్యాన్ సర్ తో బాధపడుతుంది. కుటుంభ సభ్యులు ముగ్గురు రోగులు కావటంతో, మృతుడు లక్ష్మణ్ రావు ఒక్కడే రెక్కల కష్టం చేస్తు, కుటుంభాన్ని సాకేవాడు. అటువంటి దీనగాధ కలిగిన ఆకుటుంభంలో, కుటుంభానికే దిక్కైన ఒకే ఒక వ్యక్తిని, మృత్యువు పాము కాటు రూపంలో కభళించటం చూపరులనే కంటతడి పెట్టిస్తుంది.

# పాడేరులో ఘనంగా భవానీ భక్తుల ఆంబలం పూజ

## ఆకర్షణీయంగా టెంపుల్ సెట్టింగ్:



పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

దసరా నవరాత్రి మహెూత్సవాలు సందర్భంగా పాడేరు పట్టణం శ్రీ దుర్గా దేవి అమ్మవారి ఆలయం ఎదురుగా నవరాత్రి మహెూత్సవాలు కమిటీ నిర్వాహకులు పలువురు,కాంట్రాక్టర్ నాగబాబు,కార్పెంటర్ సురేష్ దంపతులు ఆద్వర్యంలో భవానీ మాలధారణ చేసిన వందలాది మంది భవానీ భక్తులతో భారీ అంబలం పూజ శనివారం రాత్రి నిర్వహించారు. ఈ అంబాలం పూజ సందర్భంగా ప్రత్యేక ఆలయ షెట్ ను భక్తులను ఆకర్షించే విధంగా రూపొందించారు. అంబళం పూజకు వివిధ ప్రాంతాల నుంచి దుర్గాదేవి మాలధారణ చేసిన భవానీ భక్తులు హాజరై ప్రత్యేక పూజలు,కనకదుర్గా దేవి భక్తి పాటలు పాడుతూ భవానీ స్వాములు పెద్ద ఎత్తున పాటకు పాడుతూ ఘనంగా అంబాలెం పూజను నిర్వహించారు. పూజ అనంతరం భవానీ భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయగా ప్రసాదాన్ని అందరూ స్వీకరించారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కలిసిన ఎలమంచిలి నియోజకవర్గ ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి, అక్టోబర్ 05, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల ఐటి ఎలక్ట్రానిక్స్ ఆర్టిజిఎస్ మంత్రి నారా లోకేష్‌ని విజయవాడ లో ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నియోజకవర్గంలో బలోపేతం కొరకు చేయవలసిన చర్యలను లోకేష్‌తో చర్చించారు. పార్టీ సభ్యత్వ నమోదు తదితర అంశాలను కూడా చర్చించారు. యలమంచిలి నియోజకవర్గంలోని పలు సమస్యలను ఈ సందర్భంగా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు.

## వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు మెరుగు

ఆనందపురం అక్టోబర్ 5, ప్రభాతవార్త



విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులను నేర్చుకోవడం వలన ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని బాలికా శిశు అభివృద్ధి అధికారి కలిశా బేగం చెప్పారు. ఆనందపురం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వృత్తి విద్య ఇంట ర్నెషిప్ ప్రోగ్రాంను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలిశా బేగం మట్లాడుతూ ఇలాంటి కోర్సులను హైస్కూల్ స్థాయిలోనే అభ్యసించడం వలన పదో తరగతి పూర్తి అయిన వెంటనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.రామకృష్ణ పట్నాయక్, యుగశక్తి ఒకేషనల్ కోర్సు కో–ఆర్డినేటర్ రిషికేష్, బ్యూటీ అండ్ వెల్నెస్ ఉపాధ్యాయురాలు అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



## కిక్ బాక్సింగ్‌లో ఎన్ఎస్ఆర్ ఐటి విద్యార్థి ప్రతిభ

ఆనందపురం అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని సొంట్యాంలో ఉన్న ఎన్ఎస్ ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి కిక్ బాక్సింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. సిఎస్ఎం మొదట సంవత్సరం చదువు తున్న జి.అజయ్ దిండిగల్ అనే విద్యార్థి సెప్టెంబర్ 27 నుంచి 30 వరకూ ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్నాడు. అక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. ఈ మేరకు కళాశాల కార్యదర్శి ఎన్.ప్రసాదరాజు, ప్రిన్సిపాల్ శంభు ప్రసాద్, సిఎంఓ సుబ్బరాజులు అజయను, వ్యాయామ ఉపాధ్యాయుడను అభినందించారు.

## అమ్మవారికి కూరగాయలు, పండ్లుతో అలంకరణ

ఆనందపురం అక్టోబర్ 5, ప్రభాతవార్త



ఆనందపురం ఎస్సీ బీసీ కాలనీ కొండపై ఉన్న దుర్గా భవాని ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అన్నపూర్ణ మాత అవతారంలో ఉన్న అమ్మవారిని కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో భక్తులు ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో సుమారు 3000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద యెత్తున పాల్గొని అమ్మ వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



## మాజీ ఎంపి జీవీఎల్‌కి ఘన స్వాగతం

గాజువాక, అక్టోబర్ 5, ప్రభాతవార్త

డిల్లీ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న బిజెపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావుకి గాజువాక బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం విశాఖ విచ్చేసిన ఆయనకు గాజువాకలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బిజెపి సభ్యత్వం నమోదులో పాల్గొననున్నట్లు తెలిపారు. స్వాగతం పలికిన వారిలో గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, నాయకులు వలిరెడ్డి శ్రీనువాసరావు, నాగేశ్వరరావు, రాజాసింగ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## 68వ వార్డులో గీతం హాస్పిటల్ ఉచిత డెంటల్ క్యాంప్

గాజువాక,అక్టోబర్ 5,ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు పరిధి రాంనగర్‌లో గీతం హాస్ప టల్ వారు ఉచిత డెంటల్ శిబిరాన్ని శనివారం నిర్వ హించారు. వార్డ్ వైసిపి ఇన్చార్జ్ గుడివాడ లతీష్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు విని యోగించుకున్నారు. డెంటల్ రోగులకు అనేక పరీక్షలు జరిపి చికిత్సలు చేశారు.స్వచ్ఛందంగా సేవలు అందించిన గీతం డెంటల్ హాస్పటల్ వైద్య బృందానికి వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, వార్డ్ ఇంచార్జ్ గుడివాడ లతీష్ ధన్యవాదాలు తెలిపారు.




## మానవహారంను సక్సెస్ చేద్దాం

గాజువాక,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం ఆదివారం ఉదయం 8గంటలకు అగనంపూడి నుంచి గాజువాక వరకు జరిగే మానవ హారాన్ని విజయవంతం చేయాలని స్టీల్ ప్లాంట్ అఖిల పక్ష కార్మిక సంఘాలు పిలుపుని చ్చాయి. అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన భవనం, బీసీ గేట్‌ల వద్ద శనివారం ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా నుద్దేశించి కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీ కరణ చేయడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఉక్కును సెయిల్ లో విలీనం చేస్తూ, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేసారు. ఉక్కు ఉద్యోగుల పెండింగ్ సమస్యలతో పాటు దసరా బొనస్ చెల్లించాలని అన్నారు. ఉక్కు కర్మాగారం సమస్యల పరిష్కారం కోసం జరిగే మానవ హారంలో ఉక్కు కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏ.ఐటియూసి నాయకులు జె.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో కార్మిక సంఘాల నాయకులు డి. ఆదినారాయణ, కె.ఎస్.ఎన్ రావు, మసేన్ రావు, కె.రాజబాబు, నరేష్ కుమార్, జి.ఆనంద్, జె.అయోధ్య రామ్, రామస్వామి, వైటి దాస్, నీరు కొండ రామచంద్రరావు, కారు రమణ, పివి రమణ మూర్తి, కొమ్మి నేని శ్రీనివాసరావు, గుమ్మడి నరేంద్ర, డేవిడ్, దాసరి శ్రీనివాస్, నమ్మి సింహాద్రి, ఎస్.మోహన్‌బాబు, దొమ్మేటి అప్పారావు, బొడ్డు పైడి రాజు, చీకటి శ్రీనివాస్, రామ్ కుమార్, అట్టా అప్పారావు, కాంద్రేగుల శ్రీనివాస్ నాయుడు, మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు

మాధవధార, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మాధవధార, సీతాన్నాగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహా లక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నావరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు శనివారం అన్నపూర్ణ దేవి గా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. వివిధ రూపాల్లో దర్శనం ఇస్తున్న కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలు తరలివస్తున్నారు.సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ దేవి అలంకారాన్ని చూసేందుకు భక్తులు తరలివచ్చారు. ఓ చేతిలో అక్షయపాత్ర, మరో చేతిలో గరిట పట్టుకుని ప్రజల ఆకలి దప్పులను తీర్చే తల్లిగా అన్నపూర్ణ దేవి రూపం భక్తుల్లో పారవశ్యాన్ని నింపుతుంది. దేవాలయాల్లో రోజుకో రూపంలో దర్శనమిస్తున్న కనకదుర్గా అమ్మవారిని దర్శించుకుని భక్తులు తరిస్తున్నారు. ఆ తల్లి అనుగ్రహం కోసం భక్తులు నిత్యం ఉపవాసాలుంటూ నిష్టగా పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మ కర్త సనపల కీర్తి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా విశేష పూజలు నిర్వహించి, ఆవరణలో పెద్ద ఎత్తున్న సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా సనపల కీర్తి మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో మూడవ రోజు దుర్గమ్మ అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తున్నారని అందరికీ అన్నం పెట్టే అమ్మగా అన్నపూర్ణను భక్తులు కొలుస్తారు. అసలు అన్నపూర్ణాదేవిని కొలిస్తే ఎప్పుడు ఆహారానికి ఇబ్బంది ఉండదని అమ్మను కొలిచిన వారి గృహం సౌభాగ్యంతో వర్ధిల్లుతుందని భక్తుల నమ్మకం అని అర్చకులు తెలిపారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద ఎత్తున్న ఏర్పాట్లు చేసినట్లు,ఆలయ ఆవరణలో తీర్థ ప్రసాదాలను ఆలయ ధర్మ కర్త సనపల కీర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొని పూజలు నిర్వహించారు.

## "అన్నపూర్ణా దేవి అవతారం" అన్నసమారాధనే పరమార్థం

మాధవధార, అక్టోబర్ 5, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రుల పూజా మహోత్సవాల సందర్భంగా బాలయోగి గుడి వద్ద గల బాలయోగి యూత్ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, కంచరపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ దివ్యభారతి హాజరు అయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి చేతులు మీదుగా అన్నసమారాధన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ వారిని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ పప్పల వరాహ నరసింహం పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు డిప్యూటి సి.ఎం.పవన్ కళ్యాణ్ చొరవ చూపాలి

### స్టీల్ ప్లాంట్, ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడాలి -పవన్ ఇంటిముందు నిరసనలను వ్యక్తచేసిన ఉక్కు ఉద్యోగులు




గాజువాక, అక్టోబర్ 5, ప్రభాతవార్త

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల పరి రక్షణకు ఏ.పి.డిప్యూటీ సి.ఎం.పవన్ కళ్యాణ్ వెంటనే కేంద్రంతో మాట్లాడాలని ఉక్కు ఉద్యోగులు డిమాండ్ చేశారు. గత నెల సుమారు 100 మంది ఉద్యోగులు పవన్ కళ్యాణ్‌ని కలిసి తమ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాల్సిందిగా కోరుదామని మంగళగిరి జనసేన కార్యాలయానికి బయలుదేరి వెళ్లే లోపల అపోయిం ట్మెంట్ లేదని, అపోయింట్మెంట్ ఖరారు చేసి కబురు పెడతామని జనసేన వర్గాలు తెలిపాయని. కానీ నేటికీ ఎటువంటి సమాచారం లేదని వాపోయారు. అందుకే పవన్ కళ్యాణ్‌ని ఎలాగైనా కలవాలని, తమ సమస్యల్ని చెప్పుకోవాలని వైజాగ్ ఉక్కు ఉద్యోగులు శనివారం మంగళగిరి జన సేన కార్యాలయం వద్ద బైఠాయించారు. ప్లాంట్‌లో జరుగుతున్న పరిణామాలు, మేనేజ్మెంట్ పెడుతున్న ఆర్థిక కత్తిరింపులు, బిక్కు బిక్కు మంటూ బ్రతకడం ఇక తమ వల్ల కాదని, 5 కోట్ల ఆంధ్రుల కోసం మోడీ గారిని పవన్ కళ్యాణ్ అడుగుతాన్నారు స్టీల్ ప్లాంట్ రక్షించి తమను కాపాడాలి అని ఎల్లుండి జరగబోయే హై లెవెల్ మీటింగ్‌కి పవన వెళ్లి తన వాగ్దానం నెరవేర్చాలి అని మంగళగిరి ఆఫీసు గేట్ దగ్గర రోజంతా మండుటెండలో ప్లకార్డులు,ఫ్లెక్సీలతో యువ కార్మికులు యు.అప్పలరాజు, డొంకాడ రాజా, ఇందల శివ బైఠాయించారు.

## రోడ్డు ప్రమాదంలో పంచాయితీ వార్డు సభ్యుడు మృతి మహిళకు తీవ్ర గాయాలు

ఆనందపురం అక్టోబర్5, ప్రభాతవార్త



మండలంలోని తర్లువాడ గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడు శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సిఐ చింతా వాసునాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తర్లువాడ పంచాయితి 5వ వార్డు సభ్యుడైన మజ్జి అప్పలరాజు(50) గోవా తదితర ప్రాంతాలకు కూలీలను తీసుకొని వెళ్ళి కాంట్రాక్టు పనులు చేస్తుంటాడు. ఇటీవలే గోవా తదితర ప్రాంతాలకు వెళ్లి శుక్రవారం రాత్రి ఇంటికి వచ్చాడు. శనివారం ఉదయం అప్పలరాజు తనకు వరసకు అక్క అయిన బాలి అప్పలకొండతో కలిసి మోటార్ బైక్ పై తర్లువాడ గ్రామ శివారున గల వినాయకుని గుడికి వెళ్తున్నారు. వారు గుడి సమీపంలోకి చేరుకునే సరికి బైక్‌తో రోడ్డు పై పడడంతో అప్పలరాజు తలకు తీవ్ర గాయాలు కాగా అప్పలకొండ కూడా గాయపడింది. ఈ మేరకు కొంత మంది స్థానికులు వారిని చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అప్పలరాజు మృతి చెందాడు. గాయాలు పాలైన అప్పల కొండ చికిత్స పొందుతోంది. మృతుడు అప్పలరాజుకు భార్య అచియ్యమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంఘటన విషయమై సిఐ వాసునాయుడు మాట్లాడుతూ మోటార్ బైక్ అదుపుతప్పి ప్రమాదం జరిగిందా? ఏదైనా వాహన ఢీకొట్టి పరారైందా అన్న కోణంలో విచారణ జరుపుతున్నామని చెప్పారు. కేసుని ఎస్ఐ గంట్యాడ సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.



## మల్కాపురంలో యువకుడు దారుణ హత్య

### ఆస్తితగాదాలకు బలైన యువకుడు -అన్న కొడుకే మట్టుపెట్టిన వైనం

గాజువాక, అక్టోబర్ 5,ప్రభాతవార్త

ఆస్తి తగాదాల కారణంగా ఓ యువకుడు దారుణ హత్యకు గురై య్యాడు. మల్కాపురం పోలిస్టేషన్ పరిది శెట్టిబలిజి వీధిలో శుక్ర వారం అర్ధరాత్రి ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్కాపురం శెట్టిబలిజావీధిలో సరిపల్లి వాసు(47) తన భార్య పిల్లలతో గత కొంత కాలంగా నివాసం ఉంటున్నాడు. వాసుకు అన్నయ్య అయిన సింహచలం మొదటి భార్య కోడుకు (మృతుడికి స్వయాన అన్న కోడుకు) సరిపల్లి పవన్ సాయి తన కుటుంబ సభ్యులతో దొండవర్తి వద్ద నివాసం ఉంటున్నాడు, ఇతను మెడికల్ రిప్రజెంటివ్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా మృతుడు వాసుకి, తన అన్న సింహచలంకు సోదరి అయిన వరలక్ష్మి 61వ వార్డు వెంకన్నపాలెంలో మూడు అంతస్తుల భవనంలో ఉండేది. ఇమె శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. వరలక్ష్మి మూడు అంతస్తుల భవనంలో క్రింద భాగంలో ఆమె కుమార్తె దేవి భర్త గోపి( వరలక్ష్మి స్వయాని తమ్ముడు గోపి) ఉంటున్నారు. వరలక్ష్మి దహనసంస్కరణలు జరపగా కార్యక్రమం అనంతరం అదే రోజు సాయిం త్రం కుటుంబ సభ్యులంతా కూర్చుని మాట్లాడుకుంటున్న క్రమంలో వరలక్ష్మి ఇల్లు పంపక విషయం వచ్చింది. ఈ క్రమంలో వరలక్ష్మి కుమారుడు సోదరి అయిన దేవికి వారు ఉంటున్న క్రింద ఇల్లు ఇవ్వనని వాదించారు. ఈ క్రమంలో అక్కడ ఇరువురు మధ్య వాదన జరిగింది. ఈ క్రమంలో దేవి భర్తపై గోపితో వరలక్ష్మి కుమారుడు బలంగా వాదించి తోపులాట జరగటంతో గోపిసోదరుడైన వాసు (మృతుడు) వచ్చి గోపిని తన సోదరి కుమారుడును చెదరగొట్టాడు. వీరి మధ్య వాదన జరుగుతుండగా దేవి తన సొంత సోదరుడైన పవన్ సాయి (నిందితుడు)కి ఫోన్ చేసి తన భర్తపై దాడి చేస్తున్నారని తెలపడంతో పనన్ తన కుటుంబ సభ్యులతో పాటు స్నేహుతులను తీసుకుని వెంకన్నపాలెం వచ్చి వరలక్ష్మి కుమారుడుపై దాడికి దిగే యత్నం చేశారు. వీరిని అడ్డుకునేందుకు మృతుడు వాసు అక్కడకు వెళ్లాడు. ఈ క్రమంలో పవన్ వాసుపై పిడిగుద్దులు గుద్ది, బలంగా తోసేయ్యడంతో వాసు తల నేలకు బలంగా తగలటంతో వాసు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడు భార్య మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చెయ్యటంతో ఘటన స్థలానికి వచ్చిన సీఐ విద్యాసాగర్ జరిగిన దాడిపై విచాణ జరిపి ఘటనకు కారకుడైన పవన్ ను అదువులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మల్కాపురం పోలీసులు తెలిపారు.

## షిప్యార్డ్ కాలనీలో ఘనంగా అన్నసమారాధన

గాజువాక,అక్టోబర్ 5,ప్రభాతవార్త



జీవీఎంసీ 40వ వార్డు పరిధి షిప్యాడ్ కాలనీలో విజయదశమి దుర్గా నవరాత్రులలో భాగంగా సింధియా డిపి బాయ్స్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ చరిత్ర గలిగిన షిప్యార్డ్ కాలనీలో వీధి వీధిన పోటీపడి దుర్గా నవరాత్రులు, వినాయక చవితి మహోత్సవాలను జరుపుకునే వారని, నేడు కాలనీలో నివాసాలు తక్కువ అయినప్పటికీ కాలనీ వాస్తవ్యులను అందరినీ సింధియా డిపి బాయ్స్ ఏకతాటిపైకి తీసుకువచ్చి అమ్మ వారు ఉత్సవాలను జరిపించడం ఐకమత్యానికి సోదర భావానికి భక్తి భావానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపి బాయ్స్ కమిటీ కుర్రాళ్ళు, కాలనీ పెద్దలు, షిప్యార్డ్ గుర్తింపు యూనియన్ నాయకులు, కార్మికులు, భవాని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి నవరత్న అవార్డుల కార్యక్రమం

విశాఖపట్నం, అక్టోబర్ 5,ప్రభాతవార్త



ఈ పండుగ సీజన్ పునస్కరించుకుని "వరల్డ్ ఆఫ్ ఉమెన్ ఫెడరేషన్ ఇండియా" వారు ఇటీవల హైదరాబాద్‌లో "శక్తి నవరత్న అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజానికి చేసిన విశేష సేవలకు మరియు మహిళా సాధికారత ను పరిగణనలోకి తీసుకుని కొంతమందికి ఈ అవార్డులను అందజేశారు. ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డుకు సన్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి మేడమ్ గారిని గుర్తించి ఎంపిక చేసి, నగరంలోని ప్రముఖుల మధ్య ఈ అవార్డుని బహుకరించినందుకు గర్విస్తున్నాము. విద్యా రంగంలో ఆశా చేసిన విశేష కృషికి లభించిన ఈ అవార్డు సందర్భంగా అభినందనలు తెలియదజేస్తున్నామన్నారు.

## ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీని కలిసిన సురేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త



ఎన్డీఏ కూటమి రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ శనివారం అమరావతి సచివాలయ కార్యాలయంలో మంత్రులను, అధికారులను కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లాలో సమస్యలపై వినతి పత్రలు అందజేశారు. ఇదే సందర్భంలో ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ ని మర్యాదపూర్వకంగా కలిసివారికీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మా ప్రాంత పర్యటక అభివృద్ధికి కృషి చేయాలని, గిరిజన నిరుద్యోగులకుమరింతగా పర్యాటకంలో ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేయాలని వారికి విన్నవించారు. దానికి ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ సానుకూలంగా స్పందించి నీ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారని అన్నారు. ఇదే సమయంలోగిరిజన ప్రాంతం నుండి టూరిజం సభ్యులుగా ఎన్నికైనటువంటి కిల్లు రమేష్ నాయుడుకి కూడా అభినందనలు తెలిపారు. వారితో కూడాఈ ప్రాంత అభివృద్ధికి నాయకులందరితో కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని, కోరినట్లు చెప్పారు ఆయన తెలిపారు.

## నర్సీపట్నంలో ఉన్న ఇసుకను ఉచితంగా అందించాలి

### నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం అక్టోబర్, 05 ప్రభాతవార్త

నర్సీపట్నం గబ్బాడ స్టాక్ పాయింట్ లో ఉన్న ఇసుకను తక్షణమే ఉచితంగా అందించాలని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. శనివారం నర్సీపట్నం ఆర్డివో వి.వి.రమణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన గణేష్ మాట్లాడుతూ గబ్బాడ ఇసుక పాయింట్లో వేల టన్నుల ఇసుక విల్వ ఉన్నప్పటికీ భవన నిర్మాణదారులకు సరఫరా చేయకపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో సుమారు 5వేల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారన్నారు. టీడీపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇసుకను ఉచితంగా అందిస్తామని చెప్పారని, 5 హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. వేల టన్నుల ఇసుకను తక్షణమే ఉచితంగా అందించాలని ఆర్డివోను కోరామన్నారు. 15 రోజుల్లో ఇసుకను అందించకపోతే ఈ నెల 21న నర్సీపట్నంలో శాంతియుత నిరసన ర్యాలీ చేపడతామని చెప్పారు. అంతకు ముందు క్యాంపు కార్యాలయంలో నిరసన ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు, గొలుగొండ జెడ్పిటిసి గిరిబాబు, మాకవరపాలెం మాజీ ఎంపిపి రుత్తల సత్యనారాయణ, తమరాస శ్రీనివాస్, పెట్ల నాయుడు, చింతకాయల వరుణ్, లెక్కల సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు డీఎఫ్ఓ వినోద్‌కుమార్ సత్యసాయి జిల్లాకు బదిలీ

### పాడేరు డీ ఎఫ్ ఓ గా పోతమశెట్టి వెంకట్ సందీప్ నియామకం:





పాడేరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

పాడేరు అటవీ శాఖ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కే.వినోద్ కుమార్ ను సత్యసాయి జిల్లా డీ ఎఫ్ ఓ గా ఆశాఖ ఉన్నతాధికారులు బదిలీ చేసారు.పాడేరు డీ ఎఫ్ ఓ గా పోతమశెట్టి వెంకట్ సందీప్ ను నియమించారు.బదిలీ పై వెళుతున్న డీ ఎఫ్ ఓ వినోద్ కుమార్ కు పాడేరు డివిజన్ అటవీ శాఖ అధికారులు,ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు సన్మాన సభను ఏర్పాటు చేసి జ్ఞాపికలను అందజేసి శాలువాలతో సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పాడేరు డివిజన్ అటవీ శాఖ రేంజ్ అధికారి,ఫారెస్ట్ అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించారు.

## 'రామ్‌కి -నాబార్డ్ 'ప్రత్యేక వైద్య శిబిరం




కొయ్యూరు, అక్టోబర్, 05, ప్రభాతవార్త

వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో సీజనల్ వ్యాధులు ఉధృతి పెరుగుతున్నందున నాబార్డ్ –రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మంపలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. రాంకీ ఫౌండేషన్ మేనేజర్ హరికృష్ణ నేత్రుత్వంలో ఏర్పాటు చేసిన ఈ వైద్యశిబిరంలో మహిళలకు,వృద్ధులకు, దిర్ఘకాలిక వ్యాధిగ్రాస్తులకు రాజేంద్రపాలెం పీహెచ్ సి వైధ్యాదికారిణి డా. మనోజ్ఞ వైద్య పరీక్షలు జరిపి ఉచిత మందులు పంపిణి చేశారు. గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్స్, పౌడర్ మరియు మల్టీ విటమిన్స్ టానిక్స్, ఐరెన్ ట్యాబ్లేట్స్ పంపిణి చేశారు. చిన్న పిల్లలకు సిరప్స్ అందించారు.మహిళలు, వృద్ధులు, చుట్టుపక్కల పలు గ్రామాల ప్రజలందరూ ఈ ప్రత్యేక వైద్య శిబిరం సద్వినియోగం చేసుకున్నట్టు రాంకీ ఫౌండేషన్ మేనేజర్ హరికృష్ణ, వైద్యాధికారిణి మనోజ్ఞ తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా విటమిన్స్ లోపం ఉన్నట్టు వైద్య దికారిణి తెలిపారు. కార్యక్రమం లో పీహెచ్ %ఖుతీఅ% సిబ్బంది మరియు రాంకీ ఫౌండేషన్ సిబ్బంది ఎన్.శ్రీను, రామారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బొలిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన బుద్ధ



అనకాపల్లి, అక్టోబర్, 05, ప్రభాతవార్త

సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు మాతృమూర్తి సంజీవమ్మ స్వర్గస్తులైన నేపథ్యంలో శనివారం దేవునిగుమ్మంలో వారి స్వగృహములో పెద్దకర్మ కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంజీవమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అంతకుముందు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పీలా గోవింద సత్యనారాయణ, దాడి రత్నాకర్, బత్తుల తాతయ్యబాబు, బ్రహ్మనాయుడు, కొణతాల వెంకటరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.

## అంగన్వాడీలకు మంత్రి సంధ్యారాణి వరాలు జల్లు



సాలూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త : అంగన్వాడీలు యూనియన్ పెట్టి భవిష్యత్ పాడు చేసుకోకూడదని అలాగే మీరు చెప్పేది టిడిపి కూటమి ప్రభుత్వం వింటుందని త్వరలోనే అంగన్వాడీ పెన్షన్ కూడా అర్హులని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సంధ్యారాణి అంగన్వాడీలకు వరాల జల్లు కురిపించారు. శనివారం ఉదయం పట్టణ వెలమపేట కల్యాణ మండపంలో మహిళ రక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ మహిళలకు అన్యాయం జరిగిన వెంటనే పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్లకు తెలియజేయాలని, బాల్య వివాహాలు అరికట్టే బాధ్యత అంగన్వాడీలపై ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రకారం దీపావళి నుంచి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు అందిస్తామని సభ ముఖ్యంగా మంత్రి సంధ్యారాణి తెలిపారు. పిడి ఎంఎం రాణి, ఆరజెడి చిన్మయిదేనని ఎఎస్పీ అంకిత, పెద్దఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



రామభద్రపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త : ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎప్పటిలాగానే సాదాసీదాగా జరిగింది. శనివారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గతంలో స్థానిక శాసనసభ్యుడు ప్రతీ సమావేశానికి హాజరై అంతా తానై నడిపించేవారు ప్రభుత్వం మారిన తరువాత జరుగుతున్న సమావేశాల్లో అధికారులు కూడా తమ పందాను మార్చి టీడీపి నాయకులు అడిగని సమస్యలకు సమాధానం పరిష్కారం చాలా దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల వారు తమ తమ పాత బాణీలో టీడీపీ నాయకుల భజనకు ప్రాధాన్యత కల్పిస్తూ మాట్లాడటం గమనార్హం. మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన ఎం.రత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో మండల జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ, మండల తశీల్దార్ ఆకుల సులోచనరాణి, మండల విద్యాశాఖాధికారులు, ఎ.తిరుమల ప్రసాద్, పెంటయ్య మండల వ్యవసాయాధికారి వెంకటయ్య, స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దిలీప్, పశువైద్యాధికారి డాక్టర్ సురేష్, హౌసింగ్, విద్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోళ్ల కృషి నెరవేరింది



శృంగవరపుకోట, అక్టోబర్ 5 ప్రభాతవార్త : మండలంలోని పక్కా కొండ ప్రాంతాల్లో ఉన్న దారపర్తి మూల బొడ్డవర గిరిజన గ్రామా లకు మహర్ధశ పట్టనుంది. త్వరలో ఆయా గ్రామాల్లో పక్కా రోడ్ల నిర్మాణాలు జరగ నున్నాయి. ఆదిమ గిరిజన తెగలకు సంబందించిన గ్రామాల్లో ప్రభుత్వ శాఖల ద్వార మౌళిక సదుపాయాల కల్పన అభివృద్ధి చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం జాతీయ గ్రామీణ ఉన్నత అభియాన్ యోజన పతకాలను అమలు చేశారు. ఈ పథకంలో దారపర్తి, మూలబొడ్డవర గిరిజన గ్రామాలను చేర్చారు. దారపర్తి పంచాయతీ గూనపాడు గ్రామం నుంచి మూల బొడ్డవర పంచాయతీలోని చిట్టంపాడు, శనగపాడు, మెట్టపాలెం వరకు సుమారు పది కిలోమీటర్ల మేర పక్కా రోడ్ల నిర్మాణానికి 11.30 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. అయితే ఆయా గ్రామాల్లో పక్కా రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కోళ్ళ ఎనలేని కృషి చేశారనండంలో ఎటువంటి సందేహం లేదు. ఏదిఏమైనా కోళ్ళ కృషితో త్వరలో దారపర్తి, మూలబొడ్డర గ్రామాలకు పక్కా రోడ్లు నిర్మాణంతో మహర్ధశ పట్టనుంది.

## ఇసుక రీచ్‌ను పరిశీలించిన బొబ్బిలి ఆర్డీఓ



తెర్లాం, అక్టోబర్ 5 ప్రభాతవార్త : మండల పరిధిలోని కూనుమూరు గ్రామ సమీపంలో గల వేగావతి నది ఇసుక రీచ్‌ను బొబ్బిలి ఆర్డీఒ వి.ఎస్.ఎస్.రామ్మోహన్‌రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక రీచ్‌లో ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినట్లు ఫిర్యాదు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అందుకు సంబందించిన అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ ఇసుకను ఉచితంగా సరఫరా చేసేందుకు పలు చోట్ల స్టాకు ఏర్పాటు చేస్తున్నట్లు వాటి ద్వారా లబ్దిదారులకు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకు ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఉప తహశీల్దార్ గొంగాడ సత్యనారాయణ, విఆర్ఒల, విఆర్ఎలు పలు రైతులు ఉన్నారు.

## మత్తు పదార్ధాలకు యువత దూరంగా ఉండాలి

- సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.వి.రమణ



గజపతినగరం, అక్టోబరు 5 ప్రభాతవార్త : యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని గజపతినగరం సిఐ ఎ.వి.రమణ సూచించారు. శనివారం సాయంత్రం మండలంలోని మరుపల్లి గ్రామంలో జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సంకల్పం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్ధాలతో జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. గంజాయి ఆనవాళ్లు ఎక్కడ కనిపించినా తమకు సమాచారం అందించాలని అన్నారు. సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వాహనదారులు హెల్మెట్ ను విధిగా ధరించాలన్నారు. ట్రాపిక్ నిబంధనలు పాటిస్తూ తమకు సహకరించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టచర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.లక్ష్మణరావు, గ్రామస్తులు ,ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మకు పెద్ద ఎత్తున పూజలు

రామభద్రపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త : రామభద్రపురం మేజర్ పంచాయతీ మండల కేంద్రంలో సాయినగర్ కాలనీలో దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శనివారం మూడు రోజు అమ్మవారు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. ఉదయం ఆరు గంటల నుంచి అమ్మవారికి అభిషేకాలు పూజలు ఆలయ పురోహితులు విశ్వేశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ పీఠాదిపతి విద్యాసాగర్ భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మసేవలో ఉన్నటువంటి దేవుడమ్మ లక్ష్మి అమ్మ నియమ బందనలు భక్తులందరికీ తెలియజేశారు.

## ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలు విజయవంతం చేయండి



గరివిడి, అక్టోబర్ 5 ప్రభాతవార్త : విజయనగరంలో ఈ నెల 6,7 తేదీల్లో నిర్వహి స్తున్న ఎపిటిఎఫ్ ఎనబై వసంతాల వేడుకలు ఇరవైవ విద్యావైజ్ఞానిక రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా గౌవవాధ్యక్షులు మీసా వెంకటరమణ కోరారు. ఎపిటిఎఫ్ లక్ష్యాలను ఈ సందర్బంగా మీసాల పేర్కొంటూ విద్యాప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమం, సమాజ శ్రేయస్సు, మహిళా సాధికారత, పింఛన్ విదానం, నూతన జాతీయ విద్యా విధానంపై చర్చ అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకి నివేదిక అందించనున్నామని ఆయన పేర్కొన్నారు. మంత్రులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిదులు, అనేక మంది పాల్గొనే సభలో ఉపాధ్యాయులు, విద్యావంతులు నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఉపాధ్యాయ సంఘ స్థానిక, రాష్ట్ర జాతీయ నాయకులు పాల్గొంటారని మీసాల వెంకటరమణ తెలిపారు.

### పారిశుద్ధ్య కార్మికుడు కుటుంబానికి
## జరజాపుపేట గ్రామస్థులు చేయూత



నెల్లిమర్ల, అక్టోబరు 5 ప్రభాతవార్త : నగరపంచాయతీలోని జరజాపుపేటలో ఇటీవల అకాల మరణం చెందిన పారిశుద్య కార్మికుడు బొమ్మాలి వెంకట్ కుటుంబానికి ఆ గ్రామస్తులందరూ మానవతా దృక్పధంతో, సామాజిక బాధ్యతగా భావించి ఆర్ధిక సాయం చేశారు. మొత్తం గ్రామస్తులందరూ అందించిన సహకారంతో సమకూరిన ఒక లక్ష 4 వేల రూపాయిల మొత్తాన్ని గ్రామ పెద్దల చేతుల మీదుగా స్వర్గీయ వెంకట్ సతీమణి వీరమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు అవనాపు సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, నల్లి చంద్రశేఖర్, తుమ్ము వెంకటరమణ, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, అవనాపు మురళీకృష్ణ, బోని వెంకటరమణ, బుగత శ్రీను, పోలుబోతు సత్యనారాయణ,వై.సన్యాసిరావు, బుగత లక్ష్మణరావు,ఉపాధ్యాయులు తాలాడ మహేష్, మద్దిల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరంలో నేటి నుంచి ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలు

- ఏర్పాట్లు పూర్తి.. హాజరు కానున్న 3 వేల మంది ప్రతినిధులు
- మూడు రోజుల పాటు జరుగనున్న మహాసభలు




విజయనగరం, అక్టోబరు 5 ప్రభాతవార్త : ఎపిటిఎఫ్ (1938) 80 వసంతాల వేడుకలు, 20వ విద్యావైజ్ఞానిక మహా సభలు విజయనగరం పూల్‌బాగ్ రోడ్డు లోని జె.కన్వెన్షన్ కళ్యాణ మండపంలో ఈ నెల 6వ తేదీ ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరుగునున్నాయి. ఇందుకు సంబంధించి మహాసభల నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మహాసభలకు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి సుమారు మూడు వేలకు పైగా హాజరు కానున్నారు. మహాసభల వేదికకు మాజీ ఎంఎల్‌సి, స్వర్గీయ మార్పు బాలకృష్ణమ్మ వేదికగా నామకరణం చేశారు. 6వ తేదీ ఆదివారం ఉదయం 9,30 గంటలకు ఈ వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఎపిటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.సదాశివరావు నిర్వహణలో జాతీయ పతాకాన్ని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఎఐఎఫ్ఇఎ పతాకాన్ని ఆ సంఘం అధ్యక్షుడు సుధీర్‌కుమార్, ఎపిటిఎఫ్ పతాకాన్ని ఉపాధ్యాయ ప్రగతి సంపాదకుడు జి.సత్యనారాయణ ఆవిష్కరించనున్నారు. 10 గంటలకు వైజ్ఞానిక మహాసభలను ఎఐఎఫ్ఆర్‌టిఇ చైర్మన్ ప్రొ.జగ్‌మోహన్‌సింగ్ ప్రారంభించనున్నారు. ప్రారంభ సమావేశం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి నిర్వహణలో రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు అధ్యక్షతన జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, జిల్లాకు చెందిన ఉన్నత స్థాయి ప్రజా ప్రతినిధులు, విద్యా రంగానికి చెందిన పలువురు అధికారులు, పలు ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారు. 6వ తేదీ మద్యాహ్నం 2.30 గంటలకు 'విద్యా రంగం-నల్ల చట్టాలు' అంశంపై ప్రొ.హరగోపాల్,'విద్యా హక్కు చట్టం' అంశంపై డి.రమేష్ పట్నాయిక్, 'సమాజం- ఉపాధ్యాయులు'అంశంపై డాక్టర్ జతిన్‌కుమార్,'జాతీయ విద్యావిధానం 2020- ఎపిలో అమలు' అంశంపై ఆర్.శివప్రసాద్,'ప్రజల భాషలో విద్యా బోధన' అంశంపై ఎద్మ మాధవరెడ్డి, 'ఉపాధ్యాయ విద్య' అంశంపై బి.విజయభాస్కర్ అతిథి ఉపన్యాసాలు చేస్తారు. సాయంత్రం 6.30 నుంచి వై.సత్యం, సన్నశెట్టి రాజశేఖర్‌ల ఆద్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరుగునున్నాయి.

## మన్యం జిల్లాలో దారుణం..



కురుపాం, అక్టోబర్ 5 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కురుపాం మండలం లంకాజోడు గ్రామంలో ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో సహా ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బిడ్డిక రమ్య, రమేష్ దంపతులకు ఒక పాప, ఒక బాబు ఉన్నారు. అయితే రమ్య, రమేష్ కుటుంబ కలహాలతో ఘర్షణ పడేవారు. ఇది భరించలేని రమ్య ఆరు నెలల చిన్నారి ఆరోహిణి,ఐదేళ్ళ అర్జున్‌కి విషం ఇచ్చి తాను కూడా తాగింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే స్పందించి హుటాహుటిన వీరిని భద్రగిరి ఆసుపత్రికి తరలించడంతో వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న నీలకంఠాపురం ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన ఎ.సరళ



చీపురుపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త : చీపురుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎ.సరళ శనివారం బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు జిల్లా నుంచి చీపురుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారగా ఆమె ఇక్కడకు బదిలపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ మండల పరిషత్ అభిశృద్ధి అధికారిగా విధులు నిర్వహించిన కె.రామకృష్ణరాజుకి నెల్లిమర్కల మండలం బదిలీ కాగా ఆయన స్థానంలో ఏ సరళ పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. అదేవిధంగా చీపురుపల్లి మండల పంచాయతీ విస్తరణ అధికారిగా చీపురుపల్లిలో విధులు నిర్వమించిన అన్నపూర్ణదేవికి గుర్ల మండలం ఇవోపిఆర్‌డిగా బదిలీ కాగా ఆమె స్థానంలో బోగాపురం ఇవోపిఆర్‌డిగా పనిచేస్తున్న ఐ.సురేష్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఎంపిడివో, ఈవోపిఆర్‌డిలకు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

## ఎంఎస్ఎంఇ చైర్మన్‌ను కలిసిన పెంట తిరుపతిరావు



మక్కువ, అక్టోబర్ 5 ప్రభాతవార్త : విజయవాడ ఎం.ఎస్.ఎంఈ కార్పొరేషన్ కార్యాలయంలో ఏపీ మైక్ర, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్మణ్గఆ బాధ్యతలు స్వీకరించిన తమ్మిరెడ్డి శివశంకర్‌ని మక్కువ మండల జనసేన నాయకులు పెంట తిరుపతిరావు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చం అందించారు. మక్కువ మండలం జనసేన నాయకులతో పాటు, గులిపిల్లి సింహచలం, పార్వతీపురం నియోజక వర్గం జనసేన ఇన్‌చార్జి ఆదాడ మోహనరావు, పార్వతీపురం జనసేన కార్యకర్తలు , విజయనగరం జనసేన నాయకులు గురాన అయ్యలు పాల్గొన్నారు.

### మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజును అభినందించిన
## టిడిపి సీనియర్ నేతలు రవిశేఖర్, ఆనంద్ కుమార్



నెల్లిమర్ల, అక్టోబరు 5 ప్రభాతవార్త : టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగారాజు ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా నియమితులై విజయవాడలోని రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శనివారం ప్రమాణ స్వీకారోత్స వం చేసిన సందర్బంగా ఆయనను టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు ఆ ప్రమాణ స్వీకారోత్స వ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లు నేటి నుంచి

గజపతినగరం, అక్టోబరు 5 ప్రభాతవార్త : గజపతినరగం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 6వ తేదీ నుంచి డిగ్రీ ప్రధమ సంవత్స రం ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత సాదించి డిగ్రీ మొదటి సంవత్స రంలో జాయిన్ కాని విద్యార్ధినీ విద్యార్దులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిఎ పొలిటికల్ సైన్స్, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్‌సి బోటనీ, బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్, బిఎస్‌సి కెమిస్ట్రీలల్లో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేయనున్నామన్నారు. వివరాల కోసం 9912362922, 9866339655 నంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు.

## ఈ సృష్టికి మూలం తల్లే..!



లక్కవరపుకోట, అక్టోబర్ 5 ప్రభాతవార్త : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరారతి ఉత్స వాలలో మూడవ రోజు శనివారం చంద్రఘంట అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు అక్కా జోష్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం సాయంత్రం పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం జరిగిన పూజలలో సుపద ఆశ్రమ వ్యవస్థాపకులు యు.వి.ఎ ఎస్.రాజు మాస్టార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రవచన కార్యక్రమం భక్తుల్ని మంత్ర ముగ్దుల్ని చేసింది. తల్లి ఈ సృష్టికి మూలాధారం అమ్మఆరిని నింగి నెల నిప్పు నీరు అన్నింటికి మూలాధారం అమ్మవారే అని అందుకే ఈ సృష్టిలో ్రతి జీవిలో అమ్మకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అందుకే భగవంతుడు ప్రతి రూపంగా అమ్మను బావించాలన్నారు. తల్లి ప్రేమ నందు ఎటువంటి కల్మషం ఉండదని ఈ ప్రపంచంలో నిజంగా నమ్మదగిన వ్యక్తి అమ్మ అని నిజమైన ప్రేమగా పిల్లల పట్ల దుషిదీ అమ్మ మాత్రమే అన్నారు. నైతికత అందరికీ అలవడితే ఈ మోసాలు ద్రోహాలు అనే మాట ఎక్కడ వినబడదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లాకు రాక

విజయనగరం, అక్టోబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్ర చిన్న మద్య తరహా పరిశ్రమలు, ఎన్.ఆర్.ఐ వ్యవహారాలు, సెర్ప్‌శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం జిల్లాకు వస్తున్నారు. మంత్రి ఉదయం 4.45 గంటలకు పలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో నగరానికి చేరుకుని స్థానికంగా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

### మృతుల కుటుంబాల విషయమై
## సీఎం దృష్టికి తీసుకెళ్తా : మంత్రి సంధ్యారాణి



పాచిపెంట, అక్టోబర్ 5 ప్రభాతవార్త : డయేరియాతో బాధపడి మృతి చెందిన వారి రెండు కుటుంబాల విషయమై సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టిలో పెట్టి వారి సూచనల మేరకు మృతులు కుటుంబాలకు ప్రభుత్వపరంగా ఆదుకుంటామని గిరిజనశాఖ, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మృతులు సీతన్న, బంగారమ్మ కుటుంబాలకు భరోసా ఇచ్చారు. మండలంలో గత మూడు రోజులుగా విశ్వనాథపురం గ్రామంలో డయేరియా మహమ్మారి వ్యాధితో పలువురు అశ్వస్థతకు గురై ఆసుపత్రి పాలై ఇద్దరు మృత్యువాతకు చెందిన విషయం పాఠకులకు విదితమే. ఈ విషయం తెలుసుకున్న మంత్రి రాజదాని నుంచి హుటాహుటీన పాచిపెంట మండలం విశ్వనాథపురం గ్రామానికి శనివారం గ్రామాన్ని సందర్శించి వీధిలో పర్యవేక్షించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తమ ఇంటి ముందు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకుని మలవిసర్జన ఆరుబయట విసర్జకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్త తీసుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే అత్యవసర సమయంలో డయేరియా వ్యాధిగ్రస్తులకు ఒక అంబులెన్స్ ని కూడా రగామంలో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఆమె వెంట జిల్లా జాయింట్ కలెక్టర శోభిత, పాంచాలి సర్పంచ్ జి.యుగంధర్, మండల టిడిపి సీనియర్ నాయకులు, పూసర్ల నర్సి ంగరావు, కె.సురేష్, పలువురు స్థానిక నాయకులు అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎస్‌డిటిని కలిసిన రేషన్ డీలర్లు



దత్తిరాజేరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త : మండల నూతన సివిల్ సప్లయి డిటిగా కె.సత్యనారాయణ బాధ్యతలు చేపట్టిన ఆయనకు మండల డీలర్లు సంఘం అధ్యక్షుడు పాలూరి అప్పారావు, డీలరు తహశీల్దార్ పి.విజయబాస్కర్‌కు సిఎస్‌డిటికి బోకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు సకాలంలో సరుకులు విడిపించి ప్రజలకు అందజేయాలని తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు.

## యువత సేవాభావంతో పని చేయాలి



కురుపాం, అక్టోబర్ 5 ప్రభాతవార్త : యువత సేవాభావంతో పని చేయాలని మాజీ ఎంపి ప్రదీప్‌కుమార్‌దేవ్ అన్నారు. శనివారం కురుపాంలో నూతనంగా ఏర్పడిన వాయుపుత్రా సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సేవా భావంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైశ్య సంఘం అధ్యక్షుడు అందవరపు కోటేశ్వరరావు, ఎస్.ఐ నారాయణరావు, బోటు అనిల్, బోటు గౌరీశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా ఎం.సతీష్



శృంగవరపుకోట, అక్టోబర్ 5 ప్రభాతవార్త : ఎస్.కోట ఎంపిడిఒగా ఎం.సతీష్ నూతన బాధ్యతలు చేపట్టారు. ఈయన జామి మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఎంపిడివోకు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజాప్రతినిధులు ఉద్యోగులు సహకారంతో మండలాభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని ఎంపిడిఒ తెలిపారు.



## పంట పొలాలు పరిశీలన

బలిజిపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త : ఈ రోజు ఈ పంటలో సూపర్ చెక్‌లో భాగంగా వెంపురం, చిలకపల్లి, అరసాడ, సుభద్ర గ్రామాల్లో పర్యటించడం జరిగింది. ఈ సూపర్ చెక్‌లో జాయింట్ ఆజమాయిషిగా చేసిన ఈ పంటలో కొన్ని రికార్డ్స్ మళ్ళీ పంట పొలాలకి వెళ్ళి పరిశీలించి అవి సరిగ్గా ఉన్నాయో లేదా అని పరిశీలించడం జరుగుతుంది. ఈ విధంగా పంట పొలాలను మండల పరిధిలో రెవెన్యూశాఖ ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ అధికారులకు రికార్డ్స్ కేటాయించడం జరిగింది. ఈ రికార్డ్స్ సూపర్ చెక్ ఈ పంట అప్లికేషన్ వెరిఫై చేయడం జరుగుతుంది జియో రిఫరెన్స్ ప్రకారంగా ఏ సర్వే నెంబర్ కేటాయించారో ఆ పంట పొలాలకి వెళ్ళి పోట తీసి అప్లోడ్ చేయడం జరుగుతుంది.

## ఈనెల 14 వరకు శిక్షణా తరగతులు



చీపురుపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త : ఈ నెల 14 వరకు శ్రీకాకుళం జిల్లా టెక్కలి ఐతం కళాశాలలో చీపురుపల్లి బాయ్స్ హైస్కూల్ నుంచి ఎన్.సి.సి విద్యార్థులకు శిక్షణ తరగుతులు నిర్వహిస్తున్నట్లు ఎన్.సి.సి అధికారి మామిడి శ్రీనివాసరావు శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల నుంచి శిక్షణ తరగ తులకు వెళుతున్న ఎన్.సి.సి విద్యార్ధులకు అభినందనలు తెలియజేస్తూ వారు ప్రయాణించే వాహనానికి స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. చీపురుపల్లి నావెల్ యూనిట్ తరపున ఈ నెల ఐదో తేదీ వరకు నుంచి 14వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లా టెక్కలి ఐతం కళాశాలలో జరిగే ట్రైనింగ్ కాంపునకు బాయ్స్ హైస్కూల్ ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్ మాట్లాడుతూ శిక్షణ సమయంలో ప్రతి విద్యార్ధి ఉన్నత నవవడికతో పాటు క్రమశిక్షణ అలవరుచుకుని స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఎన్.సి.సి అధికారి మామిడి శ్రీను ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణా తరగతుల్లో విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఖచ్చితంగా ప్రయాణం చేసి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు మాస్టారు, ఇప్పిలి సురేష్, రెడ్డి శ్రీను, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## భక్తుల సౌకర్యార్థం సిసి రోడ్లు

మక్కువ, అక్టోబర్ 5 ప్రభాతవార్త : శంబర గ్రామంలో ఉన్న పోలమాంబ అమ్మవారి జాతరలో సిరిమాను తిరిగే ప్రదేశంలో చదురుగుడి, వనం గుడి వద్ద భక్తులు సౌకర్యార్థం సిసి రోడ్డు వేయుటకు అంచనాలు పంచాయతీరాజ్ సిబ్బంది తయారు చేయడానికి శనివారం ఆలయ ప్రాంగణంలో స్థల పరిశీలన చేశారు. గుడి ప్రాంగణంలో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటు ఇ.చిన్నంనాయుడు, పంచాయతీరాజ్ ఎఈ రంజిత్ అంచనాలు వేసి కొలతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి.వి. సూర్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### ఎంటిఎస్ ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజేషన్‌పై
## మహాసభల్లో చర్చించాలి

నెల్లిమర్ల, అక్టోబరు 5 ప్రభాతవార్త : 1998 డిఎస్‌సిల్లో ఎంపికై ఎంటిఎస్ ప్రాతిపదికన పనిచేయుచున్న ఉపాధ్యాయులు సర్వీసును క్రమబద్ధీకరించాలని ఎంటిఎస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటరావు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంతిన అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం నెల్లిమర్లలో ఎపిటిఎఫ్ (1938) రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజును, ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. విజయనగరంలో ఈ నెల 6 నుంచి జరుగునున్న ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభల్లో తమ అంశాన్ని చర్చించి ప్రభుత్వానికి నివేదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పి.లక్ష్మణరావు,కోశాధికారి ఎం.ఎస్.గోపీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ వరికి ఈ-పంట, ఈకేవైసీ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**ఆమదాలవలస, అక్టోబర్ 5, ప్రభాత వార్త :**

ఈ-పంట నమోదు, ఈకేవైసీ కార్యక్రమాన్ని రైతులు విధిగా చేయించుకోవాలని, ఆరోగ్యవంతమైన, నాణ్యమైన పంటలను పండించే దిశగా వారిని వ్యవసాయ అధికారులు కూడా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. ఆమదాలవలస మండలంలోని తొటాడ గ్రామంలో ఖరీఫ్ వరికి ఈ పంట నమోదు కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన సర్వే నంబర్లలోని వరి పంట పొలాలను శనివారం ఆయన పరిశీలించారు. గ్రామంలోని పలువురు రైతుల పొలాలను స్వయంగా పరిశీలించి ఈ-పంట నమోదుతో సరిపోల్చి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ వ్యవసాయ సహాయకుల పనితీరు, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుతున్న ఎరువులు, విత్తనాలు, ఇతర సేవలపై ఆరా తీశారు. ఈ కేవైసీ నమోదు లోని లోటుపాట్లు గురించి అడిగి తెలుసుకుని రైతులకు, వ్యవసాయ శాఖ అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. డ్రోన్ల సహాయంతో ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పంటల బీమా సహా నష్ట పరిహారం, గిట్టుబాటు ధర, పీఎం కిసాన్, అన్నదాత వంటి పథకాలు అన్నీ ఈ పంట నమోదుతోనే ముడిపడి ఉన్నాయని అందుకే ప్రతి రైతు తాము సాగు చేస్తున్న పంటలను ఈ పంట ద్వారా తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలన్నీ అందుతాయని స్పష్టం చేశారు. ఈ పరిశీలనకు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కోరాడ త్రినాధ స్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ రజిని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మెట్ట మోహన రావు, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ సుధీర్, పలువురు సర్వేయర్లు, వీఆర్వోలు హాజరయ్యారు.

# ఉచిత ఇసుక హామీని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

### - సిపిఎం జిల్లా సభ్యులు గంగరావు, సిర్ల




**కొత్తూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరావు సింహాచలం, సభ్యులు సిర్ల ప్రసాద్‌లు డిమాండ్ చేసారు. శనివారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రమైన కొత్తూరులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురూ మాట్లా డుతూ భవన నిర్మాణాలు చేసుకునేందుకు పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి ఉచితంగా ఇసుక లబించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇసుక అందుబాటులోకి తీసుకు రావాలని, నిర్మాణాలు చేసుకొనే వారిపై అధిక భారం లేకుండా చూడాలని ప్రభ్యుత్వాన్ని కోరారు. ఉచితంగా భవననిర్మాణాలకు ఇసుకను ఇస్తామని ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి 100 రోజులు పాలన గడిచినా ఇప్పటివరకు ఇసుక విధానంలో గత పాలకులకు,నేటి పాలకులకు ఎటువంటి తేడాలేదని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఇసుక కొరత వల్ల భవన నిర్మాణ కార్మికులకు ఉపాది లేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగరావు సింహాచలం, సిర్ల ప్రసాద్‌లతో పాటు నిమ్మక అప్పన్న, తెల్లన్న, కార్మిక సంఘాల నాయకులు రమణ, అప్పన్న, రమేష్, రామారావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళి డిటిగా నారాయణరావు



**సంతబొమ్మాళి, అక్టోబర్ 5, ప్రభాత వార్త :**

సంతబొమ్మాళి మండల నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా కె.నారాయణరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణ రావు పలాస ఆర్డిఓ ఆఫీస్ నుంచి ఇక్కడికి వచ్చారు. బదిలీలో భాగంగా ఇక్కడ డిటిగా విధులు నిర్వహించిన ప్రవీణ్ కుమార్ కోటబొమ్మాళి బదిలీపై వెళ్లారు. అలాగే మండల సర్వేయర్‌గా డి.సుభాష్ బాధ్యతలు చేపట్టారు. సుభాష్ వజ్రపుకొత్తూరు మండలం నుంచి వచ్చారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. సందర్భంగా డిటి, మండల సర్వేయర్‌కు సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.

# నీమాస్త్రం తయారీ విధానంపై ప్రకృతి రైతులకు అవగాహన





**కొత్తూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**

కొత్తూరు మండలం లబ్బ యూనిట్ కారిగూడలో ప్రకృతి వ్యవసాయ రైతులకు సామూహిక నీమాస్త్రం తయారీ విధానంపై శనివారం అవగాహన కల్పించినట్లు యూనిట్ ఇంచార్జ్ కె గోవిందరావు స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలియజేసారు. ఈ మేరకు యూనిట్ ఇంచార్జ్ గోవిందరావు నీమాస్త్రం ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు. పంటపై గుడ్లు పెట్టే పురుగుల గుడ్లను గుడ్డు దశలోనే నాశనం చేస్తుందన్నారు. ప్రతి పంటపై దీనిని వాడుకోవచ్చని ఈ సందర్భంగా రైతులకు తెలియజేసారు. అలాగే వరి పొలంలో పసుపు ప్లేట్స్ నాలుగు ఎకరాలకు పెట్టించడం జరిగిందన్నారు. పసుపు పల్లాల ఉపయోగాలు గురించి, చిన్న పురుగుల తీవ్రతను గమనించి తగు కషాయాన్ని పిచికారీ చేయడానికి అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఏ రకమైన పురుగుమందులు లేకుండా నిర్మూలించవచ్చని ఇంచార్జ్ కె.గోవిందరావు రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో కారిగూడ మాజీ సర్పంచ్ అప్పారావు, రైతులు అంగన్వాడీ కార్యకర్తలు, ఐసిఆర్పి ఎస్.ఆనంద రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ఎక్సేంజ్ సిఐ, ఎస్ఐ



**పాతపట్నం, అక్టోబర్ 5, ప్రభాత వార్త :**

పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవింద రావుని పాతపట్నం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిఐ చీపురు కృష్ణారావు, ఎస్సై వి.శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిశారు. గతంలో ఇక్కడ పనిచేసిన సిఐ లక్ష్మీ నారాయణ, ఎస్సై దస్తగిరి, బదిలీపై సీఐ గాజువాక, ఎస్సై పాడారు, వెళ్లడంతో ఆయన స్థానంలోకి సీఐ చీపురు కృష్ణారావు, ఎస్సై శ్రీనివాసరావు ఈరోజు బాధ్యతలు చేపట్టిన తర్వాత శాసనసభ్యులు మామిడి గోవిందరావుని మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఫలించిన ఎచ్చెర్ల నియోజకవర్గ విద్యార్థుల కల

### - ఎమ్మెల్యే ఎన్ఇఆర్ కృషితో సాకారం కానున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజ్



**రణస్థలం, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డిగ్రీ కళాశాల అంశం నేడు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు డిగ్రీ కాలేజ్ ప్రారంభించడానికి ఫీజుబిలిటీ సర్వే రిపోర్ట్ పంపించవలసిందిగా శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ సురేఖని ఆదేశించడంతో ఈరోజు ఆమె ఎచ్చెర్ల శాసనసభ్యులు ఈశ్వరరావును కలిసి కొండములగాం జూనియర్ కాలేజ్ ను పరిశీలించారు. రణస్థలం మండల తహసిల్దార్ మరియు మండల సర్వేయర్ ఫీజిబిలిటీ సర్వే నిర్వహించారు. ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు సహకారం అందించిన నారా లోకేష్ బాబుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు త్వరలోనే కొత్త విద్యా సంవత్సరంలో క్లాసులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలియజేశారు. డిగ్రీ కాలేజ్ ప్రారంభించడానికి ముందడుగు పడేందుకు కృషి చేసిన ఎన్ఈఆర్‌కు ఈ సందర్భంగా మండల నాయకులు లంక శ్యామల రావు, పిన్నింటి బానోజీ నాయుడు, దన్నాన సత్తిబాబు, దన్నాన స్వామి నాయుడు, కాయత రమణ తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైన్ షాప్‌లకు 9లోగా దరఖాస్తు చేసుకోవాలి



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 05, ప్రభాత వార్త :**

ఈ నెల 9 లోగా మద్యం దుఖా ణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఇచ్ఛాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.డి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో 2, మండలంలో 3, కవిటిలో 3 షాప్‌లకు అనుమతులు ఉన్నట్లు చెప్పారు. మున్సిపాలిటీలో లైసెన్స్ ఫీజు రూ.55 లక్షలు, రూరల్ మరియు కవిటిలో రూ.65 లక్షలగా ఉందని చెప్పారు. రూ 2 లక్షలు అప్లికేషన్ ఫీజు చెల్లించాలని ఈ మొత్తం తిరిగి చెల్లించడం జరగదని చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా చెల్లించవచ్చు అని చెప్పారు. 11న లాటరీ నిర్వహించి 12 నుండి షాపులు నడుపుకునేందుకు అనుమతి ఇస్తున్నట్లు చెప్పారు.

### అక్రమంగా పట్టుబడిన

# మద్యం సీసాలు ధ్వంసం చేసిన పోలీసులు



**రాజాం, అక్టోబర్ 0 5, ప్రభాతవార్త :**

రాజాం పట్టణ పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డ 1215 మద్యం సీసాలను స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ రాఘవులు సమక్షంలో ధ్వంసం చేశారు. సుమారుగా వీటి విలువ లక్ష 1.20 వరకు ఉంటుందని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ యువత మద్యం, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని తెలిపారు. అలాగే గ్రామ దేవత ఉత్సవాలు, దసరా పండుగ జరుగుతున్న తరుణంలో డీజేలు పెట్టేందుకు ఎవరికి అనుమతులు లేవని, శాంతియుతంగా పండగలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ కే.అశోక్ కుమార్, మిగతా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### కార్పూజాతి చేపల పెంపకంలో

# ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం




**ఆమదాలవలస, అక్టోబర్ 5, ప్రభాత వార్త :**

స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం మరియు జాతీయ మత్స్య అభివృద్ధి మండలి సంయుక్తంగా, జిల్లాలో ఉన్న చేపల రైతులకు స్వదేశీ మత్స్యకారులకు చేపల పెంపకం పై ఉత్తమ యాజమాన్య పద్ధతులను పై వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న అనకాపల్లి పరిశోధనా స్థానం సహసంచాలకులు సిహెచ్ ముకుందరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉన్న నీటి వనరుల్లో చేపల పెంపకం శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టడం ద్వారా ప్రస్తుతం ఉన్న దిగుబడులను రెట్టింపు చేసుకోవడానికి అవకాశం ఉందని నీటి వనరులను సమర్ధంగా వినియోగించుకోవడానికి వీలవుతుందని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలలో వస్తున్న నూతన పద్ధతులను రైతులు అవగాహన చేసుకుంటూ శాస్త్రీయ యాజమాన్య విధానాలను పాటిస్తూ చేపల పెంపకం గాని చేపడితే రైతుల ఆదాయం పెంచుకోవచ్చని దీనితోపాటు చేపలతో చేసుకోదగ్గ విలువ ఆధారిత ఉత్పత్తుల పై కూడా దృష్టి సారిస్తే మార్కెటింగ్ సదుపాయాలు కూడా పెరుగుతాయని తెలిపారు. మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ రైతులకు మంచినీటి చెరువుల్లో పెంచడానికి వీలయ్యే రకాలు వాటి లక్షణాలు వివరించారు దీనితో పాటు నీటి గుణాల యాజమాన్యం, మేత యాజమాన్యం వివరించారు. కమ్యూనిటీ మరియు పంచాయతీ చెరువుల్లో కలుపు మొక్కల బెడద ఎక్కువగా ఉంటుంది కాబట్టి వాటి సమర్ధ నిర్వహణ మరియు యాజమాన్య అంశాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తదుపరి రైతు క్షేత్రాలలో నైపుణ్య ప్రదక్షిణ క్షేత్రాలు కూడా నిర్వహిస్తామని రైతులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మత్స్య శాఖ సహాయ సంచాలకులు వై సత్యనారాయణ మత్స్య రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు విధి విధానాలను, మత్స్యశాఖ ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు మత్స్య శాఖ అధికారులు స్వదేశీ మత్స్యకారులు రైతులు పాల్గొన్నారు.

# క్లెయిమ్ సెటిల్‌మెంట్ 99.35 శాతంలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్

**అరసవిల్లి, అక్టోబర్ 5, ప్రభాత వార్త :**

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ క్యూ 1- ఎఫ్ వై 2025కి 99.35 శాతం క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని ప్రకటించింది, ఇది దేశంలోని అన్ని జీవిత బీమా కంపెనీలలో అత్యధికం. ముఖ్యంగా, సగటు క్లెయిమ్ సెటిల్‌మెంట్ టర్నరౌండ్ సమయం కేవలం 1.2 రోజులుగా వుంది. అలాగే ఈ కాలంలో కంపెనీ సెటిల్ చేసిన డెత్ క్లెయిమ్‌ల మొత్తం విలువ రూ.381.24 కోట్లు. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ అమిష్ బ్యాంకర్ మాట్లాడుతూ, "లైఫ్ ఇన్సూరెన్స్ అనేది కుటుంబానికి ఆర్థిక భద్రతను అందించే ఉత్పత్తి. అందువల్ల, మేము ప్రతి క్లెయిమ్ ను అత్యంత జాగ్రత్తగా మరియు వేగంగా ప్రాసెస్ చేస్తామన్నారు. క్యూ 1 ఎఫ్ వై 2025కి సంబంధించి మేము వ్యక్తిగత డెత్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి 99.35 శాతం ని కలిగి ఉన్నామన్నారు.

### మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా

# పంటల సాగు విధానం మారాలి

### - వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు వి.శ్రీనువాసరావు




**రణస్థలం, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**

విచక్షణారహితమైన మానవ కార్యకలాపాలవల్ల భూతాపం పెరిగి తద్వారా వాతావరణంలో పలు మార్పులు సంభవిస్తున్నాయని రణస్థలం డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు వి.శ్రీనువాసరావు అన్నారు. శనివారం బెంగళూరుకు చెందిన క్లైమ్స్, ఈక్విలిబ్రియంమరియు వెర్రా సంస్థలు సంయుక్తంగా స్థానిక రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించిన స్థానిక భాగస్వామ్య సంప్రదింపుల సామావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానం మారాలని రైతులకు సూచించారు. సాంప్రదాయక వ్యవసాయ విధానాల ద్వారా వాతావరణంలోకి అధిక కర్బన ఉద్గారాలు విడుదలవుతున్నాయని, దీనిని తగ్గించాలంటే తక్కువ నీటి వినియోగంతో సాగు చేస్తూ ఏడాది పొడువునా భూమిని కప్పి ఉంచేలా పంటలు సాగు చెయ్యాలని విజయనగరం ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త & హెడ్ డాక్టర్ కె.లక్ష్మణ్, సస్యపోషణ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎం.వి శ్రీనివాసరావు రైతులకు సూచించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా క్లైమ్స్, ఈక్విలిబ్రియం వెర్రా వంటి పలు సంస్థలు కర్బన ఉద్గారాలు తగ్గించే దిశగా కృషి చేస్తూ, వ్యవసాయ విధానాల ద్వారా గ్రీన్ హౌస్ వాయువులు తగ్గించే దిశగా సాగును అవలంభిస్తున్న రైతులకు కార్బన్ క్రెడిట్స్ రూపంలో ప్రోత్సాహకాలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయం అన్నారు. కూలీల కొరతతో సాగు భారం అవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పరిశోధనా స్థానాల్లో నిరూపించబడిన అధునాతన సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకోవాలని ఆముదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి.చిట్టిబాబు అన్నారు. ఏటా పంటల్లో పలురకాల కొత్త పురుగులు, తెగుళ్ళు పంటలను ఆశిస్తూ అటు రైతాంగానికి, ఇటు శాస్త్రవేత్తలకు సవాలు విసురడానికి కారణం పెరుగుతున్న భూతాపమే కారణమని ఆముదాలవలస శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అన్నారు. దీన్ని తగ్గించే దిశగా భూమ్మీద నివసించే ప్రతి ఒక్కరూ వృక్ష సంపదను పెంపొందించేకు వ్యక్తి గతంగా కృషి చేయాలని రైతులకు సూచించారు. తమ కార్బన్ ప్రాజెక్ట్ లో భాగంగా పర్యావరణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు వాతావరణ మార్పులను తగ్గించే దిశగా చిన్న కమతాల రైతులను ప్రోత్సహించడానికి శ్రీకాకుళం జిల్లా రైతుల నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని బెంగళూరుకు చెందిన క్లైమ్స్ మరియు ఈక్విలిబ్రియం సంస్థల ప్రతినిధులు పంకజ్ మరియు యష్ అన్నారు. కార్యక్రమంలో వాతావరణ మరియు పర్యావరణ కార్యాచరణ ప్రతినిధి ఆర్.హరిబాబు, అభ్యుదయ రైతులు కండాపు ప్రసాదరావు, కలిశెట్టి ఆదినారాయణ, ఇప్పిలి రామ్మోహనరావు, పాండ్రంకి సింహాచలం సహా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన పలు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాను

### - మీ ఆదరాభిమానాలు మరువలేనివి

### - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ నూక్ సాదరంగా ఆహ్వానించిన విశాఖ కాలనీవాసులు

### - సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**శ్రీకాకుళం, అక్టోబర్, ప్రభాత వార్త :**

ఎన్నికల్లో తన గెలుపునకు ఎంతగానో సహకరించిన నియోజకవర్గంలో ప్రజల సహకారం, అభిమానం మరువలేనిదని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ బి కాలనీ వాసులు ఎమ్మెల్యే శంకర్ ను సాధనంగా ఆహ్వానించిన మేరకు శనివారం ఆయన అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఘన స్వాగతం పలికి స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాలువాతో సత్కరించి పూలమాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత రెండున్నర ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలు తన వెంటే ఉంటూ అందిస్తున్న సహాయ సహకారాలకు తాను కృతజ్ఞతుడినై ఉంటానని చెప్పారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా, ఈ అవసరం ఉన్న తనను నేరుగా కలవచ్చని కాలనీవాసులకు ఎమ్మెల్యే శంకర్ హామీని ఇచ్చారు. నగర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, త్వరలోనే పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన సుందర శ్రీకాకుళం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనకు విశాఖ బి కాలనీ వాసులతో ఎంతో అనుబంధ ఉందని అది చిరకాలం తనతో పాటే ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి పరిష్కరిస్తానని వారికి హామీని ఇచ్చారు.

### మరణించిన హెూంగార్డు కుటుంబానికి చేయూతగా

# నగదు చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, అక్టోబర్ 05, ప్రభాత వార్త :**

అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక చేయూతగా నగదు చెక్కును జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు చేతుల మీదుగా అందజేశారు.ఈ నేపథ్యంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన హెూంగార్డు జి.సురేష్ సతీమణి దుర్గ భవానికి తోటి ఉద్యోగుల ఆర్థిక సహాయంగా స్వతహాగా ఇచ్చిన 4.29లక్షల నగదు చెక్కును శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అందజేసారు.

# శ్రీకాకుళం వార్త



### ఈ రహదారి మార్గంలో ప్రయాణం

# ప్రయాణీకుల పాలిట ప్రాణ సంకటం..!

### - ప్రమాదాలకు నిలయంగా మారిన కొత్తూరు - ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్డు

### - ప్రమాదాలు జరుగుతున్నా... చోద్యం చూస్తున్న అధికారులంటూ విమర్శల వెల్లువ





**కొత్తూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**

ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రమైన కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన రహదారి మార్గం (బత్తిలి - అలికాం), పాత ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద నీరుచేరి రహదారి మార్గం పాడై గోతుల మయంగా మారింది. ప్రయాణ సమయాల్లో ప్రయాణీకులు, వాహనచోదకులు, విద్యార్థులు నరకాన్ని చూస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన మార్గంలో రోజువారీ వందలాది సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, పదుల సంఖ్యలో ఆటోలు ప్రయాణాలు సాగుతూ... ప్రమాదాలు జరుగుతూ ఉన్నా పట్టించుకునే నాదులే కరువయ్యారని పెద్దయెత్తున బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదాలు జరుగుతూ ఆసుపత్రి పాలైన ప్రయాణీకులు కోకొల్లలు కానీ... అధికారులకు గానీ ప్రజాప్రతినిధులకు గానీ చీమకుట్టినట్లైనా లేదని పలు ప్రజా సంఘాలు, వాహన చోదకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోజువారీ వేలాది వాహనాల్లో ఇదే రహదారి మార్గం గుండా పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,విద్యార్థులు ప్రయాణం చేస్తున్న సమయంలో రోడ్డు దుస్థితి ఉత్సవ విగ్రహంలా దర్శనమిస్తున్నప్పటికీ సమస్య గురించి పట్టించుకునే నాధులు లేకపోవడం అత్యంత దురదృష్టకరమని పలువురు వాపోతున్నారు. ఇదే విషయమై అధికారుల తీరుపై, ప్రజాప్రతినిధుల తీరుపై అటు ప్రయాణీకుల నుండి, విద్యార్థుల నుండి, ప్రజా సంఘాల నుండి పెద్ద యెత్తున బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రయాణీకుల ప్రాణాలంటే అధికారులకు అంత చులకన భావమెందుకోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొత్తూరు పాత ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చి శాశ్విత పరిష్కార మార్గాలు చూపించాలని ప్రయాణీకులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి.

# రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడును కలసిన ఆర్డీఓలు



**శ్రీకాకుళం, అక్టోబర్5, ప్రభాత వార్త :**

శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలుగా నియమితు లైన కే.సాయి ప్రత్యూష, ఎం. కృష్ణమూర్తిలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడును శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అక్కడే ఉన్న శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ ఆర్డీఓలను అభినందించారు.

# నిర్మాణ సంస్థ ఏర్పాటు శుభ పరిణామం



**ఆముదాలవలస అక్టోబర్ 5, ప్రభాత వార్త :**

గృహ నిర్మాణదారులు కోరుకునే విధంగా గృహాలను నిర్మించి అందజేసేందుకు విజయ లక్ష్మి కన్స్ట్రక్షన్స్ ఆఫీస్ ఆముదాలవలసలో శనివారం ప్రారంభించారు. ఈ నిర్మాణ సంస్థను మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మి నేని గీత సాగర్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పట్టణంలో ఎంతో మంది ఇంటి నిర్మాణానికి ఉత్సాహంతో ఉన్నారు. అటువంటి వారికి ఈ నిర్మాణ సంస్థ దోహదపడుతుందని తెలిపారు. వినియోగదారిని అభివృద్ధిలో మేరకు నిర్మాణం చేసే సంస్థ ఆముదాలవలసలో ఏర్పాటు చేయటం శుభ పరిణామం అని అన్నారు. కూన భరత్ విజయ్ నేతృత్వంలో ఎప్పటికీ పట్టణం పరిసర ప్రాంతాల్లో గృహాల నిర్మించి అందజేసిన చరిత్ర ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో వాస్తుకు అనుకూ లంగా నిర్మాణాలు చేయటం మా ప్రత్యేకత లను భరత్ విజయ్ తెలిపారు. ఈ కార్యక్ర మానికి పట్టణ ప్రముఖులు తో పాటు విద్యా సాగర్, ఆంజనేయులు సహితులు మన సంస్థ యజమానిని అభినందించారు.

# కేశవ జూట్ మిల్లులో విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి

**రాజాం, అక్టోబర్ 05, ప్రభాతవార్త :**

రాజాం మండలం రాజాయ్య పేటకు చెందిన చిన్నారావు (30), వరలక్ష్మి జ్యూట్ మిల్లులో పనిచేస్తూ శనివారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై వై.రవి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్డీఓలు బాధ్యతల స్వీకరణ



**శ్రీకాకుళం, అక్టోబర్ 5, ప్రభాత వార్త :**

శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలుగా నియమితులైన కే.సాయి ప్రత్యూష, ఎం.కృష్ణమూర్తిలు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు మునుపు వారిరువురు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలను అందజేశారు. 2023 గ్రూప్-1 బ్యాచ్ కు చెందిన ఈ ఇద్దరు అధికారులు ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకుని తొలిసారి ఆర్డీవోలు నియమితులయ్యారు. టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి ఎంటెక్ పట్టభద్రులు. ఆయన గతంలో పోలీసు శాఖలో ఎస్సైగా పదేళ్లపాటు పనిచేశారు. శ్రీకాకుళం ఆర్డీవో ప్రత్యూష ఢిల్లీ యూనివర్సిటీలో బిఏ (హానర్స్) చదివారు. చిత్తూరు జిల్లాలో పంచాయతీ సెక్రటరీగా పనిచేశారు. అనంతరం గ్రూప్-1 లో ఆర్డీవో కేడర్లో ఎంపికై శిక్షణ పొందారు. వీరిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, వారి రెవెన్యూ డివిజనల్ పరిధిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, ప్రజలకు రెవిన్యూ సేవలను విస్తృతం చేయాలని ఆదేశించారు.

### శ్రీ దుర్గాదేవి నవరాత్రులు పురస్కరించుకొని

# మహిళ హెూంగార్డు సిబ్బందికి చీరలు పంపిణీ

### - జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా ప్రధానం



**శ్రీకాకుళం అక్టోబరు 05, ప్రభాత వార్త :**

శ్రీ దుర్గా దేవి అమ్మవారి నవరాత్రి నవరాత్రుల వేడుకలు భాగంగా శ్రీకాకుళం పట్టణంలో నానుబాలు వీధిలో కొలువైన విజయదుర్గమ్మ వారి ఆలయంలో శరన్న రాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో, ఊర్వశి సిల్క్ అధినేత దేవరశెట్టి ప్రదీప్, కాంచనలత దంపతుల సౌజన్యంతో శ్రీకాకుళం జిల్లాలో పనిచేస్తున్న మహిళా హెూంగార్డులకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా సుమారు 91 మంది మహిళా హెూంగార్డులకు అమ్మవారి చిత్రపటం,చీరలు పంపిణీ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్పీ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి నవరాత్రుల్లో ప్రతి ఒక్కరు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి అమ్మవారి కరుణ, కటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు. సామాజిక కార్యక్రమాలతో పాటు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా మహిళా హెూంగార్డు సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని అని పేర్కొన్నారు.

# నేడే భారత్, పాక్ టి20 హైఓల్టేజ్ మ్యాచ్

## పట్టుదలతో హర్మన్ సేన

## బలపడిన పాకిస్థాన్ జట్టు



**న్యూఢిల్లీ:** మహిళల టి20 వరల్డ్ కప్-2024లో భాగంగా భారత్ మహిళా జట్టు తన ఆగర్భ శత్రువు పాకిస్థాన్ జట్లుపై తలపడేందుకు రెడీ అయింది. ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ ఉమెన్స్ టి20 వర్డ్ కప్ టోర్నమెంటలో టీమిండియాకు గ్రూప్ ఆఫ్ డెత్‌గా భావించవచ్చు. టీమిండియా బడా జట్లతో కఠిన పరీక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రధానంగా మహిళా జట్లలో బలమైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ వంటి టాప్ టీమ్‌ను ఓడిస్తేనే టోర్నీలో ముందుకు వెళుతుంది. ఇప్పటికే ఈ నెల 4వ తేదీన న్యూజిలాండ్ చేతిలో 58 పరుగుల తేడాతో భారత్ మహిళా జట్టు ఘోర పరాజయం పాలైంది. దాని నుండి ఇంకా తేరుకోక ముందే మరో బలమైన పాకిస్థాన్ మహిళా జట్టుతో ఆదివారం తలపడనుంది. టీమిండియా మహిళా జట్టు మంచి బ్యాటింగ్ లైనప్, పటిష్టమైన బౌలింగ్ విభాగంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో టీమిండియా బలమైన జట్టుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగింది. విధ్వంసకర బ్యాటర్లు, విన్నింగ్ ఆల్ రౌండర్లు టీమిండియా సొంతం. ఇక హర్మన్ ప్రీత్ కౌర్ ప్రస్తుతం టీమ్ కెప్టెన్‌గా ఉంది. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పేయగల సామర్థ్యం ఉన్న బ్యాటర్ కావడం విశేషం.

అయినా న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలవు కావడం నుండి ఇంకా హర్మన్ ప్రీత్ సేన కోలుకోలేదు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు పాకిస్థాన్‌ను వ్యూహాత్మకంగా దెబ్బకొట్టాలని భావిస్తోంది. అయితే పాకిస్థాన్ జట్టు మరింత దూకుడుగా ఆడుతోంది. క్రికెట్‌లో అతి చిన్న వయసులో జాతీయ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతు అందుకోవడం చాలా అరుదు. ఈ జాబితాలో ఫాతిమా సనా 22 ఏళ్ల వయస్సుకే పాకిస్థాన్ ఉమెన్స్ క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా ఎంపికైంది. మహిళల టీ20 ప్రపంచ కప్-2024తో జర్నీ ప్రారంభించిన ఫతిమా ఘన విజయంతో మొదలు పెట్టింది. ఇప్పటిక టీ 20 వరల్డ్ కప్ టోర్నీ తొలిరోజు మ్యాచ్‌లో విజయంతో అద్భుతమైన రికార్డు సొంతం చేసుకుంది. ఈ నెల 3వ తేదీన శ్రీలంకతో తలపడిన పాకిస్థాన్ ఏకంగా 31 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో టీ20 వరల్డ్ కప్ పొజిషన్‌లో టాప్‌లో పాకిస్థాన్ మహిళా జట్టు నిలిచింది.

ఇండియా స్క్వాడ్: హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మందాన, షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా (ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), సజన సజీవన్ ఉండగా, పాకిస్థాన్ టీమ్‌లో ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, డయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ, నష్రా సుంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షమాస్ సాదియా ఇక్బాల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), సిద్రా అమీన్, సయ్యదా, అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్ ఉన్నారు.



# మహిళల వరల్డ్ కప్ నుండి లంక ఔట్

## 6 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**న్యూఢిల్లీ:** అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ-2024 నుండి శ్రీలంక నిష్క్రమించింది. ఇదే సమయంలో మహిళల టి20 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా అదిరే ప్రారంభాన్నిచ్చింది. మహిళల టి20 వరల్డ్ కప్‌లో 6సార్లు విజేత అయిన ఆస్ట్రేలియా 9వ సీజన్‌ను ఘనంగా మొదలుపెట్టింది. బ్యాటుతో, బంతితో అద్భుతంగా రాణించి శ్రీలంకను చిత్తుగా ఓడించింది. షార్జావేదికగా శనివారం ఆల్ రౌండ్ షోతో శ్రీలంకను బెదరగొట్టిన ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకకు ఆస్ట్రేలియా బౌలర్లు చుక్కలు చూపించారు. ఓపెనర్ విశ్మీ గుణరత్నే ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ చేసి ఒత్తిడి పెంచింది. ఆ కాసేపటికే కెప్టెన్ చమరి ఆటపట్టు 3 పరుగులతో అష్ గార్డనర్ ఎల్బీగా పంపింది. దాంతో 6 పరుగుల వద్దే ఓపెనర్లు పెవిలియన్ చేరారు. తదుపరి హర్షిత సమర విక్రమ 23 పరుగులు, కనిష్క దిల్హరి 5 పరుగులుతో ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. కానీ సోఫీ మొలినెక్స్ కవిశను ఎల్బీగా వెనక్కి పంపి లంకను దెబ్బకొట్టింది. మొదట పేసర్ మేఘన్ షట్ 3/12తో, యువ స్పిన్నర్ సోఫీ మొలినెక్స్ 2/20తో చెలరేగడంతో ప్రత్యర్థిని 100 లోపే కట్టడి చేసిన కంగారూ జట్టు అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెన్ బేత్ మూనీ 43 పరుగులతో ధనాధన్ ఆడటంతో ఆస్ట్రేలియా ఖాతాలో భారీ విజయం చేరింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ అలీసా హేలీ 4 పరుగలతో ప్రబోదిని బౌల్డ్ చేసి లంకకు శుభారంనిచ్చింది.ఏ బేత్ మూనీ 43 పరుగులతో నాట్‌గా మాత్రం తన స్టయిల్లో అలజడి రేపి లంకను ఒత్తిడిలోకి నెట్టింది. కానీ జార్జియా వరేహం 3 పరుగులతో రనౌట్ కాగా, అలీసా పెర్రీ 17 పరుగులు చేసి స్వల్ప స్కోరుకే వెనుదిరిగింది. 35 పరుగులకే 3 వికెట్లు పడినా మూనీ జోరు తగ్గించ లేదు. ఆల్ రౌండర్ అష్ గారడ్డనర్ 12 పరుగులతో కీలక భాగస్వామ్యం నెలకొల్పింది. యువ కెరటం ఫొటే లిచ్‌ఫీల్డ్ 9 పరుగులతో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చింది.



## షాంఘై ఓపెన్ మాస్టర్స్‌లో బోపన్న జోడీ గెలుపు

**న్యూఢిల్లీ:** షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)- 1000 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న, క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్ జోడీ శుభారంభంచేసింది. చైనాలో జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో బోపన్న-డోడిగ్ ద్వయం 6-4, 6-3తో స్పెయిన్‌కు చెందిన జోడీ కరెనో బుస్టా-పెడ్రో మార్టనెజ్ జోడీపై విజయం సాధించింది. 63 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్నద్వయం ఐదు ఎస్‌లు సంధించడంతో పాటు, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తమ సర్వస్‌ను ఒకసారికోల్పోయిన బోపన్న, డోడిగ్ ప్రత్యర్థిసర్వస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది.

# భారత్, బంగ్లా తొలి టి20 జరిగేనా?



**న్యూఢిల్లీ:** టెస్టు సిరీస్‌లో 2-0తో క్లీన్ స్వీప్ చేసిన తర్వాత, టీమిండియా ఇప్పుడు టి20 అంతర్జాతీయ సిరీస్‌లో బంగ్లాదేశ్‌ను మట్టి కరిపించాలని యోచిస్తోంది. అయితే ఈ సిరీస్‌లో భారత్ కమాండ్ సూర్యకుమార్ యాదవ్ చేతిలో ఉంది. అక్టోబరు 6వ తేదీన గ్వాలియర్‌లో జరిగే మ్యాచ్‌తో మూడు మ్యాచ్‌ల టి20 ఇంటన్నేషనల్ సిరీస్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం మత ఘర్షణల నేపథ్యంలో ఈ మ్యాచ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత్, బంగ్లాదేశ్ జట్ల భద్రత కోసం ఇప్పటి రకూ 2,500 మంది పోలీసులను మోహరించారు. మరోపక్క ఆదివారం నాడు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో

### మత ఘర్షణలతో గ్వాలియర్‌లో కర్ఫ్యూ

### మ్యాచ్ రద్దు చేయాలని రైట్‌వింగ్ సంస్థల డిమాండ్

జరగనున్న భారత్-బంగ్లాదేశ్ టి20 మ్యాచ్ అసలు నిర్వహిస్తారా లేదా అనేది సందిగ్దంగా తయారైంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన అకృత్యాలకు వ్యతిరేకంగా రైట్ వింగ్ సంస్థలు ఈ నెల 6వ తదీన జరిగే మ్యాచ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం నుండి టీమిండియా-బంగ్లాదేశ్ జట్లు బస చేసిన హోటళ్లను కట్టుదిట్టమైన భద్రతతో చుట్టిముట్టినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. గ్వాలియర్ రీజియన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అరవింద్ సక్సేనా పిటిఐతో మాట్లాడుతూ బంగ్లాదేశ్, భారత్ ఇరు జట్ల మధ్య మ్యాచ్ సందర్భంగా నగరంలో కర్ఫ్యూ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. మ్యాచ్ జరిగే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి పోలీసులు అప్రమత్తంగా వీధుల్లో పహార కాస్తుంటారని చెప్పారు.

మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఇంటికి చేరుకునేంత వరకూ వారు స్టేడియం వద్ద, వీధుల్లోనూ ఎక్కడా ఏ అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా బందోభస్తు నిర్వహిస్తారని వెల్లడించారు. కర్ఫ్యూ అమల్లోకి వచ్చిన తర్వాత నఘా కట్టుదిట్టం చేశామన్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాపై కూడా ఓ కన్నేసి ఉంచుతామని తెలిపారు.

# ఇరానీ కప్ విజేత ముంబై

## 27 ఏళ్ల తర్వాత తొలిసారి ట్రోఫీ



**న్యూఢిల్లీ:** ఇరానీ కప్-2024 విజేతగా ముంబై నిలిచింది. కాన్పూర్ వేదికగా రెస్ట్ ఆఫ్ ఇండియాతో జరిగిన మ్యాచ్ డ్రాగా ముగియడంతో తొలి ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా ముంబై ఛాంపియన్స్‌గా అవతరించింది. కాగా ముంబై ఇరానీ కప్‌ను సొంతం చేసుకోవడం 27 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఓవరాల్‌గా ఇరానీ కప్ విజేతగా ముంబై నిలవడం ఇది 15వ సారి. ఇక మ్యాచ్ విషయానికి వస్తే ముంబై తమ తొలి ఇన్నింగ్స్‌లో 537 పరుగులతో భారీ స్కోరు చేసింది. ముంబై స్టార్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ 222 పరుగులతో నాటౌట్‌గా డబుల్ సెంచరీ చేసి మెరిశాడు. అతడితో పాటు, కొటియన్ 64 పరుగులతో రాణించాడు. అనంతరం రెస్ట్ ఆఫ్ ఇండియా తమ మొదటి ఇన్నింగ్స్‌లో 416 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ముంబై జట్టుకు 121 పరుగుల ఆధిక్యం లభించింది. ఆ తర్వాత తమ రెండో ఇన్నింగ్స్‌లో ముంబై 8 వికెట్లు కోల్పోయి 329 పరుగులు చేసింది. అయితే శనివారం ఆఖరి రోజు ఆట కావడంతో ఇరు జట్ల కెప్టెన్లు అంగీకరించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. కాగా ముంబై ఖాతాలో ఓవరాల్‌గా ఇది 62వ దేశీవాళీ క్రికెట్ ట్రోఫీలు ఉన్నాయి.

# వాణిజ్యం

## సెబి బాస్‌కి పార్లమెంటరీ ప్యానల్ సమన్లు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** సెబి చీఫ్ మాధబి పురీ బచ్‌కు పార్లమెంటరీ కమిటీ సమన్లు జారీ చేసింది. అక్టోబర్ 24న కమిటీ (పిఎసి) ముందు హాజరుకావాలని ఆదేశించింది. అదానీ వ్యవహారానికి సంబంధించిన సెబి చీఫ్‌పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో దేశంలోని టాప్ రెగ్యులేటరీ అథారిటీల పనితీరును సమీక్షించాలని పిఎసి నిర్ణయిం చింది. ఇందులో భాగంగానే ఈ సమన్లు జారీ చేసినట్లు తెలు స్తోంది. మాధబితో పాటు ఆర్థికశాఖ, ట్రాయ్ అధికారులకు కూడా సమన్లు జారీచేసింది. పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబి చైర్‌పర్సన్ మాధబి పురి బచ్, ట్రాయ్ చైర్‌పర్సన్ అనిల్ కుమార్ వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశం లేదని వారి తరపున సీనియర్ అధికారులు సమావేశానికి ప్రాతినిధ్యం వహిస్తారి కమిటీ సభ్యులు సూచనప్రాయంగా వెల్లడిం చారు. మాధబి చుట్టూ వివాదాలు అలముకున్న నేపథ్యంలో ఈ కమిటీ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత కొన్ని వారాలుగా సెబి చైర్‌పర్సన్ పలు వివాదాల్లో చిక్కుకుంటూనే ఉన్నారు. మొన్నటి వరకు అదానీ షేర్ల వ్యవహారంతో, ఐసిఐసిఐ బ్యాంకు జీతభత్యాల విషయం లో వార్తల్లో నిలిచిన ఆమె తాజాగా సెబి అధికారులు చేసిన ఫిర్యాదులతో మరో సారి వివాదాల్లో నిలి చారు. బచ్ ఆధ్వర్యంలోని కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ కార్యాలయం లో పని సంస్కృతిపై ఏకంగా సెబి అధికారులే ఆమెపై ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.


## కొత్త సేవలకు స్విగ్గీ శ్రీకారం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** ప్రముఖ ఆహార సేవల సంస్థ స్విగ్గీ మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. బల్క్ ఆర్డర్లను ఒకేసారి డెలివరీ చేయడం కోసం ఎక్స్ఎల్ ఫ్లీట్‌ను తీసుకొచ్చింది. ఎంపిక చేసిన నగరాల్లో బోల్ట్ పేరిట 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ చేస్తామని ప్రకటించిన కొన్ని గంటల్లోనే కొత్త సేవలను అందుబాటులోకి తీసుకురావడం విశేషం. త్వరలో ఐపిఒకు రానున్న వేళ స్విగ్గీ కొత్త సేవలను ప్రారంభిస్తుండడం విశేషం. పెద్ద పెద్ద ఆర్డర్ల డెలివరీ సేవలను కొన్ని వారాలుగా ప్రయోగాత్మకంగా నిర్వహించామని, హర్యానా ఎన్నికల సందర్భంగా గురుగావ్‌లో శనివారం నుంచి ఈ సేవలకు శ్రీకారం చుట్టినట్లు స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో భాగంగా గురుగావ్, బాద్‌షాపూర్ నియోజక వర్గాల్లోని 580 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎన్నికల సిబ్బందికి 3500 మీల్స్ అందించినట్లు తెలిపింది. ఉచితంగా వీటిని అందించినట్లు వెల్లడించింది. రాబోయే కొన్ని వారాల్లో ఈ సేవలను మరిన్ని నగరాలకు విస్తరిస్తామని స్విగ్గీ ఫుడ్ నేషనల్ బిజినెస్ హెడ్ సిద్ధార్థ్ బాకూ తెలిపారు. ఈ కొత్త ఫుడ్ డెలివరీ సేవలు దేశంలో ఫుడ్ అండ్ బేవరేజెస్ ఇండస్ట్రీ వృద్ధికి దోహదం చేస్తాయని సిద్ధార్థ్ అభిప్రాయపడ్డారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిగినప్పుడు ఈ బల్క్ ఆర్డర్ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పార్టీలు, ఆత్మీయ సమావేశాలు నిర్వహించేటప్పుడు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఆలస్యానికి ఆస్కారం లేకుండా ఎక్స్ఎల్ సేవలు అందుతాయని చెప్పారు.



## పన్ను రిటర్న్ క్లెయిమ్‌కి కొత్త మార్గదర్శకాలు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** దేశంలో అధిక ఆదాయంతో పన్ను శాఖ ప్రకటించిన శ్లాబ్ రేట్లకు అనుగుణంగా తమ రిటర్న్ ఫైల్ చేస్తున్నారు. ఈక్రమంలో చాలా మంది పాత పన్ను పరిపాలనలో ఉన్న రిఫండ్స్, క్లెయిమ్స్ పొందేందుకు దాని ప్రకారం రిటర్న్ ఫైల్ చేస్తు న్నారు. ఈక్రమంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ నుంచి కొత్త మార్గదర్శకాలు జారీచేసింది. ఆదా యపు పన్ను శాఖ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్, రీఫండ్‌ల కోసం క్లెయిమ్‌లను కలిగి ఉన్న ఆదాయపు పన్ను రిటర్న్‌లను సమర్పించడంలో జాప్యానికి క్షమాపణ ఇచ్చే ప్రక్రియను వివరి స్తూ ఇటీవల నవీకరించబడిన నిబం ధనలను విడుదల చేసింది. మొత్తాల ఆధారంగా క్లెయిమ్‌లను ఆమోదించే లేదా తిరస్కరించే అధికారం రూ.కోటి వరకు ఉండే క్లెయిమ్‌లను ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమీషనర్లు నిర్ణయిస్తారు. అలాగే కోటి నుంచి రూ.3 కోట్ల మధ్య వచ్చే క్లెయిమ్‌లు చీఫ్ కమిషనర్ల అధికార పరిధిలో ఉంటాయి. ఇక రూ.3 కోట్ల కంటే ఎక్కువ క్లెయిమ్స్ విషయంలో అధికారం ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్లకు ఇవ్వబడింది. ఇదే క్రమంలో బెంగళూరు సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ నిర్ణీత కాలపరిమితి కంటే ఆలస్యం అయిన ఐటిఆర్-వి ఫారమ్‌ల ధృవీకరణకు సంబంధించిన దరఖాస్తులను ప్రాసెస్ చేసే అధికారం కలిగి ఉంది. అదాయపు పన్ను చెల్లింపుదారులు తమ టాక్స్ వాపసు క్లెయిమ్ లేదా నష్టాల క్లెయిమ్ కోసం అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన నాటి నుంచి 5 సంవత్సరాలలోపు క్షమాపణ దరఖాస్తులను సమర్పించాలి. ఈ నిబంధన అక్టో బర్ 1, 2024 తర్వాత సమర్పించబడిన దరఖాస్తులకు వర్తి స్తుందని సిబిడిటి వెల్లడించింది. అయితే ఈ దరఖాస్తులను అధికారులు ఆరు నెలల్లోపు ప్రాసెస్ చేయాలని లక్ష్యంగా నిర్దే శించబడింది. రిటర్న్‌ఆమోదించబడాలంటే పన్ను చెల్లింపుదారు లు సదరు ఆలస్యానికి చట్టబద్ధమైన సమర్థననుచూపాల్సి ఉంటుందని, ఈవిషయంలో నిజానిజాలుతెలుసుకోవడానికి అవసర మపిస్తే పరిశీలనకు స్థానిక పన్ను అధికారిని కేటాయించవచ్చు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.